అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు
ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షరకలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షరకలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా,జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 332 | 11-01-2026 ఆదివారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00

## దగ్గుమందుపై నిషేధం


హైదరాబాద్,అక్షరకలం ప్రతినిధి

ప్రజలకు తెలంగాణ డ్రగ్ కంట్రోల్ కీలక హెచ్చరిక జారీ చేసింది. ఆల్మంట్- కిడ్ సిరప్ వినియోగాన్ని



వెంటనే నిలిపేయాలని ఆదేశించింది. పిల్లలకు అలర్జీ, జ్వరం, ఆస్తమా వంటి సమస్యలకు ఆల్మంట్ - కిడ్ సిరప్‌ను వినియోగిస్తుంటారు. అయితే ఈ సిరప్‌లో విషపూరితమైన ఇథలీన్ గ్లైకాల్ కలుషితమై ఉన్నట్లు గుర్తించారు. కోల్‌కతాలోని సెంట్రల్ డ్రగ్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ నుంచి వచ్చిన రిపోర్ట్ ఆధారంగా తెలంగాణ డ్రగ్ కంట్రోల్ ఈ మేరకు హెచ్చరికలు జారీ చేసింది.

## ఆత్మ విశ్వాసమే విజయానికి సోపానం



2 లో..

- చరిత్ర పాఠాల నుంచి ప్రేరణ పొందాలి
- మన స్వాతంత్ర్య యోధుల ధీరత్వం పుణికి పుచ్చుకోవాలి
- వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్‌లో అజిత్ ధోవల్



## సంక్రాంతి రద్దీకి మరిన్ని రైళ్లు



2

ఈ ఏడాది సంక్రాంతి రద్దీ దృష్ట్యా సౌత్ సెంట్రల్ రైల్వే మరిన్ని ప్రత్యేక రైళ్లు నడపనుంది. హైదరాబాద్-విజయవాడ మధ్య మరో 10 సంక్రాంతి స్పెషల్ ట్రైన్స్ వివరాలను దక్షిణ మధ్య రైల్వే కొంచెంసేపటి క్రితం ప్రకటించింది. ఛైర్ కార్, జనరల్ బోగీలతో నడిచే ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసినట్లు తెలిపింది. ఛైర్ కార్ బోగీల్లో ముందస్తు రిజర్వేషన్ చేసుకునే సదుపాయం కల్పించారు.

## మహిళా ఐఏఎస్‌పైనా దుష్ప్రచారం చేయడం దురదృష్టకరం

2



- వారి కుటుంబాలు ఎంతగా బాధపడతాయో తెలియదా
- కొడుకు చనిపోవడంతోనే నేను సగం చచ్చిపోయా
- మీడియా కథనాలపై మంత్రి కోమటిరెడ్డి అసహనం

కొందరు మంత్రులపై ఇటీవల వస్తున్న ఆరోపణల్ని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. కుటుంబాలను ఇబ్బందిపెట్టేలా రాతలు రాయొద్దని హితవు పలికారు. మహిళా ఐఏఎస్‌పైనా దుష్ప్రచారం చేయడం దురదృష్టకరమని కోమటిరెడ్డి వ్యాఖ్యానించారు. మంత్రి హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడారు. మహిళా అధికారులపై పలు మీడియా సంస్థల్లో తప్పుడు కథనాలు ప్రసారం కావడంపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పందించారు.

## వరుసగా రెండోరోజూ పెరిగిన రద్దీ

హైదరాబాద్- విజయవాడ మధ్య వాహనాల బారులు
ప్రత్యామ్నాయ రూట్లలో వెల్లాలని పోలీసుల సూచన



2 లో..

## మియాపూర్‌లో హైడ్రా భారీ ఆపరేషన్

### రూ.3వేల కోట్లకుపైగా విలువ చేసే ప్రభుత్వ భూమి స్వాధీనం

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియాపూర్‌లో హైడ్రా భారీ ఆపరేషన్ నిర్వహించింది. రూ.3వేల కోట్లకుపైగా విలువ చేసే ప్రభుత్వ భూమిని అక్రమార్కుల చెర నుంచి విడిపించింది. మక్తా మహబూబ్ పేటలోని సర్వే నెంబరు 44లో తప్పుడు పత్రాలతో 43 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. 159 సర్వే నెంబర్‌లోని భూమి పత్రాలతో సర్వే నెం.44లోని ప్రభుత్వ భూమిలో ఇప్పటికే ఎకరంన్నర వరకు ఇమ్రాన్ అనే వ్యక్తి కబ్జా చేయగా అతనిపై కేసు నమోదైంది. అలాగే మరో 5 ఎకరాలను కూడా ఆక్రమణల చెర నుంచి హైడ్రా విడిపించింది. మియాపూర్ – బాచుపల్లి ప్రధాన రహదారికి సమాంతరంగా చెరువు కట్టపై 200 మీటర్ల మేర మట్టి పోసి ఏర్పాటు చేసిన 18 షెట్టర్లను కూడా హైడ్రా తొలగించింది. ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు పెద్ద ఎత్తున ప్రయత్నాలు జరుగుతున్నాయన్న ఫిర్యాదుపై స్పందించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్.. సర్వే నెం.44లోని ప్రభుత్వ భూమిపై విచారణ జరిపించారు. అందులోని అక్రమ రిజిస్ట్రేషన్లపై ఆరా తీశారు. కబ్జాదారుల కన్ను ప్రభుత్వ భూమిపై పడిందని నిర్ధారించిన హైడ్రా అధికారులు.. సమగ్ర విచారణ జరిపి మక్తా మహబూబ్ పేటలోని ఆ భూమిని స్వాధీనం చేసుకొని చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి బోర్డులు పెట్టారు.

## బడ్జెట్ సన్నాహక సమావేశంలో పాల్గొన్న భట్టి

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

ఢిల్లీలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలో బడ్జెట్ సన్నాహక సమావేశం కొనసాగుతుంది. ఈ సమావేశంలో తెలంగాణ డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క హాజరయ్యారు.



అంతకుముందుకు ఈ సమావేశంపై డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతూ.. రాష్ట్ర అవసరాలు, రాష్ట అంశాలపై సమావేశంలో కేంద్ర ఆర్థికమంత్రి దృష్టికి తీసుకెళ్తానని? వాటి పై ప్రతిపాదనలు ఇస్తామని అన్నారు. రాష్ట ప్రయోజనాలకు సంబంధించి (విద్య) యంగ్ ఇండియా స్కూల్స్ ఏర్పాటు, వైద్యం ,మౌలిక సదుపాయాలపై సమావేశంలో మంత్రి దృష్టికి తీసుకెళ్తానన్నారు. తెలంగాణలో నిర్మించే సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్, రీజనల్ రింగ్ రోడ్, మూసి ప్రక్షాళన, మెట్రో రైలు , జాతీయ ఉపాధి హామీ పథకం , యంగ్ ఇండియా స్కూల్స్ ఏర్పాటుకు ఆర్థిక సహకారాన్ని కోరుతామన్నారు.

## రెండు సంవత్సరాలుగా పట్టణాలను సంక్షోభం నెట్టిన కాంగ్రెస్

మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడం ఖాయం
నిజామాబాద్, ఖమ్మం జిల్లా నేతలతో కేటీఆర్ సన్నాహక సమావేశం

2



రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పట్టణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడం ఖాయమని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు.రెండు సంవత్సరాలుగా పట్టణాలను సంక్షోభం నెట్టిన కాంగ్రెస్ ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతుందన్నారు. రానున్న పురపాలక ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి గట్టిగా బుద్ధి చెబుతారని.. పట్టణ ప్రాంతాల ప్రజలు కూడా కాంగ్రెస్ పార్టీ పైన తీవ్రమైన ఆగ్రహంతో ఉన్నారని కేటీఆర్ అన్నారు.



2

## హెచ్-1 వీసా ప్రాసెసింగ్ ఫీజులు పెంపు

అమెరికా ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. వీసాల ప్రీమియం ప్రాసెసింగ్ ఫీజులు పెంచినట్టు పౌరసత్వ, వలస సేవల శాఖ తాజాగా వెల్లడించింది. కొత్త రేట్స్ మార్చ్ 1 నుంచి అమల్లోకి వస్తాయని తెలిపింది. హెచ్-1బీ, ఎల్-1 సహా పలు రకాల వీసా దరఖాస్తుల ప్రాసెసింగ్‌ను వేగవంతం చేసేందుకు అమెరికా ప్రీమియం ప్రాసెసింగ్ ఫీజును చార్జ్ చేస్తుంటుంది.

# వరుసగా రెండోరోజూ పెరిగిన రద్దీ

## హైదరాబాద్‌- విజయవాడ మధ్య వాహనాలు బారులు

## ప్రత్యామ్నాయ రూట్లలో వెళ్లాలని పోలీసుల సూచన

హైదరాబాద్‌, అక్షరకలం ప్రతినిధి




సంక్రాంతి పండగకు సొంతూళ్లకు వెళ్లేవారితో హైదరాబాద్‌–విజయవాడ హైవేపై వాహనాల రద్దీ పెరిగింది. వరుసగా రెండో రోజు శనివారం ఉదయం హైవేపై దారి పొడవునా వాహనాలు బారులు తీరాయి. చౌటుప్పల్‌, పంతంగి టోల్‌ ఎ÷–లాజా వద్ద వాహనాల రద్దీ పెరిగింది. మరోవైపు వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని పోలీసులు సూచిస్తున్నారు. భువనగిరి, రామన్నపేట మీదుగా చిట్యాలకు చేరుకోవాలని.. గుంటూరు, ఒంగోలు వైపు వెళ్లేవారు సాగర్‌ హైవే మీదుగా వెళ్లాలని సూచించారు. సంక్రాంతి సెలవులు ప్రారంభం కావడంతో ఎంజీబీఎస్‌, జేబీఎస్‌లో రద్దీ పెరిగింది. దిల్‌సుఖ్‌నగర్‌, ఎల్బీనగర్‌, ఉప్పల్‌, తార్నాక కూడళ్లు సందడిగా మారాయి. రద్దీకి అనుగుణంగా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతోంది. మరోవైపు రైల్వేస్టేషన్లలో కూడా రద్దీ పెరిగింది. ప్రతి ఆదివారం చౌటుప్పల్‌లో సంత జరుగుతుంది. ఆ రోజు చౌటుప్పల్‌లో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. ఈ ట్రాఫిక్‌ బాధలు తప్పాలంటే ఇలా కొత్త మార్గాల్లో వెళ్లడం ఉత్తమం అని పోలీసులు సూచించారు. శుక్రవారం సాయంత్రం నుంచే హైదరాబాద్‌–విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ మొదలైంది. వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడకుండా పోలీసులు పటిష్ఠ చర్యలు చేపడుతున్నారు. హైవేపై వెళ్లే వాహనాలకు అంతరాయం కలగకుండా యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్‌ పట్టణంలో నారాయణపురం రోడ్డును పోలీసులు మూసివేశారు. వాహనదారులకు ట్రాఫిక్‌ ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు చేపట్టినట్లు టోల్‌ప్లాజా నిర్వాహకులు తెలిపారు. సాధారణంగా దిల్‌సుఖ్‌నగర్‌ నుంచి చౌటుప్పల్‌కు ఒక గంటలో చేరుకోవచ్చు కానీ.. నిరుడు 'భోగి' ముందు రోజు 3 నుంచి 4 గంటల సమయం పట్టింది. అంతకు 2 రోజుల ముందు కూడా చాలా సమయం పట్టింది. శనివారం నుంచి సంక్రాంతి సెలవులు ప్రారంభమవుతుండటంతో హైదరాబాద్‌–విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ భారీగా పెరిగింది. మరోవైపు జాతీయ రహదారిపై అండర్‌పాస్‌ వంతెన, సర్వీసు రోడ్డు పనులు నడుస్తున్నాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌ నుంచి సంక్రాంతికి సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులు ట్రాఫిక్‌లో చిక్కుకొని ఇబ్బందులు పడే బదులు ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లడం మేలని పోలీసులు సూచిస్తున్నారు. హైదరాబాద్‌ నుంచి గుంటూరు, మాచర్ల, అద్దంకి, ఒంగోలు, నెల్లూరు వైపు వెళ్లే ప్రయాణికులు నార్కట్‌పల్లి వరకు వెళ్లి అద్దంకి జాతీయ రహదారిపై నుంచి వెళ్తుంటారు. వీరు విజయవాడ హైవే మీదుగా వస్తే హయత్‌నగర్‌, అబ్దుల్లాపూర్‌మెట్‌, చౌటుప్పల్‌, పంతంగి టోల్‌ఎ÷–లాజా వద్ద రద్దీలో చిక్కుకొనే అవకాశం ఉంటుంది. పదుల కిలోమీటర్లు దూరం పెరిగినా హైదరాబాద్‌–నాగార్జునసాగర్‌ హైవే మీదుగా వెళ్తే ప్రయాణం సాఫీగా సాగిపోతుంది. ఓఆర్‌ఆర్‌ మీదుగా వెళ్లాలనుకునేవారు బొంగుళూరు గేట్‌ వద్ద ఎగ్జిట్‌ తీసుకొని.. నాగార్జునసాగర్‌ హైవేపైకి వెళ్తే సరిపోతుంది. ఖమ్మం, విజయవాడ వైపు వెళ్లే ప్రయాణికులు భువనగిరి, రామన్నపేట మీదుగా చిట్యాలకు చేరుకోవచ్చు. నార్కట్‌పల్లి దాటితే వీరికి ట్రాఫిక్‌ తిప్పలు తప్పినట్లే. హైదరాబాద్‌ నుంచి భువనగిరి వైపు వెళ్లేందుకు ఓఆర్‌ఆర్‌ పైకి వెళ్లి ఘట్‌కేసర్‌లో ఎగ్జిట్‌ తీసుకొని.. వరంగల్‌ హైవేలోకి ప్రవేశించొచ్చు. సికింద్రాబాద్‌, తార్నాక, ఉప్పల్‌ మీదుగా కూడా నేరుగా భువనగిరికి చేరుకోవచ్చు.

# సంక్రాంతి రద్దీకి మరిన్ని రైళ్లు

## హైదరాబాద్‌–విజయవాడ మధ్య మరో 10 స్పెషల్‌ ట్రైన్స్‌

హైదరాబాద్‌, అక్షరకలం ప్రతినిధి

ఈ ఏడాది సంక్రాంతి రద్దీ దృష్ట్యా సౌత్‌ సెంట్రల్‌ రైల్వే మరిన్ని ప్రత్యేక రైళ్లు నడపనుంది.



హైదరాబాద్‌–విజయవాడ మధ్య మరో 10 సంక్రాంతి స్పెషల్‌ ట్రైన్స్‌ వివరాలను దక్షిణ మధ్య రైల్వే కొంచెంసేపటి క్రితం ప్రకటించింది. ఛైర్‌ కార్‌, జనరల్‌ బోగీలతో నడిచే ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసినట్లు తెలిపింది. ఛైర్‌ కార్‌ బోగీల్లో ముందస్తు రిజర్వేషన్‌ చేసుకునే సదుపాయం కల్పించారు. రిజర్వేషన్‌ చేసుకోని వారి కోసం రైలులో సగానికి పైగా జనరల్‌ బోగీల ఏర్పాటు చేయడం విశేషం. పండగకు ముందు, తర్వాతి రోజుల్లో ఈ ప్రత్యేక రైళు వివిధ మార్గాల్లో రాకపోకలు సాగిస్తాయి. ఈనెల 11, 12, 13, 18, 19 తేదీల్లో ఉదయం 6.10 గంటలకు హైదరాబాద్‌ నుంచి విజయవాడకు సంక్రాంతి ప్రత్యేక రైళ్లు ఈనెల 10, 11, 12, 17, 19 తేదీల్లో మధ్యాహ్నం 2.40 గంటలకు విజయవాడ నుంచి సంక్రాంతి పండుగ వేళ ఇప్పటికే నడుస్తున్న 150కిపైగా అదనపు ట్రైన్స్‌కు ఇవి అదనం. అయితే, ఇవాళ ప్రకటించిన ప్రత్యేక రైళ్లు.. కేవలం విజయవాడ వరకు మాత్రమే నడుపుతున్నారు. ఇప్పటికే నడుస్తున్న సంక్రాంతి స్పెషల్‌ ట్రైన్స్‌ మాత్రం నర్సాపురం, కాకినాడ, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, మచిలీపట్నం, నాందేడ్‌ వరకూ నడుస్తున్నాయి.ప్రత్యేక రైళ్ల నిర్వహణ విషయంలోనూ దక్షిణ మధ్య రైల్వే శాఖ జాగ్రత్తలు తీసుకుంది. చాలా ట్రైన్స్‌ను చర్లపల్లి నుంచి బయల్దేరేలా షెడ్యూల్‌ చేసింది. దీంతో పునర్నిర్మాణంలో ఉన్న సికింద్రాబాద్‌ రైల్వే స్టేషన్‌పై భారం పడకుండా జాగ్రత్త పడింది. ఒక్క చర్లపల్లి రైల్వేస్టేషన్‌ నుంచే కాకుండా కొన్ని రైళ్లు బేగంపేట్‌, హైటెక్‌ సిటీ, లింగంపల్లి నుంచీ ఎక్కేలా చేసింది. ఇదిలా ఉంటే, సంక్రాంతి పండుగను ఆనందంగా తమ సొంత ఊర్లలో జరుపుకునేందుకు నగరవాసులు భారీ సంఖ్యలో ప్లలెలకు క్యూకడుతున్నారు. దీంతో టోల్‌ ఎ÷–లాజాలు, విజయవాడ వైపు వెళ్లే రోడ్లు ట్రాఫిక్‌ తో కిటకిటలాడుతున్నాయి.ఎవరైనా ఈ సిరప్‌ నియోగిస్తుంటే తక్షణమే నిలిపేయాలని టీజీసీఏ సూచనలు చేసింది. అలాగే సిరప్‌ వినియోగ సమాచారాన్ని సమీప డ్రగ్‌ కంట్రోల్‌ అధికారికి ఇవ్వాలని సూచించింది. పిల్లలకు వాడే సిరప్‌ కావడంతో మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఇథిలీన్‌ ÷–లగైకాల్‌ వల్ల కిడ్నీ సమస్యలు, న్యూరాలజికల్‌ డ్యామేజ్‌ వంటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని చెబుతున్నారు. తెలంగాణ డ్రగ్స్‌ కంట్రోల్‌ అడ్మినిస్ట్రేషన్‌ డైరెక్టర్‌ జనరల్‌ ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. ఇటీవలి కాలంలో దేశవ్యాప్తంగా పిల్లల సిరప్‌లలో ఇలాంటి కలుషితాలు గుర్తిస్తుడడం వల్ల ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

# మహిళా ఐఏఎస్‌పైనా దుష్ప్రచారం చేయడం దురదృష్టకరం

## వారి కుటుంబాలు ఎంతగా బాధపడతాయో తెలియదా

## కొడుకు చనిపోవడంతోనే నేను సగం చచ్చిపోయా

## మీడియా కథనాలపై మంత్రి కోమటిరెడ్డి అసహనం

హైదరాబాద్‌, అక్షరకలం ప్రతినిధి

కొందరు మంత్రులపై ఇటీవల వస్తున్న ఆరోపణల్ని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. కుటుంబాలను ఇబ్బందిపెట్టేలా రాతలు రాయొద్దని హితవు పలికారు. మహిళా ఐఏఎస్‌పైనా దుష్ప్రచారం చేయడం దురదృష్టకరమని కోమటిరెడ్డి వ్యాఖ్యానించారు. మంత్రి హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడారు. మహిళా అధికారులపై పలు మీడియా సంస్థల్లో తప్పుడు కథనాలు ప్రసారం కావడంపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పందించారు. శనివారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. మహిళా అధికారులపై చెప్పలేని భాషలో కొన్ని ఛానల్స్‌, సోషల్‌ మీడియాలో వార్తలు రాయడాన్ని మంత్రి తీవ్రంగా ఖండించారు. మహిళా అధికారులను బదిలీ చేసే అధికారం సీఎంకే ఉంటుందని.. జిల్లా మంత్రులకు చెప్పి ముఖ్యమంత్రి బదిలీ చేయరని స్పష్టం చేశారు. ఎంతో కష్టపడితే ఐఏఎస్‌, ఐపీఎస్‌ అవుతారని.. అలాంటి వారిపై అభాండాలు వేయొద్దని హితవుపలికారు. మహిళా అధికారులను మానసికంగా ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. రాజకీయాల్లో విమర్శలు, ప్రశంసలు సహజమని.. వాటిని తాము తట్టుకుంటామని.. కానీ ఐఏఎస్‌ అధికారుల ఫ్యామిలీ ఎలా తట్టుకుంటుందని మంత్రి కోమటి రెడ్డి ప్రశ్నించారు. 'మా మీద వేస్తే మేము, మా కుటుంబసభ్యులు, బంధువులు బాధపడతారు. రాసినవారు మేము చేసినట్లు చూశారా?.. దేవుడు అంటే నాకు నమ్మకం.. నేను తెలిసి ఏ తప్పు చేయను. నా కొడుకు చనిపోయినప్పుడే నేను సగం చనిపోయా. ఇంకా మానసికంగా ఇబ్బంది పెట్టొద్దు. నన్ను అవమానించి ఏం సాధిస్తారు?. నేను తప్పు చేస్తే దేవుడు శిక్షిస్తాడు' అని అన్నారు. ప్రభుత్వాన్ని అప్రదిష్ట పాలు చేయాలనే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. తప్పుడు వార్తల మీద విచారణ జరిపించాలని మంత్రి కోమటిరెడ్డి కోరారు. సినిమా టికెట్ల రేట్ల పెంపుపై మంత్రి కొమటిరెడ్డి స్పందిస్తూ.. సినిమా ఇండస్టీ గురించి పట్టించుకోవడం మానేసినట్లు తెలిపారు. సినిమా టికెట్ల ధరల పెంపుపై తన దగ్గరకు రావొద్దని చెప్పానని.. దీంతో ఎవరూ తనను కలవడానికి రావడం లేదని చెప్పారు. పుష్ప సినిమా సందర్భంగా ఓ మహిళ చనిపోవడం బాధాకరమన్నారు. అప్పటి నుంచే టికెట్ల రేట్ల పెంపు కోసం తన దగ్గరకు రావొద్దని చెప్పానని ఆయన అన్నారు. నిన్నటి సినిమాకు టికెట్ల ధరల పెంపు, రేపటి సినిమాకూ టికెట్‌ రేట్లు పెంచిన విషయం తనకు తెలీదని చెప్పారు. టికెట్ల రేట్ల పెంపుపై తాను సంతకం చేయలేదని స్పష్టం చేశారు. ఆ విషయంలో ఏం జరుగుతుందో తెలీదని మంత్రి కోమటిరెడ్డి వెల్లడించారు. సంక్రాంతికి సొంతూళ్లకు వెళ్లే వాహనాలతో రోడ్లపై రద్దీ పెరుగుతోందని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. బాటిల్‌ నెక్‌ ప్లేస్‌ ఉన్న వద్ద జామ్‌ ఎక్కువ అవుతోందన్నారు. ఈసారి 12 లక్షల వాహనాలు వెళతాయని అంచనా వేసినట్లు తెలిపారు. ఈరోజు నుంచి ట్రాఫిక్‌ జామ్‌ ఉంటుందని.. రద్దీ ఎక్కువ ఉన్నప్పుడు టోల్‌ ఛార్జీ లేకుండా గేట్‌ ఎత్తేయాలని చెప్పామని అన్నారు. ప్రత్యామ్నాయ రూట్స్‌లో ప్రయాణికులు వెళ్లాలని సూచించడం జరిగిందన్నారు. ప్రతీ 20 కిలోమీటర్లకు ఒక అంబులెన్స్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎమ్జర్గ÷న్సీ కోసం ఒక టోల్‌ ఫ్రీ నంబర్‌ ఏర్పాటు చేశామన్నారు. ప్రమాదం జరిగితే అవసరమైతే హెలికాప్టర్‌లో హాస్పిటల్‌కు తరలిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌ రెడ్డి పేర్కొన్నారు.

---------

# హెచ్‌-1 వీసా ప్రాసెసింగ్‌ ఫీజులు పెంపు

## అమెరికా విదేశాంగ శాఖ కీలక నిర్ణయం

వాషింగ్టన్‌, అక్షరకలం ప్రతినిధి

అమెరికా ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. వీసాల ప్రీమియం ప్రాసెసింగ్‌ ఫీజులు పెంచినట్టు పౌరసత్వ, వలస సేవల శాఖ తాజాగా వెల్లడించింది. కొత్త రేట్స్‌ మార్చ్‌ 1 నుంచి అమల్లోకి వస్తాయని తెలిపింది. హెచ్‌–1బీ, ఎల్‌–1 సహా పలు రకాల వీసా దరఖాస్తుల ప్రాసెసింగ్‌ను వేగవంతం చేసేందుకు అమెరికా ప్రీమియం ప్రాసెసింగ్‌ ఫీజును చార్జ్‌ చేస్తుంటుంది. హెచ్‌–1బీ లాంటి వీసాల విషయంలో గతంలో 2,805 డాలర్లుగా ఉన్న ప్రీమియం ఫీజు ప్రస్తుతం 2,965కి పెరిగింది. విదేశీ ఉద్యోగుల వీసా దరఖాస్తు పరిశీలనను వేగవంతం చేసేందుకు అమెరికా సంస్థలు ఈ ఫీజును చెల్లిస్తుంటాయి. ఇక ఎఫ్‌–1, జే–1వంటి వీసాల ప్రీమియం ఫీజు కూడా 1,965 డాలర్ల నుంచి 2,075 డాలర్లకు పెరిగింది. 2023 జూన్‌ నుంచి 2025 జూన్‌ మధ్య కాలంలో పెరిగిన ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకుని ప్రీమియం ప్రాసెసింగ్‌ ఫీజును పెంచినట్టు పౌరసత్వ, వలస సేవల శాఖ పేర్కొంది. జాబ్స్‌ మారే వారు, వీసాలను రెన్యూవల్‌ చేసుకునే విదేశస్తులపై ఈ పెంపు భారం పడనుంది. ఫీజు పెంపుతో వచ్చే అదనపు నిధులతో తమ కార్యకలాపాలను మరింత సరళతరం చేసేందుకు వినియోగిస్తామని ప్రభుత్వం తెలిపింది. వీసా దరఖాస్తుల బ్యాక్‌లాగ్స్‌ తగ్గడంతో పాటు వీసా దరఖాస్తుల పరిశీలన ఇతర సేవలు మరింత వేగవంతం అవుతాయని చెప్పింది. వీసా సేవలకు పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా ధరలు సరిదిద్దడమే తమ లక్ష్యమని కూడా వెల్లడించింది. వలసల కట్టడికి ఇప్పటికే అమెరికా ప్రభుత్వం వివిధ మార్గాలను అనుసరిస్తున్న నేపథ్యంలో ఈ పరిణామం ప్రాధాన్యం సంతరించుకుంది. వీసా నిబంధనలు ఉల్లంఘిస్తే చిక్కులు తప్పవని ఇటీవల భారతీయ ఎంబసీ ఎక్స్‌ వేదికగా హెచ్చరించిన విషయం తెలిసిందే.

# రెండు సంవత్సరాలుగా పట్టణాలను సంక్షోభం నెట్టిన కాంగ్రెస్‌

## మున్సిపల్‌ ఎన్నికల్లో కాంగ్రెస్‌ పార్టీకి బుద్ధి చెప్పడం ఖాయం

## నిజామాబాద్‌, ఖమ్మం జిల్లా నేతలతో కేటీఆర్‌ సన్నాహక సమావేశం

హైదరాబాద్‌, అక్షరకలం ప్రతినిధి

రానున్న మున్సిపల్‌ ఎన్నికల్లో పట్టణ ప్రజలు కాంగ్రెస్‌ పార్టీకి బుద్ధి చెప్పడం ఖాయమని భారత రాష్ట్ర సమితి వర్కింగ్‌ ప్రెసిడెంట్‌, మాజీ మంత్రి కేటీఆర్‌ అన్నారు.రెండు సంవత్సరాలుగా పట్టణాలను సంక్షోభం నెట్టిన కాంగ్రెస్‌ ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతుందన్నారు. రానున్న పురపాలక ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌ పార్టీకి గట్టిగా బుద్ధి చెబుతారని.. పట్టణ ప్రాంతాల ప్రజలు కూడా కాంగ్రెస్‌ పార్టీ పైన తీవ్రమైన ఆగ్రహంతో ఉన్నారని కేటీఆర్‌ అన్నారు. మున్సిపల్‌ ఎన్నికలకు పార్టీని సన్నద్ధం చేసే కార్యక్రమంలో భాగంగా శనివారం హైదరాబాద్‌లో నిజామాబాద్‌, ఖమ్మం జిల్లా నేతలతో కేటీఆర్‌ సన్నాహక సమావేశం నిర్వహించారు. నిజామాబాద్‌, ఖమ్మం ఉమ్మడి జిల్లాల నేతల సమావేశంలో పార్టీ నేతలకు పురపాలక ఎన్నికలకు సంబంధించిన వివిధ అంశాల పైన కేటీఆర్‌ దిశా నిర్దేశర చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్‌ మాట్లాడుతూ.. రెండు సంవత్సరాలుగా ఒక్క రూపాయి కూడా ఏ పట్టణానికి చెల్లించని ఏకైక ప్రభుత్వంగా చరిత్రలో కాంగ్రెస్‌ ప్రభుత్వం నిలిచిపోతుందన్నారు. కాంగ్రెస్‌ రెండు సంవత్సరాల పాలనలో పట్టణాల్లో పరిపాలన పూర్తిగా పడకేసిందని పారిశుద్ధ్య నుంచి మొదలుకొని ప్రతి అంశంలో పట్టణ ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గత ప్రభుత్వం కేటాయించిన అభివృద్ధి కార్యక్రమాలకు మరోసారి శిలాఫలకాలు వేయడం తప్పించి?ఈ కాంగ్రెస్‌ ప్రభుత్వం చేసిన పని ఒకటి లేదని కేటీఆర్‌ అన్నారు. గత ప్రభుత్వం ప్రారంభించిన అనేక మౌలిక వసతుల ప్రాజెక్టులు, రోడ్లు, కమ్యూనిటీ హాల్‌, మోడల్‌ మార్కెట్ల వంటి ప్రతి ఒక్క కార్యక్రమానికి నిధులు ఆపివేయడంతో అన్ని కార్యక్రమాలు అర్ధాంతరంగా ఆగిపోయాయని కేటీఆర్‌ ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను వ్యవసాయనం గాని సంక్షోభంలోకి నెడుతూ.. మరోవైపు పట్టణాలను పడుకోబెట్టి ఏ ముఖం పెట్టుకొని కాంగ్రెస్‌ పార్టీ ఓట్లు అడుగుతుందన్నారు. ఈ రెండు సంవత్సరాల్లో ఆయా పట్టణాలకు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను? ఇచ్చిన నిధులను వివరించి ఓట్లు అడగాలని కాంగ్రెస్‌ పార్టీ నేతలకు కేటీఆర్‌ సవాలు చేశారు. మున్సిపల్‌ ఎన్నికలకు సంబంధించి పార్టీ తరపున చేసుకోవాల్సిన ఏర్పాట్లను ప్రజల ముందు ఉంచాల్సిన వివిధ అంశాలను కేటీఆర్‌ ఈ సందర్భంగా పార్టీ నేతలకు తెలియజేశారు. రెండు జిల్లాలకు సంబంధించిన ప్రతి మున్సిపాలిటీలోని క్షేత్రస్థాయి పరిస్థితులపై క్షుణ్ణంగా సమీక్ష నిర్వహించారు. పంచాయతీరాజ్‌ ఎన్నికల్లో అధికార పార్టీ అరాచకాలను, అధికార దుర్వినియోగాన్ని తట్టుకొని మంచి ఫలితాలు సాధించామని.. ఇదే స్ఫూర్తితో మున్సిపల్‌ ఎన్నికల్లోనూ మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు.జిల్లా పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్‌ నాయకులు హాజరైన ఈ సమావేశంలో పార్టీ సీనియర్‌ నేత, శాసనసభ డిప్యూటీ ఎ÷–లోర్‌ లీడర్‌ హరీష్‌ రావు పలు అంశాలపైన నేతలకు దిశా నిర్దేశర చేశారు. కలిసికట్టుగా సమిష్టిగా కొట్లాడి ఎన్నికల్లో మంచి విజయం సాధించాలని హరీష్‌ రావు సూచించారు. ఈ సందర్భంగా పురపాలక ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం పైన పలు అంశాలను హరీష్‌ రావు నేతలకు వివరించారు.ఈ సమావేశాల సందర్భంగా ఆయా జిల్లాల నేతలు క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను పార్టీ సీనియర్‌ నేతలకు వివరించారు.

# ఆత్మ విశ్వాసమే విజయానికి సోపానం

## చరిత్ర పాఠాల నుంచి ప్రేరణ పొందాలి

## మన స్వాతంత్ర్య యోధుల ధీరత్వం పుణికి పుచ్చుకోవాలి

## వికసిత్‌ భారత్‌ యంగ్‌ లీడర్స్‌ డైలాగ్‌లో అజిత్‌ ధోవల్‌

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

మన దేశ చరిత్ర నుంచి పాఠాలు నేర్చుకోవాలని యువతకు జాతీయ భద్రతా సలహాదారు అజిత్‌ దబోల్‌ సూచించారు. ప్రతీకారం మంచిది కాదని.. దానిని ప్రేరణ శక్తిగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. కేవలం మన సరిహద్దుల వద్దే కాకుండా.. దేశంపై గతంలో జరిగిన అణచివేతకు ప్రతీకారం తీర్చుకోవాలని అన్నారు. ఇందుకోసం దేశ సైనిక, ఆర్థిక, సామాజిక భద్రతను బలోపేతం చేసుకోవాల్సి ఉంటుందన్నారు. బ్రిటిష్‌ వారికి వ్యతిరేకంగా పోరాడిన మహాత్మాగాంధీ, సుభాష్‌ చంద్రబోస్‌, భగత్‌ సింగ్‌ వంటి స్వాతంత్య్ర సమరయోధుల ధీరత్వాన్ని పుణికి పుచ్చుకోవాలన్నారు. చరిత్రలో ఇతర దేశాలు మనపై దాడులు చేసి ఆలయాలు, గ్రామాలను ధ్వంసం చేసినప్పటికీ మన పూర్వీకులు మాత్రం ఏ దేశ ప్రజలకూ ఎటువంటి హాని చేయలేదని అజిత్‌ డోభాల్‌ పేర్కొన్నారు. వారి నుంచి పాఠాలు నేర్చుకొని మనం కూడా ఇతరులను ఇబ్బందిపెట్టకుండా ప్రగతిశీల సమాజం వైపు అడుగులు వేయాలని సూచించారు. ఏ దేశమైనా అభివృద్ధి బాటలో నడవాలంటే సరైన నాయకత్వం అవసరమని పేర్కొన్నారు. ఢిల్లీలో శనివారంనాడు జరిగిన 'వికసిత్‌ భారత్‌ యంగ్‌ లీడర్స్‌ డైలాగ్‌' కార్యక్రమంలో యువతను ఉద్దేశించి అజిత్‌ డోభాల్‌ మాట్లాడారు. నాయకత్వం గొప్పదనాన్ని తెలుపుతూ.. 'ఒక గొర్రె నేతృత్వంలోని వెయ్యి సింహాలకు భయపడను.. కానీ సింహం నేతృత్వంలోని వెయ్యి గొర్రెలకు భయపడతాను' అని ఫ్రాన్స్‌ చక్రవర్తి నెపోలియన్‌ అన్న మాటలను గుర్తు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్‌ వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. కేవలం పదేళ్లలో ఎన్డీఏ ప్రభుత్వం అన్ని రంగాల్లో దేశాన్ని ముందుకు నడిపిందన్నారు. మరికొన్నేళ్లలో భారత్‌ అభివృద్ధి చెందిన దేశాల వరుసలో నిలుస్తుందని విశ్వాసం వ్యక్తంచేశారు. దేశాభివృద్ధి, ప్రజల సంక్షేమం వంటి విషయాల్లో ప్రధాని మోదీ నిబద్ధత, కృషి, నాయకత్వ భావాలు, అంకితభావం అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. మీరు అదృష్టవంతులు, ఇండిపెండెంట్‌ ఇండియాలో మీరు పుట్టారు. భారతదేశం వలసవాదుల గుప్పిట్లో ఉన్నప్పుడు నేను పుట్టాను' అని 81 ఏళ్ల డోభాల్‌ అన్నారు. దేశవ్యాప్తంగా 3,000 మంది యువ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. భగత్‌సింగ్‌ను ఉరి తీశారని, సుభాష్‌ చంద్రబోస్‌ తన జీవితాంతం కష్టపడ్డారని, స్వాతంత్య్ర సముపార్జన కోసం మహాత్మాగాంధీ సత్యాగ్రహం చేశారని డోభాల్‌ అన్నారు. ప్రపంచంలో జరిగిన దాడులు, యుద్ధాలకు కొన్ని దేశాలు తమ ఇష్టారీతిగా బలప్రయోగానికి దిగడమే కారణమని అన్నారు. 'మీరు శక్తిమంతులైతేనే స్వేచ్ఛగా మనగలుగుతారు. ఆత్మవిశ్వాసం లేకుండా ఎంత శక్తి ఉన్నా, ఆయుధ సంపత్తి ఉన్నా వృథా. అలాంటి గొప్ప నాయకులు మనకు ఉండటం మనం చేసుకున్న అదృష్టం' అని డోభాల్‌ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేరును నేరుగా ప్రస్తావించకుండా.. ఆయన పట్టుదల, అంకితభావం, క్రమశిక్షణ మన అందరికీ స్ఫూర్తి అని డోభాల్‌ అన్నారు. నాయకత్వం గొప్పతనాన్ని వివరిస్తూ నెపోలియన్‌ అన్న మాటలను ఆయన గుర్తుచేశారు. ఒక గొర్రె నేతృత్వంలోని వెయ్యి సింహాలకు కూడా తాను భయపడనని, కానీ ఒక సింహం నాయకత్వంలోని వెయ్యి గొర్రెలకు భయపడతానని నెపోలియన్‌ చెప్పేవారని అన్నారు. మనది ప్రగతిశీల సమాజమని, మనం ఇతరుల నాగరికత, ఆలయాలపై దాడులు చేయమని అన్నారు. భారతదేశంపై గతంలో జరిగిన దాడులను ప్రస్తావిస్తూ, ఈ దాడుల్లో లెక్కకుమించి ప్రజలు ప్రాణాలు కోల్పోయారని, వేలాది ఆలయాలు ధ్వంసమయ్యాయని, గ్రామాలను దోచుకున్నారనీ, మన నాగరికతను అణిచివేశారని అన్నారు. చరిత్ర మనకు సవాళ్లు విసురుతోందన్నారు. అయితే ఇందుకు తగిన ÷ర్‌ ఇవాల్టి యువతలో ఉందన్నారు. ప్రతీకారం అనేది మంచి పదం కానప్పటికీ, అది శక్తిమంతమైనదని అన్నారు. దేశం కోసం మనం ప్రతీకారం తీర్చుకోవాలి, అందుకోసం విలువలతో కూడిన సమున్నత భారతదేశాన్ని పునర్నిర్మించుకోవాలని దిశానిర్దేశం చేశారు.



# చంద్రబాబు అపరభగీరథుడు

## బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

**అనంతపురం,**

సీఎం చంద్రబాబు అపరభగీరథుడని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితఅన్నారు. రాయలసీమకు నీటిని శాశ్వతంగా తరలించే ఏర్పాట్లు సాగుతున్నాయని అన్నారు. అయితే జగన్ అతిపెద్ద దొంగ అని మండిపడ్డారు. పెనుకొండలోని టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జగన్ అన్ని వ్యవస్థలను నాశనం చేసి, వేలకోట్లు దోచుకున్న అతిపెద్ద దొంగ అని విమర్శించారు. రాయలసీమకు తీరని ద్రోహం చేసిన ఆయన, దయ్యాలు వేదాలు వల్లించినట్లు కూటమి ప్రభుత్వంపై విషం కక్కుతున్నారని అన్నారు. తాడేపల్లిలో ఇంటిని నిర్మించుకుని అమరావతే రాజధాని అని అక్కడి ప్రజలను నమ్మించారని, అధికారంలోకి రాగానే మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడారని విమర్శించారు. ఐదేళ్లపాటు రాజధాని లేకుండా పాలించిన ఘనుడు జగన్ అని ఎద్దేవా చేశారు. ప్రజాధనాన్ని దోచుకోవడానికి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పేరుతో జగన్ పెద్ద కుట్రకు తెరలేపారని అన్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనులను కాంట్రాక్టు సంస్థకు అప్పగించారని, రూ.900 కోట్లు ఖర్చుచేశారని అన్నారు. ఎత్తిపోతల పథకం పేరుతో రూ.2,745 కోట్ల ప్రజాధనాన్ని వృథా చేశారని మండిపడ్డారు. అక్రమార్జన కోసం రాయలసీమకు, రాష్ట్ర ప్రజలకు జగన్ తీరని ద్రోహం చేశారని అన్నారు. రాయలసీమపై జగన్‌కు నిజమైన ప్రేమ ఉంటే 18 నెలల నుంచి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ఇన్నాళ్లు ఎందుకు గుర్తురాలేదని ప్రశ్నించారు. రాజకీయ ఉనికి కోసం తెలంగాణ రాజకీయ పార్టీలు సీఎం చంద్రబాబు పేరును వాడుకుంటున్నాయని, జగన్ తప్పుడు ఆరోపణలతో విషం కక్కుతున్నారని మంత్రి మండిపడ్డారు. రాయలసీమకు తాగు, సాగునీరు అందించిన ఘనత సీఎం చంద్రబాబుదేనని అన్నారు. ఎన్ని బెదిరింపులకు పాల్పడినా అమరావతిని నిర్మించి తీరుతామని అన్నారు.

# గ్రీన్‌ల్యాండ్ స్వాధీనం తప్పదు

## మరోమారు ట్రంప్ హెచ్చరిక

**వాషింగ్టన్,**

అక్కడి ప్రజలకు నచ్చినా నచ్చకపోయినా.. గ్రీన్‌లాండ్‌ను ఎట్టిపరిస్థితుల్లో స్వాధీనం చేసుకుంటామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. అమెరికా ఏ మాత్రం వెనకడుగు వేసినా ఆ ప్రాంతాన్ని రష్యా లేదా చైనా స్వాధీనం చేసుకుంటాయని ఆరోపించారు. రష్యా, చైనా అమెరికాకు పొరుగుదేశాల్లాగా ఉండటం తనకేమాత్రం ఇష్టం లేదని ట్రంప్ వ్యాఖ్యానించారు. చర్చల ద్వారా గ్రీన్‌లాండ్‌ను పొందాలని అనుకున్నాం. కానీ అది సాధ్యం కాలేదు. కాబట్టే కఠిన మార్గాలను అనుసరించాల్సి వస్తోంది. గ్రీన్‌లాండ్ చుట్టూ ఉన్న జలాల్లో ఇప్పటికే చైనా, రష్యా తమ నౌకలను మోహరించి ఉన్నాయి. అమెరికా గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకోకపోతే ఆ పనిని చైనా, రష్యాలు చేస్తాయి. అందువల్లే గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకోవడానికి కఠిన మార్గాలను ఎంచుకోవడానికైనా మేం సిద్ధంగా ఉన్నాం. అమెరికాకు గ్రీన్‌లాండ్ వ్యూహాత్మకంగా, రక్షణపరంగా కీలకమైంది. ఆర్కిటిక్ ప్రాంతంలో ప్రత్యర్థులను ఎదుర్కోవడానికి దానిపై నియంత్రణ అవసరం. దీనిపై మరింత లోతుగా చర్చలు జరపడానికి గ్రీన్‌లాండ్, డెన్మార్క్ నేతలతో అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో భేటీ అవుతారు' అని ట్రంప్ వైట్‌హౌస్‌లో మీడియా ముందు వ్యాఖ్యానించారు.

# ఉపాధి కుట్రలపై 18నుంచి చైతన్య కార్యక్రమం

### ఇంటింటికి తిరిగి ప్రచారం చేపడతాం

### ప్రజల భూములను 99 పైసలకే ఎలా ఇస్తారు

### మంత్రి లోకేశ్ తీరుపై మండిపడ్డ సిపిఎం నేత శ్రీనివాసరావు

**విజయవాడ,**

ఉపాధిహామీపై కుట్రలను వివరిస్తూ...సిపిఎం ఆధ్వర్యంలో జనవరి 18 నుండి ఇంటింటికి తిరిగి చైతన్య ప్రచారం చేపడుతున్నామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ప్రకటించారు. శుక్రవారం శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ . ఉపాధి హామీ చట్టం విషయంలో 100 రోజులను 150 రోజులు చేసినట్లుగా ప్రత్యేకంగా చెబుతున్నారు. కానీ దీనికోసం ప్రత్యేకమైన చట్టం తీసుకురానక్కరలేదన్నారు. పాత చట్టాన్నే 150 చేస్తే సరిపోద్ది కదా అన్నారు. వామపక్షాలు కూలీలతో కలిసి ఉపాధి హామీ చట్టం విషయంలో 200 రోజులు చేయాలని, రూ.600 కనీసం వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశామన్నారు. అయితే ఈరోజు ఆచరణలో కనీసం 50 రోజులు కూడా లేవన్నారు. కనీస వేతనాన్ని నిర్ణయిస్తే రూ.250 కూడా రావడం లేదన్నారు. దాన్ని అభివృద్ధి చేయాల్సిందిపోయి మొత్తాన్నీ నాశనం చేసి చట్టాన్నే మార్చేసి పథకాన్ని ఎత్తేసే కుట్ర జరుగుతుందని ధ్వజమెత్తారు. దీనిని వ్యతిరేకిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో జనవరి 18 నుండి 31వ తేదీ వరకు ర్యాలీల ద్వారా ఇంటింటికి తిరిగి ప్రజలను చైతన్యవంతం చేసే కార్యక్రమాన్ని చేపడుతున్నామని ప్రకటించారు. ప్రతీ ఇంటికి తిరిగి కరపత్రం ఇచ్చి వారికి వాస్తవాలను చెప్పి సంతకాలను సేకరించి అధికారులకు కూడా మహజర్లను ఇస్తామన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే, పాత చట్టాన్ని పునరుద్ధరించకపోతే ఒక జాతీయ స్థాయి ఉద్యమాన్ని చేపట్టేందుకు వామపక్ష పార్టీలన్నీ సన్నద్ధమవుతున్నాయని ఉద్ఘాటించారు. వ్యవసాయ కూలీలు, పేద రైతులు, చేతి వృత్తిదారులు, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న అత్యధిక పేద ప్రజానీకం ఈ వాస్తవాలను గుర్తించి సిపిఎం చేపట్టనున్న ఇంటింటికి ప్రచారాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ కూలీ సంఘాలు, ఉపాధి సంఘాలు కలిసి గ్రామగ్రామాల్లో సమావేశాలు పెట్టి వారందరినీ చైతన్యవంతం చేయాలని కోరారు. 14వ తేదీ భోగి పండుగ రోజున ఉపాధి హామీ చట్టాన్ని నాశనం చేస్తున్న కొత్త చట్టాన్ని కూడా భోగి మంటల్లో దగ్ధం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున బలవంతంపు భూసేకరణ జరుగుతుందన్నారు. ఈ భూసేకరణను సమర్థించుకోవడానికి 99 పైసలకిచ్చేస్తాం మీకేంటి ఇబ్బంది అని లోకేశ్ చెబుతున్నారని అన్నారు. గతంలో ఓసారి లోకేష్ మాట్లాడుతూ ? ఉచితంగా ఎవ్వరికీ భూములను ఇవ్వలేదని, ఎవరెవరికి ఎన్ని కోట్ల రూపాయలలో భూములిచ్చారో లెక్కలతో సహా చెప్పారని గుర్తు చేశారు. ఉచితంగా ఎవ్వరికీ భూమిని ఇవ్వడం లేదనీ, మార్కెట్ రేటుకే ఇస్తున్నామని చెప్పి ఇప్పుడు వారు 99 పైసలుకే భూమిని ఇచ్చేస్తాం అని చెప్పడం బరితెగింపేనన్నారు. దున్నుకొని పంటలను పండించే వ్యవసాయ భూములను రైతుల నుండి బలవంతంగా లాక్కొని కార్పొరేట్లకు 99 పైసలకిస్తారా అని ప్రశ్నించారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు సహకరించాల్సిందిపోయి పక్కనే ఆర్సెల్ మిట్టల్ ను పెట్టారని, అటు గంగవరం పోర్టును అదానీకి ఇచ్చేశారని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంటు లేదు వారికి మైన్లు లేవు అని అన్నారు. ఇప్పుడు కొత్తగా విశాఖపట్నం రీజనల్ డెవలప్‌మెంట్ అంటూ నీతి ఆయోగ్ కూడా ఓ పెద్ద రిపోర్టు తయారుచేసిందన్నారు. దాన్ని పట్టుకొని తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. విశాఖ స్టీల్ ప్లాంటుకు చెందిన 2500 ఎకరాలను నక్కపల్లిలో పరిశ్రమలు పెట్టడానికి ప్రయివేటు పార్టీలకు మళ్ళించండి అని ఆ రిపోర్టులో స్పష్టంగా ఉందని తెలిపారు. కార్మికులను రాష్ట్ర ప్రజలను మోసం చేయవద్దు అని వి.శ్రీనివాసరావు హెచ్చరించారు. భూములను ఇష్టానుసారం ఇస్తామని మంత్రి లోకేష్ చెబితే ? దాన్ని అడ్డగించినందుకు పార్టీ వ్యక్తి అప్పలరాజును తీసుకెళ్లి డిటైన్ చేశారని దుమ్మెత్తిపోశారు. ఈరకంగా ఎంతమందిని నిర్బంధించి ఎన్ని అక్రమ కేసులు పెట్టి ఎంతమందిని బెదిరించి భూములను లాక్కుంటారు అని వి.శ్రీనివాసరావు ప్రశ్నించారు. వైఎస్.జగన్ ఉన్నప్పుడు తాము ప్రతిఘటిస్తే మీకు బాగుంది.. పక్కనే వచ్చి కూర్చొని బలపరిచారు.. ధర్నాల్లో కూడా కూర్చున్నారు.. ఆ రోజు తప్పు కాదు.. ఈరోజు తప్పయిందా అని వి.శ్రీనివాసరావు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఇష్టానుసారం బాధ్యతారాహిత్యంగా ఒక మంత్రి ఇలా అపరిపక్వంగా మాట్లాడుతూ సిపిఎం లాంటి ఒక జాతీయ పార్టీపై అపనిందలు మోపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎవరో రాసిన స్క్రిప్టును చదివేటంత తెలివితక్కువ వాళ్లం తాము కాదు అని చెప్పారు. రైతులను బాధపెట్టి వారి పొట్టగొట్టి ఎవరిని పోషిస్తారు ? అదానీ అంబానీలనా మీరు పోషించేది ? అని వి.శ్రీనివాసరావు ప్రశ్నించారు.

# గాలి పటమై తేలిపో.. అనుభవాలతో సాగిపో..!

### సంక్రాంతి సంబరం, ఆరోగ్యశాస్త్రం

### పల్లె నేర్పే జీవిత పాఠాలను గమనిద్దాం

### కళ్ళకు కట్టేలా చేసే మానవ సంబంధాల విలువలు

### రంగ వల్లుల వెనుక దాగిన శాస్త్రీయత

### చుక్కలు పరిచి వేసే ముగ్గుల వెనుక దాగున్న గణితం

### అనుభవాలను డైరీలో రాసుకుంటే జీవితంలో మరపురాని జ్ఞాపకాలే

### జీవిత పాఠాలను ఆసక్తిగా గమనించాలంటున్న వ్యక్తిత్వ వికాస నిపుణులు

**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**

ఆంగ్ల నూతన సంవత్సరంలో తొలి పండుగ సంక్రాంతి రానే వచ్చింది. పిల్లలకు సెలవుల సంబరాల్ని తెచ్చింది. ఇంతకాలం పుస్తకాలతో కుస్తీ పట్టిన పసి మెదళ్లు.. గాలి పటాల్లా తేలిపోనున్నాయి. పండుగకి కుటుంబమంతా కలిసి పట్నం నుంచి ఊర్లకు వెళ్తుంటారు. ఈ నేపథ్యంలో పల్లె నేర్పే జీవిత పాఠాలను ఆసక్తిగా గమనించాలని విద్యా రంగం, వ్యక్తిత్వ వికాస నిపుణులు సూచిస్తున్నారు.



### కష్టం.. నిర్వచనం తెలుస్తుంది..

ప్రస్తుతం వరినాట్లు జోరుమీదున్నాయి. అమ్మమ్మ నాన్నమ్మలు.. తాతయ్యలతో పొలా నికి వెళ్తే గ్రామీణ శ్రమైక సౌందర్యం కనిపిస్తుంది. మొక్కలు నాటడం, వాటి ఎదుగుదల, సస్యరక్షణ వంటి సైన్స్ పాఠాల ప్రయోగాలకు పల్లె క్షేత్రాలే వేదిక. బియ్యపు గింజలు ధాన్యం నుంచి వస్తాయనే కనీస పరిజ్ఞానానికి నోచని నేటితరం కర్షకుల కష్టం విలువను స్వయంగా తెలుసుకుంటారు.

### అనుబంధాలు ...ఆప్యాయతలూ...

పండుగలకు వచ్చే వారి పలకరింపులు, కుశల ప్రశ్నలు.. తరగతి గదుల్లో నేర్పించని మానవ సంబంధాల విలువలను కళ్లకు కట్టేలా చేస్తాయి. అన్నదమ్ములు, ఆర్కా చెల్లెళ్ల ఆప్యాయతలు ఎలాంటి భరోసా ఇస్తాయో అర్థమవుతుంది. మట్టి మనుషుల కలుపుగోలుతనం, ఆరోగ్యకర జీవన విధానం,




అరుగులపై సరదా కాలక్షేపాలు.. ఇలా మనసుతో చూస్తే ప్రతి సందర్భం విలువైన పాఠమే.

### పండుగ వెనుక సైన్సు....

వారిళ్లలో మెరిసే రంగ వల్లుల వెనుక దాగిన శాస్త్రీయత, కళా సృజనను అర్థం చేసుకోవాలి. చుక్కలు పరిచి వేసే ముగ్గుల వెనుక గణితం దాగుంది. ఆ లెక్కల్ని పసిగట్టాలి. ఔషధగుణాలున్న ఆవు పేడ 'గోబమ్మలు, వాటిల్లో పోసే రేగుపండ్లు, అలంకరణ చెబుతాయి. భోగి నాడు పాత వస్తువులతో వేసే చలిమంటలు జీవన సూత్రాల్ని చెబుతాయి. మార్పు సహజం, కొత్తను ఆస్వాదించాలనేదే దీని అర్థం. హరిదాసులు, గంగిరెద్దుల ఆటలు జాలి, దైవ గుణాలను అలవచ్చుతాయి.

### సంప్రదాయ వంటకాల రుచులు...

పౌష్టికాహారం విలువలను తెలిపేలా బడుల్లో ఫుడ్ ఫెస్టు నిర్వహిస్తుంటారు. వీటికంటే.. అమ్మమ్మ ఇంట్లో చేసే పిండివంటలెంతో ఆరోగ్య కరమని గమనించవచ్చు. పిజ్జాలు, బర్గర్ల కన్నా అరిసెలు, సకినాలు, బొబ్బట్లు, గారెలు, నువ్వులు, బెల్లం లడ్డులు ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తాయి. ఆరోగ్య రహస్యాలే మిటో పెద్దలు పూసగుచ్చినట్లు చక్కగా చెబుతారు.

### క్రీడోత్సాహం.. చూపాల్సిందే....

సంక్రాంతి అంటేనే.. క్రీడోత్సాహానికి ప్రతీక. గ్రామాల్లో జరిగే పతంగులు, కబడ్డీ, వాలీబాల్, క్రికెట్ తదితర పోటీల్లో ఉత్సాహంగా పాల్గొనే అవకాశం దొరుకుతుంది. శారీరక దృఢత్వానికి ఆటలెంతో మేలు చేస్తాయని పండుగ వేళ గమనించవచ్చు.

### మరి.... ప్రణాళిక సిద్ధమా.?

పాఠ్యపుస్తకాలు, చరవాణులు, టీవీల్లో పల్లె అందాల దశ్యాలు చూసి సంబరపడి ఉంటాం. ఈ సెలవుల్లో ప్రత్యక్షంగా, ప్రతీక్షణాన్ని అస్వాదించే సమయం వచ్చింది. స్థానిక విశిష్టతలు, సందర్శనలపై ముందే ప్రణాళిక సిద్ధం చేసుకోండి. అనుభవాలను డైరీలో రాసుకుంటే జీవితంలో మరపురాని జ్ఞాపకాలుగా మిగిలిపోతాయి.

# నైరుతి బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం

### ఏపీలోని పలు జిల్లాల్లో వాతావరణంలో మార్పులు

### రెండ్రోజులు పాటు వర్షాలు కురిసే అవకాశం

**అమరావతి**

నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ప్రస్తుతం బలపడుతూ కేంద్రీకృతమై ఉంది. ఈ వాయుగుండం ప్రభావం వల్ల ఏపీలోని పలు జిల్లాల్లో వాతావరణంలో గణనీయమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయని చెప్పుకొచ్చారు. వాతావరణ పరిస్థితుల్లో ఏర్పడిన మార్పులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు వెల్లడించారు. వాయుగుండం వల్ల ఏపీలో రెండ్రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. నైరుతి బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర వాయుగుండం ప్రస్తుతం దక్షిణ భారత తీరం వైపు పయనిస్తోందని తెలిపారు. వాయుగుండం ప్రభావం వల్ల ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, శ్రీలంక తీర ప్రాంతాల్లో వాతావరణం వేగంగా మారుతోందని పేర్కొన్నారు. ఈ వాయుగుండం ప్రభావంతో శని, ఆదివారాల్లో పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించారు. వాయుగుండం ప్రభావం కారణంగా ఆంధ్రప్రదేశ్‌లోని తీర ప్రాంతాలు, రాయలసీమ జిల్లాల్లో మేఘావృత వాతావరణం నెలకొంది. ముఖ్యంగా తూర్పు దిశ నుంచి వీస్తున్న గాలుల కారణంగా వర్షపాతం పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపిన వివరాల ప్రకారం నెల్లూరు, చిత్తూరు, తిరుపతితో పాటు మరికొన్ని జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. తీవ్ర వాయుగుండం ప్రభావం ఏపీపై పూర్తిగా లేకపోయినా, దాని అనుబంధ ప్రభావంతో కొన్ని జిల్లాల్లో వర్షాలు పడనున్నాయి. ముఖ్యంగా బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లా, రాయలసీమ ప్రాంతంలోని కొన్ని జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. రైతులు, ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం.. నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన ఈ తీవ్ర వాయుగుండం ఉత్తర శ్రీలంకలోని ట్రింకోమలీ జాఫ్నా మధ్య ప్రాంతంలో తీరం దాటే అవకాశం ఉంది. తీరం దాటిన తర్వాత ఇది క్రమంగా బలహీనపడే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. గంటకు సుమారు 13 నుంచి 15 కిలోమీటర్ల వేగంతో వాయుగుండం వాయువ్య దిశగా కదులుతోందని తెలిపారు. ఈ వాయుగుండం శ్రీలంక తీరాన్ని దాటే సమయంలో ఆకాశం మేఘావృతంగా ఉండడంతో పాటూ బలమైన గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. సముద్రతీర ప్రాంతాల్లో గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని.. మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లవద్దని సూచించారు. నైరుతి బంగాళాఖాతంలో సముద్రం అలజడిగా ఉండే అవకాశం ఉందని తెలిపారు. ఈ క్రమంలో ఏపీ తీర ప్రాంతాల మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లకుండా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు సూచించారు. ముఖ్యంగా నెల్లూరు, ప్రకాశం, బాపట్ల, కృష్ణా తీర ప్రాంతాల్లో సముద్రం ప్రమాదకరంగా ఉండే అవకాశం ఉందని వెల్లడించారు. వర్ష సూచన ఉన్న జిల్లాల్లోని రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. కోత దశలో ఉన్న పంటలను రక్షించుకోవాలని పేర్కొన్నారు. నీటి నిల్వలు ఏర్పడకుండా చూడాలని తెలిపారు. పంట పొలాల్లో కాలువలు శుభ్రంగా ఉంచాలని సూచించారు. తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు నష్టాన్ని కలిగించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. నెల్లూరు, తిరుపతి వంటి పట్టణాల్లో లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచే అవకాశం ఉందని తెలిపారు. ఈ క్రమంలో విద్యుత్ సరఫరాలో స్వల్ప అంతరాయం ఏర్పడే అవకాశం ఉందని వెల్లడించారు. పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని స్థానిక యంత్రాంగం అప్రమత్తంగా ఉందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ప్రజలు అవసరం లేకుండా బయటకు వెళ్లవద్దని సూచించారు. వర్షాల కారణంగా ప్రస్తుతం ఉన్న చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని వెల్లడించారు. ముఖ్యంగా ఉత్తర కోస్తాలో పొగమంచు ప్రభావం ఎక్కువగా ఉంటుందని వివరించారు. చలి ప్రభావం దృష్ట్యా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ అన్ని జిల్లాల అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించింది.


అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

## ప్రాజెక్టుల్లో మునిగిపోతున్న

# నిర్వాసిత జీవితాలు

పోలవరం కావచ్చు...మల్లన్న సాగర్ కావచ్చు లేదా కొండపోచమ్మ సాగర్ కావచ్చు లేదా..గతంలో గంగవరం పోర్టు కావచ్చు..ప్రాజెక్టులు ఏవైనా త్యాగం ప్రజలది, భోగం కార్పోరేట్లది అవుతోంది. వేలకోట్లు పెట్టి ప్రభుత్వాలు కట్టించే ప్రాజెక్టులు సైతం కార్పోరేట్లకు ధారదత్తం చేస్తున్నారు. భూముల సేరణ, ఇళ్లను సేకరించడం తరవాత వారికి కబుర్లు చెప్పడం ఆ తరవాత వారి త్యాగాలను మరచిపోతున్నారు. గంగవరం పోర్టు కోసం త్యాగం చేసిన మత్స్యకారులు రోడ్డున పడ్డారు. పోర్టును పొందిన ఆదానీ ఒడ్డున పడ్డారు. ఇలా ఏ ప్రాజెక్టు తీసుకున్నా ఇదే చరిత్ర కనిపిస్తుంది. ఘనత వహించిన తెలంగాణ వల్లభుడు కెసిఆర్ హయాంలో మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్‌లకు భూములు ఇచ్చి, ఊర్లను త్యాగం చేసిన వారు ఆగమయ్యారు. కెసిఆర్, ఆయన అనుయాయలు పొలాలు మాత్రం పచ్చగా తడుస్తున్నాయి. తాజాగా అమరావతి రాజధాని కోసం లక్ష ఎకరాలు సేకరిస్తున్నారు. అయినా పాలకలు భూదాహం తీరడం లేదు. అమరావతిలో భూమి తీసుకున్న రైతులకు అరకొరగానే పరిహారం అందించారు. ప్లాట్లను సక్రమంగా అందించలేదు. బహిరంగంగా వారిపై ప్రశంసలు కురిపించడం తప్పవారికి లబ్ది చేకూర్చడం లేదు. ఇంకా ప్లాట్ల కోసం అక్కడి రైతులు పాట్లు పడుతూనే ఉన్నారు. తాజాగా రెండోదఫా భూసేకరణ మొదలయ్యింది. ఈ అభివృద్ధి ఏ ప్రజల కోసమన్నది పాలకులు ఆలోచన చేయాలి. ప్రజలను ముంచి చేసే పనులు మంచి ఎలా అవుతాయి. పోలవరం సంగతి చూస్తే అక్కడి నిర్వాసితులు దుర్భర పరిస్థితుల్లో ఉన్నారు. అయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారిని పట్టించుకున్న పాపాన పోవడం లేదు. ఇలా దేశవ్యాప్తంగానే కాదు... తెలుగు రాష్ట్రాల్లో ఘనత వహించిన పాలకులు రైతులను నట్టేట ముంచుతున్నారు. పోలవరంలో సర్వస్వం కోల్పోతున్న నిర్వాసితులకు న్యాయమైన పరిహారం, పునరావాసం లభించని దుస్థితి ఇప్పటికీ కొనసాగడం అత్యంత విచారకరం.ప్రాజెక్టు పూర్తయి అన్ని ప్రాంతాలకు నీరు అందించడం మునక ప్రాంతంలో 1.20 లక్షల కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారమైతేనే సాధ్యమవుతుంది. నిర్వాసితులకు భూమికి భూమిగానీ, ఇల్లు కట్టించడంగానీ, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలుగానీ జరగలేదు. కట్టించిన కాలనీల్లో వర్షం వస్తే ఇళ్లు కారుతున్నాయి. శ్మశానాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రార్ధనా స్థలాల వంటివేవీ లేవు. 1986లో ఒకసారి, 2022లో మరోసారి వచ్చిన వరద ప్రభావ ప్రాంతాలను పరిశీలిస్తే మునక ప్రాంతంలో జరిగిన కాంటూరు సర్వే, తరువాత చేపట్టిన లైడార్ సర్వే ఏదీ వాస్తవాలను వెల్లడించడం లేదని రుజువైంది. తాజాగా నిర్వాసితుల బ్యాంకు ఎకౌంట్లలో జమచేస్తున్న పరిహారం, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ 2017కు ముందు అంచనాల ప్రకారం నిర్ణయించినవి కావడం గమనార్హం. 2017 తర్వాత డ్యామ్ అంచనాలు రెండుసార్లు సవరించారు కానీ నిర్వాసితులకు మాత్రం పాత ప్యాకేజిలే! పెళ్లయిన యువతులకు పునరావాస ప్యాకేజీ ఇవ్వడం లేదు. పురుషులతో సమానంగా స్త్రీలకు కూడా ప్యాకేజీ అమలు చేయాలి కదా! నాటి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ రూ.10 లక్షలకు పెంచుతున్నట్లు ప్రకటించినా అది అమలుకు నోచుకోలేదు. ఈ ప్రభుత్వం అయినా ప్యాకేజీ తాజా ధరలకు అనుగుణంగా సవరించి పెంచి ఇస్తుందేమోనని నిర్వాసితులు ఆశిస్తున్నారు. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు వాటి ఊసే ఎత్తుకోలేదు. పర్యటనలో డ్యామ్ నిర్మాణ పనులను ఆమూలాగ్రం పరిశీలించిన ఆయన ముంపు ప్రాంతాలను, పునరావాస కాలనీలను కూడా సందర్శిస్తే బాగుండేది. అక్కడి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటే వాటిని సత్వరం పరిష్కరించడానికి, అనేక అవకతవకలను, సర్వేలో జరిగిన పొరపాట్లను సరిదిద్దడానికి అవకాశం వుండేదని ప్రాజెక్టు బాధితుల భావన. వచ్చే సంవత్సరం జరిగే గోదావరి పుష్కరాల్లోగా అంటే మార్చి నెలకల్లా పోలవరం ప్రాజెక్టు జాతికి అంకితం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్వాసితులకు న్యాయం చేయడానికి కృషి చేయడం లేదు. తీయని మాటలు తప్ప చిత్తశుద్ధ ఇకానరావడం లేదు. జలయజ్ఞంలో పోలవరం ప్రాజెక్టు ప్రతిపాదించినపుడు ఒకటే దశ. కానీ రాష్ట్ర విభజన చట్టం దాన్ని జాతీయ ప్రాజెక్టుగా పేర్కొనడంతో నిర్మాణ బాధ్యత కేంద్రానిదయ్యింది. నరేంద్రమోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం మొదటంతా కేవలం ఇరిగేషన్ కాంపొనెంట్ మాత్రమే బాధ్యతని, అంటే డ్యాం, ప్రధాన కాలువల నిర్మాణమేనని బుకాయించి, పునరావాస పునర్నిర్మాణ విషయాన్ని దాటవేస్తూ వచ్చింది. ఆ తరువాత ప్రాజెక్టును రెండు దశలుగా మార్పించింది. డ్యాం 41.15 మీటర్ల ఎత్తు వరకు మొదటి దశగానూ, పూర్తి రిజర్వాయర్ మట్టం 45.72 మీటర్లు రెండోదశ అన్నారు. రాష్ట్రంలో అధికార పార్టీలు మారినా అప్పుడు, ఇప్పుడూ కేంద్రం కనుసన్నల్లో నడుచుకుంటున్నవే కనుక తలాడించాయి. అయితే, డ్యాం నిర్మాణం విషయంలో మాత్రం ఇది వర్తించదనీ, నిర్మాణం మొత్తం ఒకటిగానే పూర్తవుతుందని అప్పటి, ఇప్పటి ముఖ్యమంత్రులు చెబుతున్నారు. కాబట్టి



నిర్వాసితులను పొమ్మనకుండా పొగబెట్టిన చందంగా రిజర్వాయర్‌లో నీరు నింపి వెళ్లగొట్టడానికే ఈ కుట్ర. అందుకనే దశలవారీ కాకుండా పూర్తి ఎత్తు వరకూ ఆర్ ఆండ్ ఆర్ మొదట పూర్తి చేశాకనే ప్రాజెక్టు నిర్మాణం అని నిర్వాసితులు ఘోష పెడుతున్నారు. మొదటి దశకు సంబంధించిన 41.15 మీటర్ల పరిధిలోని నిర్వాసితులకు 2027 జనవరికల్లా పునరావాసం పూర్తి చేయనున్నట్లు బుధవారంనాడు ముఖ్యమంత్రి చెప్పారు. ఆ లెక్కలు చూసినా మొదటి దశకు సంబంధించిన ఆర్‌అండ్‌ఆర్ అమలు సైతం ఇంకా ఆమడదూరంలో వుందని తేటతెల్లమవుతోంది.డయాఫ్రం వాల్‌ను నాణ్యంగా నిర్మించనందున వరదలకు దెబ్బతిన్నది. విదేశీ నిపుణులు సైతం దీన్ని నిర్ధారించారు కానీ వారిచ్చిన నివేదికను బహిరంగపర్చలేదు. మరమ్మతులకు అదనంగా రూ.900 కోట్లు ఇచ్చారేతప్ప డయాఫ్రం వాల్ దెబ్బతినడానికి కారణమైన కాంట్రాక్టర్లపై ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. నిర్మాణంలో అవకతవకలను సరిచేయడానికి భవిష్యత్‌లో డ్యాం భద్రతకు అవసరమైన చర్యలను పారదర్శకంగా తీసుకోవాలి. కానీ డయాఫ్రం వాల్ దెబ్బతిన్నా కనిపెట్టలేక పోయారని, గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఆరేడు సంవత్సరాలు ఆలస్యం అవుతోందని సిఎం చంద్రబాబు చెప్పారే తప్ప అందుకు కారణమైన కాంట్రాక్టర్, ఆనాటి పనులు సర్టిఫైచేసిన ఉన్నతాధి కారులు, గత ప్రభుత్వంలో ఈ అంశాల్లో నిర్ణయాలు చేసినవారిపై ఎలాంటి చర్యలనూ వెల్లడించలేదు. ఇప్పటికైనా ముందు నిర్వాసితులను ఆదుకోవాలి. దుబారా హెలికాప్టర్ ఖర్చులు తగ్గించుకుని వారికి న్యాయం చేయాలి.

## కువైట్, యుఎఇ, నేపాల్‌పై పరాజయాలు

దినేష్ కార్తీక్ కెప్టెన్సీలో భారత క్రికెట్ జట్టు హాంకాంగ్ సిక్సెస్ టోర్నమెంట్‌లో నిరాశపరిచే ప్రదర్శన కనబరిచింది. ఇది ఆరుగురు ఆటగాళ్ల జట్లు పాల్గొన్న ప్రత్యేకమైన ఆరు ఓవర్ల టోర్నమెంట్. భారతదేశం ఫేవరెట్‌లలో ఒకటిగా పరిగణించబడింది, కానీ మైదానంలో ఏమి జరిగిందో నిజంగా దిగ్భ్రాంతికరమైనది. దినేష్ కార్తీక్, రాబిన్ ఉతప్ప, ప్రియాంక్ పంచల్, అభిమన్యు మిథున్, స్టూవర్ట్ బిన్నీ మరియు షాబాజ్ నదీమ్ వంటి ఆటగాళ్లు జట్టులో ఉన్నప్పటికీ, భారతదేశం మొదటి నాలుగు మ్యాచ్‌లలో పాకిస్తాన్‌ను మాత్రమే ఓడించగలిగింది. వర్షం 12 ఓవర్ల ఆటను పూర్తిగా ఆపివేసిన తర్వాత పాకిస్తాన్‌పై విజయం కేవలం 2 పరుగుల స్వల్ప తేడాతో వచ్చింది. ఆ తర్వాత కువైట్, యుఎఇ మరియు నేపాల్‌పై పరాజయాలు ఎదురయ్యాయి. కువైట్‌తో జరిగిన పూల్ సి మ్యాచ్‌లో 27 పరుగుల తేడాతో భారత్ జట్టు తొలి ఎదురుదెబ్బను చవిచూసింది. ముందుగా బౌలింగ్ ఎంచుకున్న భారత్, కువైట్ దూకుడు బ్యాటింగ్‌ను అదుపు చేయడంలో విఫలమైంది. యాసిన్ పటేల్ 14 బంతుల్లో అజేయంగా 58 పరుగులు చేశాడు, చివరి ఓవర్‌లో వరుసగా ఐదు సిక్సర్లు బాదాడు. ఈ విధ్వంసకర ఇన్నింగ్స్ కారణంగా, కువైట్ 6 ఓవర్లలో 5 వికెట్లకు 106 పరుగులు చేసింది. దీనికి సమాధానంగా, భారతదేశం త్వరగా కీలకమైన వికెట్లను కోల్పోయి 5.4 ఓవర్లలో కేవలం 79 పరుగులకే ఆలౌట్ అయింది. అభిమన్యు మిథున్ 9 బంతుల్లో 26 పరుగులతో టాప్ స్కోరర్. కువైట్‌పై ఓటమి పాలైన కొన్ని గంటల తర్వాత, భారతదేశం %ఖూాజు%పై 4 వికెట్ల తేడాతో ఓటమి పాలైంది. ముందుగా బ్యాటింగ్ చేసిన భారతదేశం అభిమన్యు మిథున్ (50) మరియు దినేష్ కార్తీక్ (42) అద్భుతమైన ఇన్నింగ్స్‌లకు 3 వికెట్ల నష్టానికి 107 పరుగులు చేసింది. %ఖూాజు% వారి విధ్వంసక బ్యాటింగ్‌తో ఈ మొత్తాన్ని అధిగమించింది. ఖలీద్ షా మరియు సాగిర్ ఖాన్ మొదటి రెండు ఓవర్లలో 42 పరుగులు చేశారు. యుఎఇ 5.5 ఓవర్లలో 111 పరుగులు చేసి, కేవలం రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి, భారత్‌కు వరుసగా రెండో ఓటమిని అందించింది.ఆ రోజు తమ చివరి మ్యాచ్‌లో నేపాల్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ కష్టాలు కొనసాగాయి. భారత బౌలర్లను అలసిపోయిన నేపాల్, వికెట్ కోల్పోకుండా ఆరు ఓవర్లలో 137 పరుగులు చేసింది. ఇది టోర్నమెంట్‌లో అత్యధిక జట్టు స్కోరు. ఒత్తిడిలో భారత బ్యాటింగ్ కుప్పకూలి, 45 పరుగులకే ఆలౌట్ అయి, 92 పరుగుల తేడాతో దారుణమైన ఓటమిని చవిచూసింది.

## కేకేఆర్ నుండి బడా ప్లేయర్లు అవుట్..

గత ఐపీఎల్ సీజన్ కోల్‌కతా నైట్ రైడర్స్‌కు నిరాశపరిచింది. అజింక్య రహానే నాయకత్వంలోని ఈ జట్టు పాయింట్ల పట్టికలో ఎనిమిదో స్థానంలో నిలిచింది. మూడుసార్లు ఐపీఎల్ ఛాంపియన్‌గా నిలిచిన ఈ జట్టు 2024లో తమ ప్రదర్శనకు దగ్గరగా కూడా రాలేదు, శ్రేయాస్ అయ్యర్ వారిని మూడో టైటిల్‌కు నడిపించాడు. అయితే, ఈ సీజన్‌లో ఫ్రాంచైజీకి కొన్ని ఆశాజనకమైన సంకేతాలు కనిపిస్తున్నాయి, ముఖ్యంగా యువ ఆటగాళ్ల నుండి. ఐపీఎల్ 2026 వేలానికి ముందు, జట్లు నవంబర్ 15 గడువులోగా తమ ఆటగాళ్ల రిటెన్షన్‌లను ఖరారు చేసుకోవాలి. వేలం డిసెంబర్‌లో జరుగుతుంది. కానీ వేదిక ఇంకా నిర్ణయించబడలేదు. ఐపీఎల్ వేలానికి ముందు, కెకెఆర్ నిలుపుకోగల ఐదుగురు యువ ఆటగాళ్లను పరిశీలిద్దాం. 23 ఏళ్ల ఫాస్ట్ బౌలర్ హర్షిత్ రాణా ఐపీఎల్ 2024లో తన అద్భుతమైన సీజన్ నుండి వేగంగా పుంజుకున్నాడు. అప్పటి నుండి ఢిల్లీ ఫాస్ట్ బౌలర్ భారతదేశానికి అన్ని ఫార్మాట్లలో ప్రాతినిధ్యం




వహించాడు మరియు తన మాజీ కెకెఆర్ కోచ్, ప్రస్తుత భారత జట్టు ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ నమ్మకాన్ని సంపాదించాడు. 2025 ఐపీఎల్‌లో 13 మ్యాచ్‌ల్లో 29.86 సగటుతో అతను 15 వికెట్లు పడగొట్టాడు, అయితే 2024లో అతని ప్రదర్శన చాలా మెరుగ్గా ఉంది. 2026 ఐపీఎల్‌కు ముందు కెకెఆర్ రాణాను నిలుపుకోవచ్చు.కుడిచేతి వాటం ఫాస్ట్ బౌలర్ వైభవ్ అరోరా ఐపీఎల్ 2025లో కెకెఆర్‌లో అగ్రగామి వికెట్ టేకర్‌గా తనను తాను స్థిరపరచుకున్నాడు. హర్షిత్ రాణా మాదిరిగానే, అతను 2024లో కూడా అద్భుతమైన సీజన్‌ను సాధించాడు మరియు మెగా వేలంలో ?1.80 కోట్లకు తిరిగి కొనుగోలు చేయబడ్డాడు. అరోరా 12 మ్యాచ్‌ల్లో 17 వికెట్లు పడగొట్టి కెకెఆర్ జట్టులో అంతర్భాగంగా స్థిరపడ్డాడు. ఇప్పటివరకు 40 %ఖూా% మ్యాచ్‌ల్లో అతను 36 వికెట్లు పడగొట్టాడు. రింకు సింగ్‌ను ?13 కోట్లకు అట్టిపెట్టుకుంది. గత సీజన్‌లో ఫినిషర్‌గా రింకు సింగ్ పేలవంగా ఆడాడు. 2023లో 474 పరుగుల సీజన్‌తో తనను తాను స్థిరపరచుకున్న తర్వాత, ఉత్తరప్రదేశ్ బ్యాట్స్‌మన్ నిలకడగా పేలవంగా ఆడాడు. 2025లో, అతను 13 మ్యాచ్‌ల్లో 29.42 సగటుతో 206 పరుగులు మాత్రమే చేయగలిగాడు. అయితే, రింకు సింగ్‌ను వదులుకునే మూడ్‌లో లేదు. వారు అతన్ని భవిష్యత్ ఫినిషర్‌గా చూస్తారు.
21 ఏళ్ల అంగ్‌క్రిష్ రఘువంశీ 2025 సీజన్‌లో అద్భుతమైన ప్రదర్శన ఇచ్చాడు, 12 మ్యాచ్‌ల్లో 33.33 సగటుతో 300 పరుగులు చేశాడు. అతను అత్యంత నమ్మకమైన బ్యాట్స్‌మెన్‌లలో ఒకడు మరియు తన విలువను పదే పదే నిరూపించుకున్నాడు. ఈ ముంబై బ్యాట్స్‌మన్ ఇప్పటివరకు లీగ్‌లో కేవలం రెండు హాఫ్ సెంచరీలు మాత్రమే చేశాడు. అతను జట్టు కీలక బ్యాట్స్‌మెన్‌లలో ఒకరిగా స్థిరపడ్డాడు మరియు అతను ఉండటం దాదాపు ఖాయం.

## ఈ ఒక్క మ్యాచ్‌లో రెండు సెంచరీలు

### ధ్రువ్ జురెల్ సంచలన ఇన్నింగ్స్


### సౌతాఫ్రికా ముందు భారీ టార్గెట్

భారత్ ఏ, సౌతాఫ్రికా ఏ జట్ల మధ్య బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో జరుగుతున్న రెండో అనధికారిక టెస్ట్ మ్యాచ్‌లో యువ వికెట్ కీపర్-బ్యాట్స్‌మెన్ ధ్రువ్ జురెల్ సంచలనం సృష్టించాడు. ఈ ఒక్క మ్యాచ్‌లోనే అతను ఏకంగా రెండు సెంచరీలు చేసి, టీమిండియా మేనేజ్‌మెంట్ దృష్టిని ఆకర్షించాడు. జట్టు కష్టాల్లో ఉన్న ప్రతిసారీ అద్భుత ప్రదర్శన చేసిన ధ్రువ్ జురెల్, రాబోయే సౌతాఫ్రికా టెస్ట్ సిరీస్‌కు సెలక్ట్ చేసే విషయంలో తన వాదనను బలంగా వినిపించడమే కాక టీమ్‌లోని కొన్ని స్థానాలకు పెద్ద ముప్పుగా మారాడు. భారత ఏ జట్టు వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ ధ్రువ్ జురెల్.. సౌతాఫ్రికా ఏ జట్టుతో జరుగుతున్న రెండో అనధికారిక టెస్ట్ మ్యాచ్‌లో అద్భుతంగా రాణించాడు. జట్టు 126 పరుగులకే 7 వికెట్లు కోల్పోయి కష్టాల్లో ఉన్న సమయంలో ధ్రువ్ జురెల్ 175 బంతులు ఎదుర్కొని నాటౌట్‌గా 132 పరుగులు చేశాడు. ఈ ఇన్నింగ్స్ కారణంగానే భారత్ ఏ జట్టు 255 పరుగుల గౌరవప్రదమైన స్కోరును చేరుకోగలిగింది. తొలి ఇన్నింగ్స్‌లో ఫామ్‌ను కొనసాగిస్తూ రెండో ఇన్నింగ్స్‌లో కూడా జురెల్ సెంచరీ నమోదు చేశాడు. ఈసారి కూడా భారత్ 104 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి, రిషబ్ పంత్ గాయం కారణంగా రిటైర్డ్ హర్ట్ అయిన తర్వాత ధ్రువ్ జురెల్ క్రీజులోకి వచ్చాడు. ఈ ఇన్నింగ్స్‌లో అతను 159 బంతులను ఎదుర్కొని 12 ఫోర్ల సాయంతో సెంచరీని పూర్తి చేశాడు. ఈ క్రమంలో హర్ష్ దూబేతో కలిసి ఆరో వికెట్‌కు 184 పరుగుల భారీ భాగస్వామ్యం నెలకొల్పి, భారత్ స్కోరును 300 మార్కు దాటించాడు. సౌతాఫ్రికా టెస్ట్ సిరీస్‌కు ఎంపిక కావడానికి ముందు ధ్రువ్ జురెల్ ఆడిన ఈ రెండు కీలకమైన ఇన్నింగ్స్‌లు, జట్టులో అతని స్థానం గురించి చర్చకు దారితీశాయి. టెస్ట్ సిరీస్‌కు వికెట్ కీపర్‌గా రిషబ్ పంత్ మొదటి ప్రాధాన్యతగా ఉండడం దాదాపు ఖాయం. కానీ, అతని తాజా గాయం సమస్యలను సృష్టించే అవకాశం ఉంది.

## కోచ్, కెప్టెన్ వల్లే నేను చెలరేగుతున్నాను

### ధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మ

టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌కు విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మ ధన్యవాదాలు తెలిపాడు. వారి సహకారంతోనే తాను దూకుడుగా ఆడగలుగుతున్నానని చెప్పాడు. ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా బ్రిస్బేన్‌లోని గబ్బా మైదానం వేదికగా శనివారం జరిగిన ఆఖరి మ్యాచ్ వర్షం కారణంగా రద్దయ్యింది. దాంతో ఈ సిరీస్‌ను టీమిండియా 2-1తో కైవసం చేసుకుంది. ఈ సిరీస్‌లో అద్భుతంగా రాణించిన అభిషేక్




శర్మ(163) ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచాడు.ఈ సందర్భంగా మాట్లాడిన అభిషేక్ శర్మ తన ప్రదర్శనపై సంతోషం వ్యక్తం చేశాడు. 'నేను ఈ సిరీస్ కోసం ఎదురు చూశాను. ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్తున్నామని తెలిసినప్పుడే నేను చాలా ఉత్సాహానికి గురయ్యాను. ఆస్ట్రేలియా పిచ్‌లు బ్యాటింగ్‌కు చాలా అనుకూలంగా ఉంటాయని తెలుసు. ఈ సిరీస్ మధ్యలో కూడా నాకు ఇదే అభిప్రాయం కలిగింది. మేం ఇంకా భారీ లక్ష్యాలను నమోదు చేయాగలమనిపించింది. హాజెల్ వుడ్ వంటి బౌలర్ ఉండటం ఏ జట్టుకైనా ప్రయోజనకరమే. అతను అద్భుతంగా బౌలింగ్ చేశాడు. అతనితో పోరును నేను ఆస్వాదించాను. గతంలోనే బ్యాటర్లు, బౌలర్ల మధ్య పోరును ఆస్వాదిస్తానని చెప్పాను.హాజెల్ వుడ్ వరల్డ్ క్లాస్ బౌలర్. మంచి క్రికెట్ ఆడాలన్నా.. భవిష్యత్తులో మెరుగ్గా రాణించాలన్నా వరల్డ్ క్లాస్ బౌలర్లను ఎదుర్కోవాలి. జట్టు కోసం బాగా ఆడాలంటే ఈ రకమైన బౌలర్లను ఎదుర్కోవాలి. మా కెప్టెన్, కోచ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు. నచ్చినట్లు ఆడమనే స్వేచ్ఛ వారు నాకు ఇచ్చారు. ఒక బ్యాటర్‌గా 20, 30 పరుగులే చేయడం సరికాదు. కానీ, జట్టుకు మూమెంటమ్ సెట్ చేయాలనే బాధ్యతను వారు నాకు ఇచ్చారు. అందుకోసం నేను నెట్స్‌లో, ఆఫ్ సీజన్‌లో బాగా ప్రాక్టీస్ చేశాను.వచ్చే ఏడాది టీ20 ప్రపంచకప్ జరగనుంది. అతిపెద్ద క్రికెట్ టోర్నీ. ప్రపంచకప్ ఆడటం నా కల. చిన్నప్పటి నుంచి ఈ టోర్నీ గురించే కలలు కన్నాను. నా దేశానికి ప్రపంచకప్ అందివ్వాలనుకున్నాను. ఆ టోర్నీకి నేను సిద్దంగా ఉండేలా చూసుకుంటాను.'అని అభిషేక్ శర్మ చెప్పుకొచ్చాడు. ఈ సిరీస్‌లో అభిషేక్ శర్మ 16, 68, 25, 28, 23 నాటౌట్ వరుసగా రాణించాడు.

## త్యాగాలు చేసిన వారికే గౌరవం..

### భారత మహిళల జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్

నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియంలో భారత మహిళల జట్టు చరిత్ర సృష్టించింది. మహిళల వన్డే ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్‌లో సౌతాఫ్రికాను ఓడించి టీమిండియా తొలిసారిగా ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచింది. ఈ చారిత్రక విజయాన్ని సాధించిన తర్వాత, జట్టు సభ్యులు దిగ్గజ మాజీ క్రికెటర్లు మిథాలీ రాజ్, ఝులన్ గోస్వామిలకు ట్రోఫీని అందించి అద్భుతంగా వేడుక చేసుకున్నారు. ఈ భావోద్వేగ ఘట్టంపై భారత మహిళల జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ మొదటిసారిగా స్పందించారు. నవంబర్ 2 న డీవై పాటిల్ స్టేడియంలో ఫైనల్ మ్యాచ్ ముగియగానే, దీప్తి శర్మ బౌలింగ్‌లో నాడిన్ డి క్లెర్క్ క్యాచ్‌ను హర్మన్‌ప్రీత్ కౌర్ అందుకోగానే, భారత మహిళల జట్టు చారిత్రక విజయం నమోదు చేసింది. భారత్ తొలిసారిగా ప్రపంచకప్‌ను గెలుచుకోవడంతో స్టేడియం మొత్తం అభిమానుల జయధ్వానాలతో దద్దరిల్లిపోయింది. ట్రోఫీని అందుకున్న వెంటనే, హర్మన్‌ప్రీత్ నేతృత్వంలోని జట్టు తమ విజయాన్ని వారికి ముందు వచ్చిన, భారత మహిళా క్రికెట్ కోసం ఎంతో కృషి చేసిన మిథాలీ రాజ్, ఝులన్ గోస్వామి, అంజుమ్ చోప్రా వంటి మాజీ ఆటగాళ్లకు అంకితం చేసింది. ఈ గౌరవ సన్మానం గురించి హర్మన్‌ప్రీత్ కౌర్ మొదటిసారిగా ఐసీసీ రివ్యూ ప్లాట్‌ఫామ్‌పై స్పందించారు. ఈ చర్య వెనుక గల ఉద్దేశాన్ని




ఆమె వివరించారు. "గతంలో కష్టపడి, పోరాడిన వారందరినీ మేము కేవలం గౌరవించాలని అనుకున్నాము. అనేక కష్టాలను ఎదుర్కొని, మహిళల క్రికెట్‌ను ఈ స్థాయికి తీసుకురావడంలో కృషి చేసిన వారిని మేము గుర్తించాలనుకున్నాము." అని హర్మన్‌ప్రీత్ తెలిపారు. అంతకుముందు ప్రపంచకప్‌లో ఓడిపోయినప్పుడు తాము చాలా బాధపడ్డామని, ముఖ్యంగా అది ఝులన్ దీ, మిథాలీ దీలకు చివరి ప్రపంచకప్ కావడంతో వారి కోసం గెలవలేకపోయామని తానూ, స్మృతి మంధాన కూర్చుని చర్చించుకున్నట్లు ఆమె గుర్తు చేసుకున్నారు. భవిష్యత్తులో ప్రపంచకప్ గెలిస్తే, ఆ క్షణాన్ని మాజీ ఆటగాళ్లతో పంచుకోవాలని అప్పుడే నిర్ణయించుకున్నట్లు హర్మన్‌ప్రీత్ కౌర్ వెల్లడించారు. "మేము భవిష్యత్తులో గెలిస్తే, వారు తప్పనిసరిగా స్టేడియంలో ఉండేలా చూసుకోవాలని నిర్ణయించుకున్నాము. వారి ముందు ఆ ట్రోఫీ క్షణాన్ని మేము బంధించాలని నిజంగా కోరుకున్నాము. అది మాకు చాలా చాలా ప్రత్యేకమైన క్షణం" అని హర్మన్‌ప్రీత్ చెప్పారు. ఆ సమయంలో అక్కడ మిథాలీ, ఝులన్ సహా అందరూ ఉండటం తమకు చాలా సంతోషాన్ని ఇచ్చిందని, వారి లేకుండా ఈ విజయ క్షణాన్ని తాము అస్సలు ఊహించుకోలేదని హర్మన్‌ప్రీత్ కౌర్ ఎమోషనల్‌గా వ్యాఖ్యానించారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలి

## - జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పిన్నింటి రఘునాథ్ రెడ్డి



**మందమర్రి/ చెన్నూరు జనవరి 10 అక్షర కలం ప్రతినిధి:-**

మందమర్రి బి- 1 క్యాంప్ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పిన్నింటి రఘునాథ్ రెడ్డి శనివారం ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పిన్నింటి రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలిని, వీబీ జీ రామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని, ప్రజలకు ఉపాధి హక్కు, గ్రామ పంచాయతీలకు పాలనా హక్కులు తిరిగి కల్పించాలని, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజల ఉపాధి హక్కును కాలరాస్తూ, గ్రామ పంచాయతీలకు రాజ్యాంగబద్ధంగా లభించిన అధికారాలను నిర్వీర్యం చేసింది. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజీఎన్‌రేగా) స్థానంలో తీసుకొచ్చిన వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ) చట్టం (వీబీ జీ రామ్ జీ) గ్రామీణ ప్రజల జీవనోపాధిపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతోందని, ఈ చట్టం ద్వారా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రమాదకరమైన విధాన మార్పులను పూర్తిగా తిరస్కరిస్తున్నామన్నారు. వీబీ జీ రామ్ జీ చట్టం తీసుకొచ్చి ఉపాధి హక్కు పథకం వలన గతంలో ప్రజలు సంవత్సరానికి 100 రోజుల పని హక్కు ఉండేది. ఇప్పుడు వీబీ జీ రామ్ జీ చట్టం వల్ల కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేసి బడ్జెట్ కేటాయిస్తేనే ప్రజలకు పని లభిస్తుంది. గతంలో ఏ గ్రామీణ ప్రాంతంలోనైనా పని కోరే వీలుండేది. ఇప్పుడు వీబీ జీ రామ్ జీ చట్టం కింద కేంద్రం ఎంపిక చేసిన పంచాయతీల్లో మాత్రమే పని చేయాల్సి ఉంటుంది. గతంలో ఏడాది పొడవునా ఉపాధి కల్పించేవారు. ఇప్పుడు వ్యవసాయ సీజన్లో 60 రోజుల పనులపై నిషేధం విధించారు. దీని వల్ల కూలీలకు పని అవకాశాలు తగ్గి తక్కువ వేతనాలకు పని చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ద్రవ్యోల్బణానికి వేతనాలను అనుసంధానం చేయడం తో పని చేసిన వాటికి వేతనాలపై హామీ లేని పరిస్థితి ఇప్పుడు ఏర్పడింది. గతంలో ఎలాంటి నిబంధనలు లేకుండా వేతనాలు, పెంపు ముందస్తు గానే ప్రకటించి నట్టు అందుబాటులో ఉండేవి. ఇప్పుడు కొత్త చట్టంతో పంచాయతీలకు నిర్ధారిత హామీలు లేవు. కేంద్రం నిర్ణయించిన మేరకే వేతనాలు ఉంటాయన్నారు.

## ఘనంగా ప్రారంభమైన జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు



**ఆత్మకూర్ (ఎం) అక్షరకలం**

గ్రామీణ క్రీడాకారులు రాష్ట్ర జాతీయస్థాయిలో రాణించాలని యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి అధ్యక్షుడు ఉట్కూరు అశోక్ గౌడ్ అన్నారు. ఆత్మకూరు మండలంలోని పుల్లాయిగూడెం గ్రామంలో తడిసిన విమలమ్మ ఫౌండేషన్ చైర్మన్ బిజెపి జిల్లా కార్యదర్శి తడిసిన మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలను గ్రామ సర్పంచ్ రామలింగయ్య తో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయన్నారు. గ్రామీణ యువత చదువుతోపాటు క్రీడలలో రాణించాలని ఆకాంక్షించారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. అనంతరం క్రీడాకారుల పరిచయం చేసుకుని, కాసేపు బ్యాటింగ్ చేసి నిర్వాహకులను ఉత్సాహ పరిచారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి కాశీనాథ్, మత్స్యగిరి, జిల్లా నాయకులు బొట్టు అబ్బయ్య, ఇంద్రారెడ్డి, సత్యనారాయణ, పాండు రంగారెడ్డి, భువనగిరి పార్లమెంట్ సోషల్ మీడియా కో కన్వీనర్ ఉదయ్ కుమార్, ఉప సర్పంచ్ తండ రమేష్, మండల నాయకులు బండి ఉప్పలయ్య, కోల సోమేష్, పొడుగు వెంకటేష్, మణికాంత్ టోర్నీ నిర్వాహకులు సుభాష్ రెడ్డి, మహేష్, పద్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల ఆర్థిక సమస్యలను పరిష్కరించాలి

**తపస్ జిల్లా అధ్యక్షులు బుగ్గని రవి కుమార్**



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జనవరి 10:**

ఉపాధ్యాయుల ఆర్థిక సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ప్రాంతీయ ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు బుగ్గని రవి కుమార్ డిమాండ్ చేశారు. శనివారం తపస్ జిల్లా కార్యవర్గ సమావేశాన్ని జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బుగ్గని రవి కుమార్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చినట్లు ప్రతినెల 700 కోట్లు విడుదల చేసి ఉపాధ్యాయుల ఆర్థిక సమస్యలను పరిష్కరించాలని, ఉద్యోగులకు బాకీ ఉన్న ఐదు డిఏలు వెంటనే విడుదల చేయాలని, పిఆర్సిటి కమిటీ నివేదిక తెప్పించుకొని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు సంబంధించిన అన్ని పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులకు రావాల్సిన నిధులను విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, జిల్లా కార్యవర్గ సభ్యులు నీలేష్ కుమార్, సమ్మయ్య, మోకెనపల్లి శ్రీనివాస్, పొద్దుటూరు శ్రీనివాస్, సరిగంటి అనిల్ కుమార్, తుల మధుకర్, లక్ష్మీనారాయణ లు పాల్గొన్నారు.

## సర్పంచ్‌లు ఎవ్వరు ఆధైర్యపడొద్దు...

**గ్రామల అభివృద్ధికి 10 కోట్ల నిధులు మంజూరు**

**మీడియా సమావేశంలో ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ స్పష్టం.**



**అక్షర కలం షాద్నగర్**

రంగారెడ్డి జిల్లా షాద్నగర్ : సర్పంచ్ ఎన్నికలు పూర్తయిన నెల రోజుల్లోనే గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం రూ.10 కోట్ల నిధులు మంజూరు చేయడం పల్లెల్లో పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చిందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నూతన సర్పంచులను ప్రోత్సహించే ఉద్దేశంతో తొలి విడతగా ఈ నిధులను విడుదల చేసినట్లు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని, పార్టీలకు అతీతంగా ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాలు మెరుగుపర్చడమే తమ ధ్యేయమని స్పష్టం చేశారు. త్వరలో అన్ని పంచాయతీలకూ నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. సంక్రాంతి పండుగకు ముందే నిధులు విడుదల కావడం గ్రామాల్లో హర్షాతిరేకాలను తెచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పిందే చేస్తుందని, చేసేదే చెప్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ నిధులతో ఫరూక్‌నగర్, కొత్తూరు, కొందుర్గు, జిల్లేడు చౌదరిగుడా, కేశంపేట, నందిగామ మండలాల్లో అత్యవసర అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, కృష్ణారెడ్డి, కొంకళ్ళ చెన్నయ్య, చెంది తిరుపతిరెడ్డి, అగునూరు బస్వం, కేకే కృష్ణ, పురుషోత్తం రెడ్డి, రాజు, ముబారక్, ఖదీర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల సంక్షేమం కోసం కృషి చేయాలి

**మచ్చ ఉపేందర్ గౌడ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు**

**సామాజిక కార్యకర్త కొడాలి వెంకటేష్**

**యాదాద్రి భువనగిరి అక్షర కలం**



సమాజంలోని వికలాంగులు, వృద్ధులు, పిల్లల హక్కుల కోసం ఉపేందర్ గౌడ్ నిరంతరం కృషి చేయాలని సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ కోరారు. శనివారం వికలాంగులు హక్కుల పరిరక్షణ కమిటీ సభ్యులు మచ్చ ఉపేందర్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా ఆయనను శాలువాలతో ఘనంగా సన్మానించారు. మొదట భువనగిరి లోని పూలే చౌరస్తా లో గల మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మచ్చ ఉపేందర్ గౌడ్ తో కేక్ కట్ చేయించి, పంచి పెట్టారు. ఈ పుట్టినరోజు వేడుకల కార్యక్రమంలో వికలాంగులు హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు జాగిల్లపురం అయిలయ్య, నాయకులు కూనూరు బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ని కలిసిన జన సమితి నేతలు:



**హైదరాబాద్: జనవరి 10, ( అక్షర కలం న్యూస్):**

షేక్పేట్ నాలా ప్రాంతంలో ఉన్న స్థానిక సమస్యలను పరిష్కరించాలని స్థానిక జూబ్లీహిల్స్ శాసనసభ్యులు నవీన్ యాదవ్ ని కలిసి వినతి పత్రం సమర్పించారు. తెలంగాణ జన సమితి జూబ్లీహిల్స్ ఇంచార్జ్ హనుమంతు గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక బస్తీవాసులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. స్థానికంగా ఉన్న బస్తీ వాసులకు ఇక్కడే ఇంటి నిర్మాణం చేపట్టి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అర్హులైన బస్తీ వాసులకు రేషన్ కార్డులను, పెన్షన్లను మంజూరు చేయాలని కోరారు. నాలాలో పేరుకుపోయిన చెత్తను తొలగించాలని వారు నవీన్ యాదవ్ ను కోరారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే వెంటనే అధికారులను ఆదేశించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

## లింగారెడ్డి గూడాలో క్రీడా సంబరం..

**ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంటును ప్రారంభించిన మాజీ ఎంపీపీ చల్లా వెంకటేశ్వర్ రెడ్డి**

**ఫరూక్ నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా శ్రీకాంత్ రెడ్డి లింగారెడ్డి గూడా గ్రామ సర్పంచ్ ఎం సి ప్రవీణ్ కుమార్ ఉప సర్పంచ్ అశోక్**

**యువతకు క్రీడలే భవిష్యత్తు మాజీ ఎంపీపీ చల్లా వెంకటేశ్వర్ రెడ్డి..**

**అక్షరకలం షాద్నగర్**

రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండలం: లింగారెడ్డి గూడా గ్రామం క్రీడా ఉత్సాహంతో మార్మోగింది. గ్రామ యువత ప్రతిభను వెలికి తీసే లక్ష్యంతో నిర్వహిస్తున్న లింగారెడ్డి గూడా ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ను మాజీ ఎంపీపీ చల్ల వెంకటేశ్వర్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ ఫరూఖ్ నగర్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, గ్రామ సర్పంచ్ ప్రవీణ్ కుమార్ (యం. సి రాజు), డిప్యూటీ సర్పంచ్ ఎర్రోళ్ల అశోక్ కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ టోర్నమెంట్ నిర్వాహకులకు క్రికెట్ కిట్‌ను అందజేశారు. మాజీ ఎంపీపీ చల్లా వెంకటేశ్వర్ రెడ్డిమాట్లాడుతూ, క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని ఆయన అన్నారు. ఫరూఖ్ నగర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల కోసం పనిచేసే కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ యువత, క్రీడలు, విద్యకు ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలకు అవసరమైన వసతులు కల్పించడమే లక్ష్యంగా పార్టీ పనిచేస్తోందన్నారు. క్రీడల ద్వారా యువతను నశన మార్గాల నుంచి దూరం చేసి, ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించడమే కాంగ్రెస్ పార్టీ ఆశయమని తెలిపారు. లింగారెడ్డిగూడ గ్రామ సర్పంచ్ ప్రవీణ్ కుమార్ ( ఎం సి రాజు) మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధిలో క్రీడలకు ప్రత్యేక స్థానం ఉంటుందని అన్నారు. లింగారెడ్డి గూడా గ్రామాన్ని కేవలం మౌలిక వసతులకే పరిమితం కాకుండా, యువతకు క్రీడల ద్వారా అవకాశాలు కల్పించే గ్రామంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని తెలిపారు. గ్రామంలో క్రీడా వాతావరణం పెంపొందించేందుకు అన్ని విధాలా సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. లింగారెడ్డి గూడా గ్రామ డిప్యూటీ సర్పంచ్ ఎర్రోళ్ల అశోక్ మాట్లాడుతూ, గ్రామ యువతను సరైన దిశలో నడిపించడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. క్రీడల ద్వారా యువతలో క్రమశిక్షణ, ఐక్యత, పోటీ తత్వం పెరుగుతాయని తెలిపారు. లింగారెడ్డి గూడా గ్రామంలో యువతకు అవసరమైన క్రీడా వసతులు కల్పించేందుకు గ్రామ పంచాయతీ కట్టుబడి ఉందని స్పష్టంచేశారు. అన్నారు .గ్రావ ుంలోని యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించేందుకు ఉత్సాహం చూపించారు. క్రీడా వాతావరణం గ్రామమంతా సందడిగా మారగా, ప్రేక్షకులు ఆటగాళ్లను ఉత్సాహపరిచారు. ఈ టోర్నమెంట్ లింగారెడ్డి గూడా గ్రామానికి గర్వకారణంగా నిలుస్తుందని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మల్లేష్ యాదవ్, గ్రామ పెద్దలు, కందూరి అంజయ్య గౌడ్, పంతులు లక్ష్మయ్య, రంగంపల్లి రమేష్ గౌడ్, లక్ష్మీ కాంత్ రెడ్డి, భూపతి రెడ్డి, భాస్కర్ రెడ్డి, బాల్నగర్ యాదయ్య, గంటెల శంకరయ్య, హరికృష్ణ యాదవ్, మంగలి మల్లేష్, సాదక్ పాషా, నరేందర్ రెడ్డి, సామల వెంకటయ్య, ఖదీర్, రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, క్రీడాభిమానులు, యువత భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకీ సేవ

### దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో శివ స్వాములకు, భక్తులకు అన్నదానం

**అక్షర కలం షాద్నగర్**

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్: మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ, జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో, భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీ రామ నామస్మరణతో మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, రాఘవేంద్రాచార్య, అర్చకులు కృష్ణ, ప్రమోద్, సునీల్ పంతులు ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. షాద్నగర్ ఎస్సై రామచందర్ ఈ పల్లకి సేవలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో శివస్వాములకు, భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పులిమామిడి శ్రీశైలం గౌడ్, ఎంసాని నర్సింలు, జి.వసంతరావు, అన్నారం రఘు గౌడ్, గడ్డమీద రమేష్, శంకర్ గౌడ్, యాదగిరి, రఘునందన్ రెడ్డి, క్యాసెట్ శ్రీనివాస్, సుప్ప నర్సింలు, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, శంకరయ్య, వీఆర్వో బచ్చన్న, సుప్ప కృష్ణయ్య, పి.ప్రవీణ్ గౌడ్, పద్మా వెంకటేష్, జగన్, గోరియా నాయక్, కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్, రమేష్, రవి, హనుమంత్ రెడ్డి, రవీందర్, నరసింహులు, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం మహిళలు తదితరులు పాల్గొన్నారు.





## కోమటిరెడ్డి పై వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీసేలా తప్పుడు వార్తలు ప్రచారం చేయడం తగదు

**అక్షర కలం నల్లగొండ**

నల్లగొండ కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంత్రిపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తూ మహిళ అధికారులను వేధిస్తున్నారు అంటూ వైరల్ అవుతున్న ఆరోపణలు ఒకటి రెండు టీవీ ఛానల్ లో వచ్చిన వార్తలు అసత్యమైన ప్రచారాలని ఆ టీవీ ఛానల్ పై హైకోర్టులో కేసు వేస్తున్నట్టు నిప్పులాంటి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పై దుష్ప్రచారాలు మానుకోవాలని నల్గొండ రమేష్ నేత తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కన్వీనర్ మరియు ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ ఓ బి సి నేత ఆరోపించారు.



# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి...

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

**డిప్యూటీ సీఎంను కలిసిన జిల్లా రవాణాశాఖ అధికారి ధర్మపురి జగదీష్**



**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**



రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. శనివారం ఖమ్మం జిల్లా రవాణా శాఖ అధికారి ధర్మపురి జగదీష్ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ జాతీయ రహదారి భద్రత మహోత్సవాలు పై అవగాహన కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఏ నెంబర్ గజ్జెల్లి వెంకన్న, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ లు దినేష్, స్పాట్కస్ తదితరులు ఉన్నారు.

# హైదరాబాద్ బి ఆర్ ఎస్ సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్.

**అక్షర కలం / ఇల్లెందు.**



భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో శనివారం హైదరాబాదులో జరిగిన మున్సిపల్ ఎన్నికల సమీక్షా సమావేశంలో ఇల్లందు మాజీ ఎమ్మెల్యే భానోత్ హరిప్రియ నాయక్ పాల్గొన్నారు. మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో హైదరాబాదు లో భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఉమ్మడి ఖమ్మం జిల్లా ముఖ్య నేతలతో త్వరలో జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికలలో గులాబీ పార్టీ గెలుపే లక్ష్యంగా నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఢ ఇంచార్జ్ బానోత్ హరిప్రియ నాయక్ పాల్గొనడం జరిగింది.

# క్యాలెండర్ ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



**ఆత్మకూర్( ఎం) అక్షర కలం**

ఆత్మకూర్ ( ఎం) మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య నూతన సంవత్సర క్యాలెండర్ ను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి,పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు గౌడ్, తాజా మాజీ జెడ్పిటిసి కొడిత్యాల నరేందర్ గుప్తా, బీర్ల ఫౌండేషన్ కో ఆర్డినేటర్ బత్తిని ఉప్పలయ్య గౌడ్, సర్పంచులు సోలిపురం ఎల్లా రెడ్డి,పన్నాల సత్తి రెడ్డి, చిన్నం బీరప్ప, ఇంద్రాల అంజయ్య, మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి:

**టీజేఎస్ ముథోల్ నియోజకవర్గ ఇన్చార్జి సర్దార్ వినోద్ కుమార్:**

**హైదరాబాద్: జనవరి 10, ( అక్షర కలం స్పోర్ట్స్ న్యూస్):**

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని తెలంగాణ జన సమితి పార్టీ నాయకుడు, ముథోల్ నియోజకవర్గ ఇన్చార్జ్ సర్దార్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. శనివారం ముథోల్ మండలంలోని రువ్వి గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా టోర్నమెంటు లో పాల్గొన్న ఇరువర్గాల క్రీడాకారులను కరచాలనం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్దార్ వినోద్ కుమార్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడల అభివృద్ధి కోసం పెద్ద పీట వేసిందన్నారు. మత్తు పదార్థాలకు భానిస కాకూండా క్రీడా మైదానాల వైపు యువత ద్రుష్టిని మల్లీంచడానికి రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి క్రీడాపాలసి తీసుకొచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంకా గన్నోర, బ్రాహ్మణ గావ్ సర్పంచులు అప్పల రాజు, మల్కనోల్ల మహేందర్ రెడ్డి, సర్పంచ్ నక్క మల్లేశ్, ఉప సర్పంచ్ సర్దార్ కునాల్,వార్డు సభ్యులు రాథోడ్ భీమ్ రావు, సర్దోల్ల దిగంభర్, గ్రామ పెద్దలు మద్యల బోజన్న, సత్యనారాయణ, సర్దోల్ల దేవదాస్ ,పెద్దకాపు దేవన్న, నక్క హనుమాన్లు,సర్దోల్ల తిరుపతి, జంగం మల్లేశ్, క్రీడాకారులు, యువ క్రీడాకారులు పాల్గొన్నారు.



# ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తున్న ప్రజా ప్రభుత్వం...

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**అర్హులైన పేదలకు రాజకీయాలకతీతంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు**

**ఏదులాపురం మున్సిపాలిటీనీ సంవత్సర కాలంలో మోడల్ గా తీర్చిదిద్దుతాం**

**ఏప్రిల్ నుంచి మరో విడత ఇందిరమ్మ ఇండ్లు మంజూరు**

**ఏదులాపురం మున్సిపాలిటీలో పర్యటించి పలు సీసీ రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు, కమ్యూనిటీ హాల్ ఆధునీకరణ, బస్ షెల్టర్, జంక్షన్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి**

**అక్షర కలం/ ఖమ్మం/ఏదులాపురం:**





పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తున్న ప్రజా ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని

రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.మంత్రివర్యులు, శనివారం ఏదులాపురం మున్సిపాలిటీలో పర్యటించి బారుగూడెంలో 24 లక్షల 27 వేల రూపాయలతో, గొల్లగూడెంలో 37 లక్షల 20 వేల రూపాయలతో, నాయుడు పేటలో 44 లక్షల 50 వేల రూపాయలతో, నడిమితండ లో 77 లక్షల 10 వేల రూపాయలతో, జలగం నగర్ లో 29 లక్షల 30 వేల రూపాయలతో, ఆటోనగర్ లో 17 లక్షల 20 వేల రూపాయ లతో నిర్మించనున్న సీసీ రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసారు.అలాగే నాయుడు పేటలో 26 లక్షల 30 వేల రూపాయలతో చేపట్టిన కమ్యూనిటీ హాల్ పునరుద్ధరణ పనులను, మహబూబాబాద్ క్రాస్ రోడ్డు జంక్షన్ వద్ద 7 లక్షల 40 వేల రూపాయలతో నిర్మించనున్న బస్ షెల్టర్ నిర్మాణ పనులకు, 24 లక్షల 30 వేల రూపాయలతో చేపట్టిన మహబూబాబాద్ క్రాస్ రోడ్డు జంక్షన్ అభివృద్ధి నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపనలు చేసారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరాల కాలంలో ఏదులపురం మున్సిపాలిటీ 19వ వార్డు గొల్లగూడెంలో 42 కోట్ల 26 లక్షల రూపాయలతో 14 అభివృద్ధి పనులు, పెద్దతండ గ్రామపంచాయతీలో అభివృద్ధికి సుమారు 14 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేశామని అన్నారు.గత పాలకుల హయాంలో ప్రజలకు అవసరమైన మౌళిక వసతుల కల్పన పనులు చేయకుండా నిర్లక్ష్యం చేశారని అన్నారు. రాబోయే సంవత్సరం కాలంలో ఏదులాపురం మున్సిపాలిటీ ను మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని అన్నారు. మున్నేరు భారీ వరదల నేపథ్యంలో ఇక్కడి ప్రజలు ఇబ్బందులు పడ్డారని, వర్షాకాలం నాటికి మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మిస్తామన్నారు. 20 ఏళ్లుగా ఆటోనగర్ ప్రాంతంలో మౌళిక వసతుల కల్పన లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వారం రోజుల వ్యవధిలో మరో 2 రోడ్లు ఆటోనగర్ కు మంజూరు చేస్తామని, ప్రతి రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేసే బాధ్యత తాను తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. పేదలకు అండగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి మాట నెరవేరుస్తున్నామని అన్నారు. మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, పేదలకు సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశామని అన్నారు. గత పాలకులకు పేదలకు ఇండ్లు అందించాలనే ఆలోచన రాలేదని , ఇందిరమ్మ ప్రభుత్వం మొదటి విడతలో 4.5 లక్షలు ఇండ్లు మంజూరు చేసిందని, రాబోయే మూడు విడతలలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు రాజకీయాలకతీతంగా అందిస్తామని, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రతి సోమవారం ఇంటి నిర్మాణ పురోగతి ఆధారంగా నిధులు విడుదల చేస్తున్నామని అన్నారు. ఇంటి స్థలాలు లేని నిరుపేదలను ఎంపిక చేసి ప్రభుత్వ స్థలాలు ఎక్కడ అందుబాటు లో ఉన్నా కూడా పారదర్శకంగా పంపిణీ చేస్తామని అన్నారు. రాబోయే ఏప్రిల్ నెల నుంచి మరో విడత ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అబశ్రీశ్రీ పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేసే ప్రభుత్వాన్ని ప్రజలు పూర్తి స్థాయిలో ఆశీర్వదించాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, ఆర్ అండ్ బి ఎస్ ఈ యాకోబు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం రూరల్ మండల తహసిల్దార్ రాంప్రసాద్, మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇప్పలపల్లి వివిపి పబ్లిక్ స్కూల్ లో సంక్రాంతి సంబరాలు

**ముత్యాల ముగ్గులు,భోగిమంటలతో,కనుమ కోలాహలం**

**చిన్నారుల సంక్రాంతి ఆటపాటలతో పండగ వాతావరణం**

**వీఐపీ పబ్లిక్ స్కూల్ అంగరంగ వైభవంగా సంక్రాంతి వేడుకలు**

**అన్నదాత సుఖీభవ!! రైతు బాగుంటే దేశం బాగుంటుంది-విశాల శ్రవణ్ రెడ్డి**

**ఇప్పలపల్లి విఐపి పబ్లిక్ స్కూల్ అన్యువల్ డే ప్రోగ్రాంలో పాల్గొన్న**

**కేశంపేట్ మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి**

**అక్షర కలం షాద్ నగర్**

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్: ఇప్పలపల్లి పబ్లిక్? స్కూల్? లో వార్షికోత్సవ వేడుకలు? ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేశంపేట మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆట పాటలతో ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా వక్తలు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యతో పాటు, నైతిక విలువలు, వినయ విధేయతలు కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా మారుతున్న విద్యార్థుల మనస్తత్వాలను జాగృతి పరిచే దిశగా సెలబ్రేషన్స్ నిర్వహించామని పాఠశాల యాజమాన్యం తెలిపారు. ఈ క్రమంలో చదువు, ఆటలు, సాంస్కృతిక కళలో విద్యార్థులు సాధించిన



విజయాలపై వార్షిక నివేదికను ప్రవేశపెట్టి, ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విశాల శ్రావణ్ రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి వైభోగాన్ని కళ్ళకు కట్టినట్టుగా చూపించిన చిన్నారులందరికీ మరియు స్కూల్ యాజమాన్యానికి,ఉపాధ్యాయులకి,స్కూల్ ప్రిన్సిపల్ వెంకటకృష్ణ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ముత్యాల ముగ్గుల పోటీల్లో పాల్గొన్న తల్లులలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.అన్నదాత రైతు యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ విద్యార్థులు ప్రదర్శించిన ఆటపాట ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వెంకటకృష్ణ,ఉపాధ్యాయులు, సిబ్బంది,విద్యార్థులు, తల్లిదండ్రులు,అతిథులు పాల్గొన్నారు.



# శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి జిల్లా రథసారధి ఊట్కూరి అశోక్ గౌడ్



**ఆత్మకూర్ (ఎం) అక్షర కలం**

భారత జనతా పార్టీ ఆత్మకూరు( ఎం) మండల శాఖ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని రామలింగేశ్వర స్వామి ఆలయంలో సోమనాథ స్వామి ఆలయం పైన దాడి జరిగి 1000 సంవత్సరాలైన సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్ విచ్చేసి మాట్లాడుతూ 1026 జనవరిలో గజిని మహమ్మద్ అమర్నాథ్ ఆలయం పై దాడి చేసి మందిరాన్ని కూల్చివేశాడు. విశ్వసం నాగరికతకు సంబంధించిన ఈ గొప్ప చిహ్నంపై అనాగరిక దండయాత్ర జరిగి 2026 నేటికి 1000 సంవత్సరాలు పూర్తవుతుంది సోమనాథ్ మందిరం ఈ 1000 సంవత్సరాల సహనాన్ని పునర్జీవనాన్ని నిరంతరం నిలబడడానికి గుర్తుగా ఈ సంవత్సరానికి సోమనాథ్ స్వాభిమాన పర్వంగా జరుపుకుంటాం. ఈ 1000 సంవత్సరాల ఆటుపోట్లు ఎదుర్కొన్నప్పటికీ ఈ ఆలయం ఇప్పటికే సగర్వంగా వైభవపేతముగా నిలబడింది. ఈ మందిరం నిర్మాణం 75 వ వార్షికోత్సవం కూడా 2026 లోనే జరుగుతుంది. 1951 మే 11న అప్పటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ సమక్షంలో సోమనాథ్ ఆలయాన్ని భక్తుల కోసం తెర్చారు.1026 దండయాత్ర మూడు రోజులు పాటు జనవరి 8, 9, 10 కొనసాగింది. ఈ ఉదయ విధారక గాయాన్ని స్మరించుకుంటూ సోమనాథ్ సమగ్రతకు నీరాజనం అర్పిస్తూ నేడు శివాలయంలో ఓంకార మంత్రాన్ని జపిస్తూ అభిషేకాలు అర్చనలు పూజలు హారతులు ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు బొట్టు అబ్బయ్య, జిల్లా కార్యదర్శి తడిసిన మల్లారెడ్డి, జిల్లా నాయకులు బొబ్బల ఇంద్రారెడ్డి, పాండురంగారెడ్డి, బండారు సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి రాగటి మచ్చ గిరి, పుల్లాయి గూడెం సర్పంచ్ నరాల రామలింగం, ఆత్మకూరు ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్, బిజెపి నాయకులు లోడ్ వెంకటయ్య, యాస వెంకట్ రెడ్డి, పరకాల రాంబాబు, యాస శ్రీనివాస్ రెడ్డి, మజ్జిగ లక్ష్మణ్, బబ్బూరి శివలింగం, ఎండి. అబ్బాస్, ఉప్పలయ్య ఉదయ్, పాల్గొన్నారు.

# అదనపు రేషన్ దుకాణం ప్రారంభించిన నాయబ్ తహసీల్దార్ సఫియుద్దీన్

**ఆత్మకూర్ (ఎం) అక్షర కలం**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్( ఎం ) మండలం తుక్కాపురం గ్రామ పరిధిలోని పోసాను కుంటలో అదనపు రేషన్ దుకాణం ను నాయబ్ తాసిల్దార్ సఫియోద్దీన్ శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంఘపాక శ్రీవాణి, మహేష్, డిపిఓ వీరన్న, డీలర్ సుధాకర్, గ్రామస్తులు వెంకట్ రెడ్డి, మహేందర్ రెడ్డి, మల్లారెడ్డి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

అక్షర కలం
తెలుగు దినపత్రిక

# యంనోనిపల్లి రహదారి గుంతలకు చెక్



(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, జనవరి 10)

ధన్వాడ: ధన్వాడ మండలంలోని యంనోనిపల్లి గ్రామ రోడ్డుకి నేషనల్ హైవే--164 నుంచి గున్ముకుల--యమనోనిపల్లి రహదారిపై నెలలుగా ప్రయాణికులను ఇబ్బందులకు గురిచేస్తున్న గుంతలకు చెక్ పెట్టారు. కొత్తగా ఎన్నికైన సర్పంచ్ బోయ నాగేశ్వర్ సమస్యను స్వయంగా గమనించి వెంటనే స్పందించారు. ట్రాక్టఅబశ్రీశ్రీర్ సాయంతో మట్టి తీసుకువచ్చి ప్రమాదకరంగా మారిన గుంతలను పూడ్చివేయించి రహదారిని మరింత సురక్షితంగా మార్చారు. ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టిన సర్పంచ్‌పై గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుండి పనిచేస్తున్న బోయ నాగేశ్వర్‌ను గ్రామ పెద్దలు, యువత అభినందించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సిద్దప్ప, స్థానిక ప్రజాప్రతినిధులు, బోయ పెద్ద నరసింహులు యాదప్ప నరసింహులు తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# త్రివేణి లో సంక్రాంతి సందడి



అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ముందుగా ఈ కార్యక్రమం భోగి మంటలు వేసి ప్రారంభించారు. విద్యార్థినీ విద్యార్థులకు పాఠశాల అధ్యాపకులు రంగవల్లుల పోటీ నిర్వహించారు. విద్యార్థినులు చక్కని రంగురంగుల ముగ్గులు వేసి, రంగులతో అలంకరించారు. విద్యార్థులు రకరకాల వేషధారణలను ధరించి పండగ సంబరాల్లో పాల్గొన్నారు. అలాగే పిల్లలకు గాలి పటాలు ఎగరవేయడంలో పోటీలు నిర్వహించి, విజేతలుగా నిలిచిన పిల్లలకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ భోగి, సంక్రాంతి, కనుమ పండుగల యొక్క ప్రాముఖ్యత గురించి వివరిస్తూ, రైతులకు పంటలన్నీ చేతికొచ్చి చక్కని ఆనందంగా వేడుకలు చేసుకోవడమే సంక్రాంతి అని, సూర్యుడు మకర రాశిలో ప్రవేశించడం ఉత్తరాయణంలోనే జరుగుతుందని ఇది ఎంతో పవిత్రమైన కాలమని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళి కృష్ణ పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ వైస్ ప్రిన్సిపాల్ స్వప్న, ముస్త ఫా, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, సందీప్ మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 15వ బెటాలియన్ ఇంటర్ కంపెనీ స్పోర్ట్స్ మీట్--2026 ముగింపు వేడుకలకు మంత్రి సీతక్క

అక్షర కలం/ సత్తుపల్లి

ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం గంగారం గ్రామంలోని 15వ బెటాలియన్‌లో నిర్వహించిన ఇంటర్ కంపెనీ స్పోర్ట్స్ మీట్--2026 ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖల మంత్రి శ్రీమతి ధనసరి అనసూయ (సీతక్క) ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బెటాలియన్ కమాండెంట్ యన్. పెద్దబాబు గారు మంత్రి సీతక్కను సాదరంగా స్వాగతించి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం మంత్రి గారు 100 మీటర్ల పరుగు, టగ్ ఆఫ్ వార్ వంటి క్రీడా పోటీలను ప్రారంభించారు. వివిధ క్రీడా పోటీలలో ప్రతిభ చూపిన పోలీస్ సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, పోలీస్ సిబ్బంది ఉద్యోగరీత్యా ఎన్నో ఒత్తిడులను ఎదుర్కొంటారని, ఇలాంటి క్రీడా పోటీలు వారికి మానసిక ఉత్సాహం, శారీరక ఆరోగ్యం మరియు పని ఒత్తిడినుంచి ఉపశమనాన్ని కలిగిస్తాయని తెలిపారు. వివిధ కంపెనీల కంటిన్జెంట్లు నిర్వహించిన కవాతు తనను ఎంతగానో ఆకట్టుకుందని, అలాగే 15వ బెటాలియన్‌కు సంబంధించిన సమస్యలను న్యాయపరంగా పరిశీలించి అతి త్వరలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సత్తుపల్లి ఎమ్మెల్యే శ్రీమతి మట్టా రాగమయి దయానందు మాట్లాడుతూ, మంత్రి సూచించిన విధంగా బెటాలియన్‌కు సంబంధించిన సమస్యల పరిష్కారానికి తాము పూర్తిగా సహకరిస్తామని తెలిపారు.



కార్యక్రమంలో కమాండెంట్ యన్. పెద్దబాబు మాట్లాడుతూ, తెలంగాణ స్పెషల్ పోలీస్ అదనపు డీజీ శ్రీ సంజయ్ కుమార్ జైన్ ఆదేశాల మేరకు ఈ ఇంటర్ కంపెనీ స్పోర్ట్స్ మీట్‌ను నిర్వహించామని తెలిపారు. ఇందులో పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, మినిస్టీరియల్ స్టాఫ్, ఫోర్త్ క్లాస్ ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించారని చెప్పారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సీతక్కకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఎ సి పి శ్రీమతి వసుంద యాదవు ఐపీఎస్, అడిషనల్ కమాండెంట్ ఏ. అంజయ్య, అసిస్టెంట్ కమాండెంట్లు యస్. శ్రీధరరాజ్, పి. వేణుగోపాల్ రెడ్డి, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, మినిస్టీరియల్ స్టాఫ్, హోంగార్డులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# టీ స్టాల్ ముచ్చట్లకే పరిమితమైన “రియల్ ఎస్టేటు వ్యాపారం

కొనే నాదుడే లేదు

గతంలో ఆకాశాన్ని అంటిన ధరలు

నేడు స్తంభించిన క్రయవిక్రయాలు



అక్షరకలం, చండూరు

ఒకప్పుడు చండూరు పట్టణంలో జోరుగా సాగిన రియల్ ఎస్టేట్ వ్యాపారం ప్రస్తుతం పూర్తిగా డీలా పడింది. గతంలో ఎక్కడ చూసినా ప్లాట్ల కొనుగోళ్లు, భూముల అగ్రిమెంట్లతో సందడిగా కనిపించే ఈ ప్రాంతం, ఇప్పుడు వెలవెలబోతోంది. రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రస్తుతం పనులు లేక టీ కొట్ల వద్ద ముచ్చట్లకే పరిమితమయ్యారు.

## అమ్మేవారే కానీ.. కొనేవారు లేరు

ప్రస్తుత పరిస్థితి “ అమ్మేవారు ఉన్నారు కానీ, కొనే నాదుడు లేడు” అన్న చందంగా మారింది. ఆర్థిక మాంద్యం ప్రభావమో, లేక ఇతర కారణాలో తెలియదు కానీ, పెట్టుబడి పెట్టిన వారు తిరిగి అమ్ముకోలేక, కొత్తవారు పెట్టుబడి పెట్టలేక సతమతమవుతున్నారు. రిజిస్ట్రేషన్ ఆఫీసుల చుట్టూ తిరిగే వ్యాపారులు ఇప్పుడు రోడ్ల పక్కన టీ స్టాల్స్ వద్ద కూర్చుని గత లావాదేవీల గురించి చర్చించుకోవడం తప్ప, కొత్త వ్యాపారం జరగడం లేదు. రియల్ బూమ్ ఉన్న సమయంలో చండూరు పరిసర ప్రాంతాల్లో భూముల ధరలు సామాన్యుడికి అందనంత ఎత్తుకు, అంటే ఆకాశాన్ని అంటాయి. అప్పుడు పెరిగిన విపరీతమైన ధరలే ఇప్పుడు మార్కెట్ పతనానికి ఒక కారణమని విశ్లేషకులు అంటున్నారు. ధరలు దిగిరాకపోవడం, సామాన్యుడి కొనుగోలు శక్తికి మించి ఉండటంతో మార్కెట్ ఒక్కసారిగా స్తంభించిపోయింది.?మొత్తానికి చండూరు లో రియల్ ఎస్టేట్ రంగం గడ్డుకాలం ఎదుర్కొంటోంది. మళ్లీ ఈ రంగానికి పూర్వ వైభవం ఎప్పుడు వస్తుందోనని వ్యాపారులు ఆశగా ఎదురుచూస్తున్నారు.

# అక్కస్సుతోనే పేరు మార్పిడి

వీబీజీ రామ్ జీ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలి

డిసిసి అధ్యక్షుడు పున్న కైలాష్ నేత



అక్షరకలం ప్రతినిధి, నల్గొండ

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి ఆ పథకం స్థానంలో కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన వీబీజీ రామ్ జీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని నల్గొండ డీసీసీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత డిమాండ్ చేశారు. శనివారం నల్లగొండ పట్టణంలోని యాదవ సంఘం భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీపై ఉన్న అక్కసు తోనే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చిందని ఆయన ఆరోపించారు. దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చిన మహాత్మా గాంధీ ఫోటోను, ఆయన పేరును తొలగించడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన ఉపాధి హామీ పథకంతో దేశంలోని గ్రామీణ పేదలకు సంవత్సరానికి వందరోజుల పని దినాలు లభించే వని చెప్పారు. ఇప్పుడు గ్రామపంచాయతీల నుండి అధికారం పోయి కేంద్ర ప్రభుత్వమే పనులను అప్పగించేలా చట్టాన్ని రూపొందించాలని ఆయన విమర్శించారు. గతంలో కేంద్ర ప్రభుత్వమే పూర్తిగా కూలీల వేతనాలను చెల్లించేదని ప్రస్తుతం తీసుకొచ్చిన చట్టం ద్వారా కేంద్ర ప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం వేతనాలను చెల్లించేలా రూపొందించాలని కైలాష్ నేత చెప్పారు. దీనివల్ల రాష్ట్రాలపై ఆర్థిక భారం పడుతుందని ఆయన విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పై కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని ఆయన హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో టిపిసిసి మేనిఫెస్టో కమిటీ మెంబర్ చామల శ్రీనివాస్, జిల్లా సీనియర్ నాయకులు కన్నారావు, ఎండి ముంతాజ్ అలీ, చింతపల్లి వెంకటయ్య, గౌతమ్, పగిళ్ల శివ, పోలగొని వెంకట్ గౌడ్, శ్రీనివాస్, సిహెచ్. శంకరయ్య, రమేష్, బ్రహ్మదేవర, ముత్యాల ఆంజనేయులు, మజీద్, నాగార్జున గౌడ్ తదితరులు పాల్గొనారు.

## ప్రభాకర్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్ యతీశ్వర్ గౌడ్

ఆత్మకూర్( ఎం) అక్షర కలం

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ (ఎం) మండలం రాఘవపురం గ్రామం సర్పంచ్ ఎరుకల యతీశ్వర్ గౌడ్ నల్గొండ శ్రీ సాయి రక్ష హాస్పిటల్ ఎండి తొనుపునూరి ప్రభాకర్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. రాఘపురం గ్రామంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని ఆయనను కోరారు. ఈ కార్యక్రమంలో కొంపెల్లి వెంకటేష్, బాకీ శ్రీధర్, కూరెళ్ళ ప్రభు, తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ ఆక్ట్ ఏర్పాటు చేయాలి

మోకాళ్లపై నిరసన వ్యక్తం చేసిన బీసీ నాయకులు



అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జనవరి 10:

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ ఆక్ట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ, బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మోకాళ్లపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, దేశంలో రాష్ట్రంలో అనేక సంవత్సరాలుగా బీసీల సామాజిక రక్షణ భద్రతకై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం లాగే బీసీల సామాజిక రక్షణ భద్రతకై బీసీ ఆక్ట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నప్పటికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం పెడచెవిన పెట్టడాన్ని తీవ్రంగా ఖండించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బీసీల అట్రాసిటీ చట్టాన్ని తీసుకు వస్తున్న తరుణంలో చంద్రబాబు కు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీల అట్రాసిటీ చట్టాన్ని రాష్ట్రంలో ఏర్పాటు చేసి బీసీల పక్షాన నిలబడాలని కోరారు. బీసీలలో అనేక కులాలు కుల వివక్షకు గురవుతున్నాయని, సామాజిక భద్రత లేని కులాలు దేశంలో, రాష్ట్రంలో అనేకంగా ఉన్నాయని, వీటిని దృష్టిలో పెట్టుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ ఆక్ట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, నాయకులు గజ్జల్లి వెంకటయ్య, షాకపూరి భీమ్సేన్, వేముల అశోక్, అంకం సతీష్, మాదరబోయిన నరసయ్య, చంద్రగిరి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ హైవే పై ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు

డ్రోన్ పర్యవేక్షణతో ప్రత్యేక నిఘా

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

అక్షరకలం నల్గొండ

సంక్రాంతి పండుగ సందర్భంగా స్వగ్రామాలకు వెళ్లే ప్రయాణికులు, పర్యాటకుల రాకపోకలతో నేషనల్ హైవే రహదారులపై ట్రాఫిక్ రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉన్నందున, ఎలాంటి అవాంతరాలు కలగకుండా జిల్లా పోలీస్ శాఖ సమగ్ర కార్యాచరణ అమలు చేస్తోందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. జిల్లా పరిధిలోని నేషనల్ హైవే వెంబడి ట్రాఫిక్ సజావుగా కొనసాగేందుకు అదనపు ట్రాఫిక్ పోలీసులు, క్యూఆర్‌టీ బృందాలు, హైవే పెట్రోలింగ్ వాహనాలను మోహరించామని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రమాదాలకు ఆస్కారం ఉన్న ప్రాంతాలు, జంక్షన్లు, టోల్ ప్లాజాలు, ధాబాలు, హోటళ్ల వద్ద ప్రత్యేకంగా బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. శనివారం ఎస్పీ పలు జంక్షన్ లను తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

## డ్రోన్ కెమెరాలతో నిరంతర పర్యవేక్షణ

నేషనల్ హైవే పై ట్రాఫిక్ పరిస్థితిని రియల్ టైమ్‌లో పర్యవేక్షించేందుకు డ్రోన్ కెమెరాలను వినియోగిస్తున్నామని, డ్రోన్‌ల ద్వారా రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, అక్కడికి వెంటనే ట్రాఫిక్ సిబ్బందిని పంపి ట్రాఫిక్‌ను నియంత్రిస్తున్నామని పేర్కొన్నారు. అక్రమ పార్కింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, రోడ్డుపై వాహనాలు నిలిపివేయడం వంటి ఉల్లంఘనలను డ్రోన్ పర్యవేక్షణ ద్వారా గుర్తించి తక్షణ చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. భారీ వాహనాల రాకపోకలను సమయానుసారం నియంత్రించడం, అవసరమైన చోట ట్రాఫిక్ డైవర్షన్లు ఏర్పాటు




చేయడం, వాహనాలు చెడిపోతే వెంటనే రోడ్డుపై నుంచి తొలగించేందుకు క్రేన్‌లు సిద్ధంగా ఉంచడం జరిగిందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారు, అతివేగంగా డ్రైవింగ్ చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సంక్రాంతి పండుగను ప్రజలు సుఖశాంతులతో, సురక్షితంగా జరుపుకునేందుకు జిల్లా పోలీస్ శాఖ పూర్తి అప్రమత్తతతో పనిచేస్తోంది. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, పోలీస్ సిబ్బందికి సహకరించాలి. అలా చేస్తే నేషనల్ హైవే పై ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ప్రయాణం సాఫీగా సాగుతుంది” అని తెలిపారు. ప్రజలు ఏవైనా అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీస్ హెల్ప్‌లైన్ 100 నంబర్ సంప్రదించాలని ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



# కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, సిఎంఆర్ఎఫ్ చెక్కులను వారి ఇళ్లకు వెళ్లి లబ్ధిదారులకు అందించిన ఎమ్మెల్యే డాక్టర్ శ్రీమతి మట్టా రాగమయి దయానంద్

## లబ్ధిదారుల్లో వెల్లివిరిసిన ఆనందం.

అక్షర కలం/ సత్తుపల్లి

సత్తుపల్లి పట్టణ మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో స్వయంగా ఇంటింటికి వెళ్లి 42 మంది లబ్ధిదారులకు 42,4,872 రూపాయలు విలువ గల కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులు మరియు మొత్తం 15 మందికి సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందించిన సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్. సత్తుపల్లి పట్టణ మున్సిపల్ వార్డులో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల అందిస్తూ వార్డుల్లో సమస్యలు ప్రజల ద్వారా తెలుసుకుంటూ స్వయంగా సమస్యను పరిశీలిస్తూ సత్తుపల్లి మునిసిపల్ కమిషనర్ తో మాట్లాడి వెంటనే ఆ సమస్యలు పరిష్కారం చెయ్యాలి అని అధికారులు తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాగమయి దయానంద్ చెక్కులు అందించడమే కాకుండా, ఆ కుటుంబ ఆరోగ్య సంక్షేమ వివరాలు కూడా తెలుసుకుంటూ, సత్తుపల్లి పట్టణంలోని ప్రజలందరికీ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అందుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు గురించి ప్రజలకు వివరించారు ఎమ్మెల్యే.

### .చెక్కులు అందుకున్న లబ్ధిదారి కుటుంబాల్లో చిరునవ్వులు...

ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మరియు ఉప ముఖ్య మంత్రి బట్టి, వ్యవసాయ శాఖ తుమ్మల, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి ఆధ్వర్యంలో సత్తుపల్లి మున్సిపాలిటీలో రానున్న ఎన్నికల్లో 23 వార్డుల్లో కాంగ్రెస్ గెలుపు అభ్యర్థులను ఎన్నుకొని వారిని భారీ మెజార్టీతో గెలిపించుకొని మున్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీ



కైవసం చేసుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు... అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజారిటీ తో సత్తుపల్లి మున్సిపాలిటీ ప్రజలు మమ్మల్ని గెలిపించిన మీకు సత్తుపల్లి మున్సిపాలిటీని అవినీతి లేకుండా అభివృద్ధి చేయడమే మా లక్ష్యం... సత్తుపల్లి మున్సిపాలిటీ ని తెలంగాణ రాష్ట్రంలోనే అభివృద్ధి మున్సిపాలిటీగా మీ ఆశీస్సులతో చేసుకుందాం అని తెలియజేసిన ఎమ్మెల్యే రాగమయి దయానంద్. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అన్ని పథకాలు అర్హులు గల ప్రజలకు అందించడమే మా తక్షణ కర్తవ్యం, లక్ష్యం అంటూ 6 గంటలు పాటు నిర్విరామంగా సత్తుపల్లి మున్సిపాలిటీలో అన్ని వార్డుల్లో లబ్ధిదారులకు చెక్కులు ఇంటి, ఇంటికి అందించిన.ఎమ్మెల్యే రాగమయి దయానంద్. వెంగళరావు కాలనీలో– సింగరేణి వారి ఆధ్వర్యంలో నూతన బస్ షెల్టర్ కు మరియు వెంగలరావు కాలనీ లో నూతన కమ్యూనిటీ హాల్ కు శంకుస్థాపన,భూమి పూజ చేసిన ఎమ్మెల్యే రాగమయి దయానంద్ ,సింగరేణి జిఎం , పీవో లు ... అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఇసుక బజార్ ను సత్తుపల్లి మార్కెట్ యార్డులో స్వయంగా పరిశీలించారు...

## స్థానిక సంస్థల ఎన్నికల్లో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేయాలి- ఎస్పీకి వినతి



యాదాద్రి భువనగిరి అక్షర కలం

యాదాద్రి భువనగిరి జిల్లాలో రాబోయే మున్సిపల్, జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో పోలీస్ పికెట్లను ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ ఆకాంక్ష్ యాదవ్ కు బీసీ, ఎస్సీ, ఎస్టీ, ప్రజా సంఘాల నాయకులు శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీ రాందేవ్, దళిత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య లు మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా, శాంతియుతంగా, న్యాయంగా జరగడానికి పోలీస్ సహకారం చాలా అవసరం అని అన్నారు. మున్సిపల్ కేంద్రాల్లో, గ్రామాల్లో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేసి శాంతియుతంగా, ప్రజాస్వామ్యంగా ఎన్నికలు జరిగేలా చూడాలని వారు ఎస్పీని కోరారుఅబశ్రీశ్రీ. అనంతరం ఎస్పీ ఆకాంక్ష్ యాదవ్ ను సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా బీసీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుండె బోయిన సురేష్ యాదవ్, బీసీ యువజన సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎడ్ల మహాలింగం, నాయకులు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత రెసిడెన్షియల్, శిక్షణ కోసం దరఖాస్తుల ఆహ్వానం

అక్షరకలం నల్గొండ

తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఎస్సి స్టడీ సర్కిల్స్‌లో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల చే భర్తీ చేయబడే ఉద్యోగాలతో పాటు బ్యాంకింగ్, అర్ అర్ బి , యస్యస్సి పోటీ పరీక్షల శిక్షణ కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు రాష్ట్ర ఎస్సి స్టడీ సర్కిల్ డైరెక్టర్ ఏ. నర్సింహారెడ్డి తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఆన్ లైన్ ద్వారా ఈనెల 9 నుండి దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైందని పేర్కొన్నారు. కావున నల్గొండ జిల్లాకు చెందిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని నల్గొండ జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి బి.శశికళ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ స్టడీ సర్కిల్లలో ప్రవేశాలు పోటీ పరీక్ష నిర్వహించి మెరిట్ ఆధారంగా ఎంపిక చేయటం జరుగుతుంది. దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 30 వరకు గడువు ఉందని, పరీక్ష హాల్ టికెట్లు ఫిబ్రవరి 5వ తేదీ నుంచి డౌన్లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. పోటీ పరీక్ష ఫిబ్రవరి 8 వ తారీకు ఆదివారం నాడు ఉదయం 11.00 గంటలు నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు జరుగుతుంది. శిక్షణ 20 ఫిబ్రవరి 2026 నుంచి మొదలై 19 జూలై 2026 న ముగుస్తుందని తెలిపారు. యస్.సి., యస్.టి., బి.సి (బిసి–ఇ, పిడబ్ల్యూడి) లకు చెందిన డిగ్రీ పరీక్షఅబశ్రీశ్రీ ఉత్తీర్ణులైన, సంవత్సరానికి మూడులక్షల లోపు కుటుంబ ఆదాయం కలిగిన అభ్యర్థులు ఈ ప్రవేశ పరీక్షకై దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని పేర్కొన్నారు. అర్హులైన, ఆసక్తి కలిగిన అభ్యర్థులందరూ కులం సర్టిఫికెట్ 1 ఏప్రిల్ 2025 తరువాత తీసిన ఆదాయం సర్టిఫికెట్ డిగ్రీ సర్టిఫికెట్, వయసును తెలిపే పదో తరగతి సర్టిఫికెట్, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫోటోగ్రాఫ్, సంతకం, అంగవైకల్యం సర్టిఫికెట్ (వర్తించేవారికి మాత్రమే) లను సిద్ధం చేసుకుని దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. గతంలో స్టడీ సర్కిల్స్ లో 5 నెలల కోచింగ్ తీసుకున్న లేదా సివిల్ సర్వీసెస్ స్టేట్ స్టడీ సర్కిల్ లో శిక్షణ పొందిన వారికి అర్హత లేదని పేర్కొన్నారు. ఇతర వివరాల కోసం 8465035932, 9603167257, 9010895239 ను సంప్రదించాలని తెలిపారు.

## నేడు రాయి పల్లి గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్

సంగారెడ్డి ప్రతినిధి అక్షర కలం

జహీరాబాద్ మండలం రాయిపల్లి గ్రామంలో సంక్రాంతి సందర్భంగా ఆదివారం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఆసక్తి గలవారు పాల్గొవాలని గెలిచిన వారికి 30 వేల ప్రైజ్ మనీ ఉంటుందని తెలిపారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, శరీర దారుఢ్యానికి ఉపయోగపడతాయని నిర్వాహకులు తెలిపారు.




## తెలుగు పండుగలలో ముఖ్య పండుగ మకర సంక్రాంతి

### పాఠశాల ప్రిన్సిపాల్ ఎం రమేష్

### శ్రీ చైతన్య పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

అక్షర కలం ప్రతినిధి, మందమర్రి, జనవరి 10:

తెలుగు పండుగలలో ముఖ్యమైన పండుగ మకర సంక్రాంతి పండుగ అని శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ ఎం రమేష్ తెలిపారు. శనివారం మకర సంక్రాంతి పండుగ పురస్కరించుకొని పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్రాంతి విశిష్టతను తెలియజేసేలా కొత్తబియ్యంతో పరమాన్నం వండి, బొమ్మలకొలువు ఏర్పాటు చేసి, భోగి మంటలు వేసి, విద్యార్థులు భోగి పళ్ళు పోసి ఘనంగా సంబరాలు నిర్వహించారు. విద్యార్థులు హరిదాసుల వేషధారణ అందరిని ఆకర్షించింది. విద్యార్థిని, విద్యార్థులు గాలిపటాలను ఎగరవేసి తమ సంతోషాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ రవి, ప్రైమరీ, ప్రీ ప్రైమరీ ఇంచార్జిలు నూకల సునీత, తిరుమల, ప్రీ ప్రైమరి ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధితో పాటు ఆహ్లాద వాతావరణం అందించడం నా కర్తవ్యం

-బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





కుత్బుల్లాపూర్/ అక్షరకలం

నియోజకవర్గం పరిధిలోని ఆయా కాలనీలలో అభివృద్ధితో పాటు అహ్లాదకరమైన వాతావరణాన్ని కూడా ప్రజలకు అందించడం తన కర్తవ్యమని బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద పేర్కొన్నారు. శనివారం జిహెచ్ఎంసి నిజాంపేట్ సర్కిల్ పరిధి సాయి బృందావనం ఎస్టేట్స్ కాలనీ నందు గల ఆచార్యకుంట లేక్ ను అధికారులతో కలిసి ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... చెరువులతోనే జీవ మనుగడ సాధ్యమని, మిషన్ కాకతీయ ద్వారా భూగర్భ జలాలు పెంపొందడంతో పాటు సమీప కాలనీ వాసులకు ఆహ్లాదకర వాతావరణాన్ని అందజేయవచ్చన్నారు. నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణ అందించడమే మా ప్రథమ కర్తవ్యమని అన్నారు. చెరువు ఆధునీకరణ పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డీజిఎం చంద్రమోహన్, ఏఈ ప్రవీణ్, సాయి బృందావనం ఎస్టేట్స్ అసోసియేషన్ సభ్యులు, నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు పెద్దిరెడ్డి సుజాత, రాఘవేంద్రరావు, రవి కిరణ్, జ్యోతి నర్సింహా రెడ్డి, కోలన్ మీనా సునీల్ రెడ్డి, బొర్రా దేవి చందు ముదిరాజ్, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఏనుగుల అభిషేక్ రెడ్డి, చంద్రగిరి జ్యోతి సతీష్, నాయకులు సాంబశివారెడ్డి, మల్లేష్,ముత్యాలు, జస్వంత్, ప్రవీణ్, బొబ్బ శ్రీనివాస్, విద్య సాగర్, సలీం, స్వామి, యువ నాయకులు ఆనంద్ రెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## హిందూ దేవాలయాల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

-బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కే. మాధవి



కుత్బుల్లాపూర్/ అక్షరకలం

హిందూ దేవాలయాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంటుందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కే మాధవి అన్నారు. భారతదేశ స్వాతంత్రం అనంతరం సోమనాథ్ ఆలయం పునర్నిర్మానం జరిగి 75 వసంతాలు పూర్తయిన సందర్భంగా శనివారం నిజాంపేట బిజెపి అధ్యక్షులు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో బండారి లేఔట్ లోని శ్రీ దక్షిణముఖ ఆంజనేయ స్వామి సన్నిధిలోని శివలింగానికి పూజా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కే. మాధవి హాజరై స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ ద్వాదశ జ్యోతిర్లింగాలలోని శివనామములలో ఒక పేరు సోమనాథుడు అని ప్రపంచానికి సనాతన ధర్మం గురించి గీతా రూపంలో బోధించిన ఆ శ్రీకృష్ణుడు సోమనాథ్ ఆలయ ప్రదేశంలో తన అవతరాన్ని చాలించినట్లు ప్రతీతి ఉందని, స్థల పురాణం ప్రకారం సోమనాథ్ దేవాలయాన్ని చంద్రుడు బంగారంతో నిర్మించాడని, మనదేశంలో నిర్మించిన హిందూ దేవాలయాల్లో ఉన్న సంపదను కొల్లగొట్టడానికి కొంతమంది దేశద్రోహుల సహాయ సహకారాలతో గజిని మహమ్మద్ సోమనాథ్ ఆలయంపై దాదాపు 12సార్లు దాడి చేసి సంపదను కొల్లగొట్టాడని, అలాగే అల్లావుద్దీన్ కిల్లి ,గోరి మమ్మద్, ఔరంగజేబు లాంటివారు అనేకమార్లు దేవాలయంపైన దాడులు చేసి శిథిలా వ్యవస్థకు తీసుకొచ్చారని వివరించారు. అలాంటి దేవాలయాన్ని భారతదేశ స్వాతంత్రం అనంతరం సర్దార్ వల్లభాయ్ పటేల్, కేఎల్ మునిష్ లాంటి వారి స్ఫూర్తితో 1951లో ఆలయ పునర్ నిర్మాణం చేపట్టడం జరిగిందని, ఇప్పటికి భారతదేశంలో ఏదో ఒక ప్రాంతంలో హిందువుల పైన హిందూ సనాతన ధర్మం పైన హిందూ గుడులపైన దాడులు జరుగుతూనే ఉన్నాయని దీనికి కారణం ఎవరో కాదని మన హిందువులలో ఐక్యమత్యం లేకపోవడమే అని, ప్రభుత్వాలు కూడా ఆదాయాలు వచ్చే దేవాలయాలపైన దోచుకుంటున్నాయని విమర్శించారు. కావున భారతదేశ వ్యాప్తంగా హిందువులందరూ ఐకమత్యంగా ఉండి దేవాలయాలపై జరిగే దాడులను అడ్డుకొని సనాతన ధర్మాన్ని కాపాడుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసి నాగరాజు, మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి, నిజాంపేట ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గుప్తా, మీడియా సెల్ కన్వీనర్ సుమన్ రావు, జిల్లా కౌన్సిల్ మెంబర్స్ రచ్చ చక్రధర్, డాక్టర్ రాజు, బిల్డర్ సెల్ కన్వీనర్ పద్మ ప్రసాద్, సెక్రటరీ సతీష్ కృష్ణ, పాండు, సోషల్ మీడియా కన్వీనర్ కూన ప్రసాద్, ఐటీ సెల్ అధ్యక్షులు కిషన్, ఎక్స్ సర్వీస్మెన్ సెల్ కన్వీనర్ ఈశ్వరరావు, ఓబిసి నాయకులు మల్లేష్, విష్ణు, బిజెపి నాయకులు, కార్యకర్తలతో పాటుగా హిందూ బంధువులు పాల్గొన్నారు.

## గీతా కార్మికునికి ఆర్థిక సహాయం

అక్షర కలం: చిట్యాల

నల్గొండ జిల్లా చిట్యాల పట్టణానికి చెందిన మునుకుంట్ల రాజు తాటి చెట్టు ఎక్కి దిగుతున్న సందర్భంలో కాళ్లు చేతులకు పక్షవాతం రావడంతో ఇంటివద్దే విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఈ విషయం తెలుసుకున్న కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా ట్రస్ట్ ఆధ్వర్యంలో రాజుకు పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. రాజును ఆపద సమయంలో వారి కుటుంబానికి ఆర్థికంగా అండగా ఉంటామని వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు ఈ కార్యక్రమంలో కామా స్థానిక ప్రతినిధి నాతి స్వామి , కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పానుగుల్ల అచ్చాలు, అంతటి శీను, పెద్ద గోని మల్లయ్య, కాసుల రాములు , తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ కు ఓటు అడిగే హక్కు లేదు : మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య





**అక్షర కలం : చిట్యాల**

కాంగ్రెస్ పార్టీకి మున్సిపల్ ఎన్నికలలో ఓటు అడిగి హక్కులేదని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో ఆయన ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని శనివారం రోజున నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ గత రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో చిట్యాల పట్టణానికి ఎటువంటి అభివృద్ధి జరగలేదని , అమలు కానీ హామీలను ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిందన్నారు. డ్వాక్రా సంఘాలు మహిళా సంఘాలకు సంబంధించిన ఇందిరమ్మ చీరల పేరుతో మహిళలను మోసం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పట్టణానికి ఎటువంటి అభివృద్ధి జరగలేదని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల దృష్టిలో ఉంచుకొని హుటాహుటిన ఎంపీ ఎమ్మెల్యేలు హడావుడిగా శంకుస్థాపనశ్రీబఎ చేశారని, కాంగ్రెస్ నాయకులకు చిట్యాల పట్టణంలో ఓటు వాడికి హక్కు లేదని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో చిట్యాల పట్టణానికి 25 కోట్లు నిధులు రాగా పట్టణంలోని డ్రైనేజీ వ్యవస్థను, సిసి రోడ్లను నిర్మించామన్నారు. చిట్యాల పట్టణంలో వర్షాకాలంలో ఎదురయ్యే సమస్యలను గుర్తించి పకడ్బందీగా డ్రైనేజీ వ్యవస్థను నిర్మించామన్నారు. రెండు కోట్ల 80 లక్షలతో చిట్యాల పట్టణాన్ని అభివృద్ధి పరిచిన ఘనత విఆర్ఎస్ ప్రభుత్వానికి ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు మేము మంజూరు చేసిన పనులకు నిన్న స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు అని రెండేళ్ల నుండి చేయని శంకుస్థాపనలు నిన్ననే చేయడంలో ఆంతర్యం ఏమిటో పట్టణ ప్రజలు గ్రహించాలి అని, ఎన్నికల కోసమే కాంగ్రెస్ నాయకులు ఈ శంకుస్థాపనల డ్రామాలు చేస్తున్నారని అన్నారు బిఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరు చేసిన పనులకు శంకుస్థాపనలు చేయడం కాదు కొత్తగా పనులు మంజూరు చేసి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. పట్టణ ప్రజలు కాంగ్రెస్ మోసాలను గ్రహించాలి, మీ పక్షాన నిలబడే వ్యక్తులను గెలిపించాలని పట్టణ ప్రజలకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు , పొన్నం లక్ష్మయ్య, , చేపూరి రవీందర్, మెండే సైదులు, బొబ్బిలి శివ శంకర్ రెడ్డి, కూరెళ్ల లింగస్వామి, కందాటి రమేష్ రెడ్డి, జనగాం నరసింహ, మందటి జనార్దన్ రెడ్డి, అప్సర్ జట్టా శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉప ముఖ్యమంత్రి మేడారం రాక

**ప్రత్యేక హెలికాప్టర్లో మేడారం లో మంత్రుల ప్రత్యేక బృందం పర్యటన**

**అభివృద్ధి పనులను పరిశీలించనున్న మంత్రుల బృందం**

**తాడ్వాయి:అక్షర కలం**



ఆదివాసీల ఆరాధ్య దైవలైన మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క నేతృత్వంలో నేడు మంత్రుల బృందం మేడారంలో పర్యటించనుంది. కోట్లాదిగా వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వహించాలని లక్ష్యంతో ప్రభుత్వం అభివృద్ధి పనులపై సమీక్ష చేపట్టనుందిఉప ముఖ్యమంత్రి పర్యటన పాటు రాష్ట్ర రెవెన్యూ ఐఎన్పిఆర్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సిద్దు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ వాణిజ్య శాఖ మంత్రి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. హైదరాబాదు నుండి శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి మంత్రుల బృందం మధ్యాహ్నం మేడారం చేరుకుంటుంది.

### అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష సమావేశం

మేడారం వచ్చిన ప్రత్యేక బృందంతో మంత్రుల బృందంతో వివిధ శాఖల అధికారులతో క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించి సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా రహదారులు పారిశుధ్యం , వైద్య సౌకర్యాలు రవాణా వ్యవస్థ త్రాగునీరు రహదారులు ట్రాఫిక్ సమస్య తదితర అంశాల పైన వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి తగిన ఏర్పట్లు చేయాలని భక్తులకు ఎలాంటి అవకాశం లేకుండా ముందస్తుగా ఏర్పాట్లు చేసేందుకు అధికారుల సన్నద్ధం చేసేందుకు ఉప ముఖ్యమంత్రి తో పాటు మంతుల బృందం వివిధ శాఖల అధికారులు పాల్గొననున్నారు.

## మేడారం ఆలయ పునర్నిర్మాణ పనుల పరిశీలన

**భక్తుల రద్దీని నియంత్రించడంలో దృఢమైన గేట్ ల పాత్ర అత్యంత కీలకం**

**స్వయంగా పరిశీలించిన జిల్లా ఎస్ పీ కేకాన్ సుధీర్ రామనాథ్**

**తాడ్వాయి : అక్షర కలం**

భక్తుల రద్దీని సక్రమంగా నియంత్రించేందుకు, భద్రతా పరంగా సమర్థవంతమైన గేట్ల ఏర్పాటు అత్యంత కీలకమైనందున ఎస్ పి సుధీర్ రామ్నాథ్ కేకన్ స్వయంగా పరిశీలించారు. జాతర సమయంలో లక్షలాది భక్తులు ఆలయానికి తరలివచ్చే నేపథ్యంలో రద్దీ నిర్వహణ, భక్తుల ప్రవేశం, నిష్క్రమణ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు ఏర్పాట్లలో భాగంగా దృడమైన గేట్ల రూపకల్పనను చేసేవిధంగా సూచనలు చేసారు. ఎస్ పి వెంట డి ఎస్ పి రవీందర్, సి ఐ లు ఎస్ ఐ లు పాల్గొన్నారు.



# పోటీల విజయవంతంలో క్రీడా సంఘాల సహకారం ముఖ్యం





## సీఎం కప్ 2025 లో క్రీడా సంఘాల భాగస్వామ్యం: రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి:

**హైదరాబాద్: జనవరి 10,( అక్షర కలం న్యూస్):**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతున్న రెండవ విడత సీఎం కప్ 2025 విజయవంతంలో క్రీడా సంఘాల సహకారం,సమన్వయం ఎంతో ముఖ్యమని తెలంగాణ రాష్ట్ర క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి శ్రీ వాకిటి శ్రీహరి అన్నారు. తెలంగాణ రాష్ట్ర క్రీడా శాఖ తెలంగాణ స్పోర్ట్స్ అథరిటీ ఆధ్వర్యంలో ఈరోజు హైదరాబాదులో జరిగిన ఒలంపిక్ అసోసియేషన్ మరియు క్రీడా సంఘాల సమన్వయ సమావేశం లో ఆయన ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ, మండల అసెంబ్లీ నియోజకవర్గం జిల్లా స్థాయి రాష్ట్రస్థాయిలో 44 క్రీడాంశాల్లో 5అంచల్లో జరుగుతున్న క్రీడా పోటీలు విజయవంతం కావాలంటే క్రీడా సంఘాల భాగస్వామ్యం తప్పనిసరి అని అన్నారు. దాదాపు దశాబ్ద కాలం పాటు నిర్లక్ష్యానికి గురైన క్రీడారంగం సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో రెండేళ్లలోనే రెట్టింపు అభివృద్ధి వైపు కొనసాగుతుందని అన్నారు.వివిధ క్రీడా సంఘాలు వివిధ జిల్లా సంఘాలునిర్వహించే క్రీడా కార్యక్రమాలలో పాల్గొనడానికి రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా పర్యటిస్తూ గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు స్పోర్ట్స్ అథరిటీ చైర్మన్ శివసేనారెడ్డి మాట్లాడుతూ,గత సంవత్సరం నిర్వహించిన సీఎం కప్ 2024 విజయవంతంలో క్రీడా సంఘాల సహకారం ఎంతో ఉందని అదే క్రీడా స్ఫూర్తితో క్రీడా సంఘాలు తమ సొంత కార్యక్రమంలా భావించి సహకరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారులు మరియు తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు ఏపీ జితేందర్ రెడ్డి మాట్లాడుతూ, సీఎం కప్ 2025 నిర్వహణలో జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ సభ్యులు క్రియాశీలకంగా పాల్గొంటారని తెలిపారురాష్ట్రంలో వివిధ క్రీడా సంఘాలు ఎదుర్కొంటున్న సమస్యలపై మంత్రిగారి సమక్షంలో ఇంకో ప్రత్యేక సమావేశాన్ని త్వరలో నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథరిటీ మేనేజింగ్ డైరెక్టర్ సోనీ బాలాదేవి ఒలంపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎస్ వేణుగోపాల చారి,కార్యదర్శి మల్లారెడ్డి కోశాధికారి సతీష్ గౌడ్ వివిధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు మరియు స్పోర్ట్స్ అథరిటీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# దశలవారిగా ఆందోళన...పోరాటాలు

## హమాలీల రక్షణ కోసం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

**ఈనెల 19న తహశీల్దార్ కార్యాలయాలు, ఫిబ్రవరి 9న జిల్లా కలెక్టరేట్ల వద్ద ధర్నాలు**

**అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఛలో హైదరాబాద్**

**అక్షరకలం నల్గొండ**



రాష్ట్రంలోని హమాలీ కార్మికుల సంక్షేమం కోసం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా దశలవారిగా ఆందోళనలు...పోరాటాలు నిర్వహించడం జరుగుతున్నదని తెలంగాణ ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య తెలిపారు. శనివారం నల్లగొండ పట్టణ ఎగుమతి దిగుమతి హమాలి నెహ్రూ గంజ్ కార్యాలయం ముందు సంతకాల సేకరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ హమాలీలు వ్యవసాయ మార్కెట్, కూరగాయలు, పండ్ల మార్కెట్, ఎఫ్సిఐ, సిమెంట్, గోదాములో సివిల్ సప్లై, జిసిసి, బేవరేజస్, బజారు ముఠా, ఐకెపి, హమాలీలు, గ్రామీణ హమాలీలు, రైస్ మిల్, ఆయిల్ మిల్, రైల్వే, ఆర్టీసీలో పనిచేసే హమాలీందరి సంక్షేమం కోసం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి, సంక్షేమ పథకాలు అమలు చేసి పేద హమాలీందరిని ఆదుకోవాలని కోరారు. హమాలీలు తమ ఒంటిపై బరువులు మోసి ఎగుమతులు దిగుమతులు చేసి ఈ సమాజానికి అన్ని రకాల సరుకులను అందిస్తూ సమాజాభివృద్ధిలో పారిశ్రామిక ఉత్పత్తి రంగాలలో కీలక భూమిక పోషిస్తున్నారు. ఇంత చాకిరి చేసిన వీరికి ప్రభుత్వం నుండి పిఎఫ్, ఈఎస్ఐ, బోనస్, ప్రమాద బీమా, ఆరోగ్య భీమా వంటి చట్టబద్ధహక్కులు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. 30, 40 సంవత్సరాలు మూటలు మోసి ముసలితనం వచ్చిన తర్వాత వారికి ఎలాంటి భద్రత ఈ ప్రభుత్వాలు కల్పించడం లేదు. 55 సంవత్సరాల వయసు పైబడిన హమాలిందరికీ కనీసం రూ.9000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హమాలీల సమస్యల పరిష్కారం కోసం దశల వారిగా ఆందోళనలు జనవరి 5 నుండి జనవరి 18 వరకు సంతకాల సేకరణ చేయాలని, జనవరి 19న తహశీల్దార్ కార్యాలయాలు, ఫిబ్రవరి 9న జిల్లా కలెక్టరేట్ల వద్ద ధర్నాలు నిర్వహించాలని, అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఛలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. హమాలీల శ్రమతో ప్రభుత్వానికి ప్రభుత్వ (ప్రైవేట్ మార్కెట్లు ఎఫ్సిఐ, సివిల్ సప్లై బేవరేజ్, కోల్డ్ స్టోరేజ్ నుండి కోట్ల రూపాయల ఆధాయం ప్రభుత్వానికి వస్తున్నా హమాలీల సంక్షేమానికి నిధులు కేటాయించకపోవడం అన్యాయం. ఐకెపి కొనుగోలు కేంద్రాలలో పనిచేస్తున్న హమాలీలకు రైతుల నుండి కాకుండా ప్రభుత్వమే నేరుగా బిల్లులు చెల్లించాలి. హమాలీలు లోడింగ్ అన్ లోడింగ్ చేస్తున్నప్పుడు నెట్స్ కడుతున్నప్పుడు ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయినా కాళ్ళు, చేతులు, నడుములు విరిగిన ఆదుకునే దిక్కులేదు. ప్రభుత్వం నుండి ఎలాంటి ఆర్థిక సహాయం అందించడం లేదన్నారు. హమాలీల రక్షణ కోసం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు కోసం ప్రభుత్వం వెంటనే హమాలీలతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి హమాలీల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నల్లగొండ పట్టణ కన్వీనర్ అవుట రవీందర్, పట్టణ నాయకులు గంజి రాజేష్, హమాలి యూనియన్ కార్యదర్శి బొమ్మకంటి లక్ష్మీపతి, వీరబాబు, దూదిమెట్ల వెంకన్న, కృష్ణయ్య,గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలు విక్రయిస్తున్న ధాబా నిర్వాహకుడు అరెస్ట్

## ఈగల్ టీం తో చాకచక్యంగా పట్టుకున్న చిట్యాల పోలీసులు

**9 కిలోల ఓపియం, స్వాధీనం**

**అక్షర కలం : చిట్యాల**



నల్గొండ జిల్లా చిట్యాల పట్టణ శివారులో ఉన్న ఒక దాబాలో ఓపియం మాదకద్రవ్యాలు విక్రయిస్తున్న ధాబా నిర్వాహకున్ని చిట్యాల పోలీసులు ఈగల్ టీం సహాయంతో చాకచక్యంగా పట్టుకున్నారు. ఈ సందర్భంగా నల్గొండ డిఎస్పి కే శివరాం రెడ్డి మాట్లాడుతూ నల్గొండ జిల్లా చిట్యాల పట్టణ శివారులో జాతీయ రహదారి 65 పై ఉన్న దూన్ పంజాబీ దాబా లో ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని డెహ్రాడూన్ కు చెందిన దాబా యజమాని గుర్నిత్ సింగ్ గత కొంతకాలంగా నిషేధిత మాదకద్రవ్యమైన ఓపియం పాపి హస్క్ ఉందని దానిని దాబాలోని కస్టమర్లకు విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నాడని వచ్చిన సమాచారం తో చిట్యాల ఎస్ఐ మామిడి రవికుమార్ సిబ్బందితో కలిసి శుక్రవారం రాత్రి సుమారు 10 గంటలకు దాబాకు వెళ్లి యజమాని గుర్నిత్ సింగ్ నిషేధిత ఓపియం పాపి హస్క్ ను వాహనదారులకు విక్రయిస్తుండగా పట్టుకున్నారు అని అనంతరం ఎస్సై మామిడి రవికుమార్ దాబా యజమానిని విచారించగా సులభంగా డబ్బు సంపాదించేందుకు గాను జాతీయ రహదారిపై వెళుతున్న లారీ డ్రైవర్ల నుండి తాను ఓపియం పాపి హస్కును ఒక్క కిలో 1800 రూపాయలకు కొనుగోలు చేసి దానిని తిరిగి కిలో 6000 రూపాయలకు అమ్ముతున్నట్లు ఒప్పుకున్నాడని తెలిపారు. కొద్దిరోజుల క్రితం 10 కిలోల ఓపియం పాపి హస్క్ కొనుగోలు చేసి అందులో సుమారు ఒక కిలో కస్టమర్లకు విక్రయించి మిగిలిన 9 కిలోల ఓపియం పాపి హస్కును డాబా లోని తన గదిలో దాచి పెట్టినట్లు తెలిపారు. దాబా యజమాని నుండి 54000 రూపాయల నగదు, 9 కిలోల ఓపియం పాపి హస్క్, ఒక స్మార్ట్ ఫోన్ స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. నల్గొండ డిఎస్పి కే శివరాంరెడ్డి పర్యవేక్షణలో నార్కెట్పల్లి సీఐ కే నాగరాజు ఆధ్వర్యంలో ఎస్సై ఎం రవికుమార్ మరియు స్టేషన్ సిబ్బంది లు చేసిన పనికి డిఎస్పి వారిని అభినందించారు..



## మాదకద్రవ్యాలుపై ఉక్కు పాదం : డి.ఎస్.పి శివరాం రెడ్డి

అక్రమ మాలికద్రవ్యాల ను సరఫరా చేసిన అమ్మిన వారి పైన వినియోగించిన వారిపై వదిలిపెట్టబోమని మారకద్రవ్యాలపై పోలీసు వ్యవస్థ ఉక్కు పాదంతో అంచివేసేందుకు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు .గంజాయి సరఫరా అమ్మే వ్యక్తులపైనే కాకుండా సేవించే వ్యక్తుల పైన కూడా చట్టపరమైన శిక్షలు తీసుకుంటామన్నారు. మాదక ద్రవ్యాల ఎవరైనా విక్రయించిన సేవించిన 100 నెంబర్ కు గాని లేదా 8712670266 నెంబర్కు గాని సమాచారం అందించినట్లయితే వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.. ఈ సమావేశంలో నార్కెట్పల్లి సీఐ కే నాగరాజు, చిట్యాల ఎస్ఐ మామిడి రవికుమార్, మునుగోడు ఎస్సై ఇరిగి రవి సిబ్బంది పాల్గొన్నారు..

# మందమర్రి ఏరియాను సందర్శించిన డైరెక్ట్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ కె. వెంకటేశ్వర్లు




**మందమర్రి/ చెన్నూరు జనవరి 10 అక్షర కలం ప్రతినిధి:-**

మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ తో కలిసి డైరెక్ట్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ కె. వెంకటేశ్వర్లు కే కే ఓసి లో జరుగుతున్న రైల్వేసైడింగ్ పని స్థలాలను శనివారం పరిశీలించారు. రైల్వే సైడింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని డైరెక్టర్ అన్నారు. సంబంధిత అధికారులకు తగు సూచనలు సలహాలు తెలియచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ప్రతి ఒక్కరూ అంకితభావంతో కృషి చేసినప్పుడే లక్ష్యాలను చేరుకోవడానికి మార్గం సులువవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం జీ.ఎల్ ప్రసాద్, సివిల్ ఎస్.ఈ శ్రీధర్, ఏరియా సర్వే ఆఫీసర్ దేశాయి, సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# పండుగలు మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలు.. ప్రధానోపాధ్యాయురాలు ప్యారి బేగం

**యాదాద్రి భువనగిరి అక్షరకలం**



మనం సంతోషంగా, ఉత్సాహంగా జరుపుకునే పండుగలు మన సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపాలని గోల్కొండ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్కే ప్యారీ బేగం అన్నారు. శనివారం యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట గ్రామంలోని




గోల్కొండ ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేసి ఆమె మాట్లాడారు. ప్రతి సంవత్సరం జనవరి నెలలో జరుపుకునే సంక్రాంతి సంబరాలు గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు, కూలీలకు గొప్ప పండుగ అని ఆమె అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ షేక్ ఉస్మాన్ షరీఫ్ మాట్లాడుతూ ముగ్గుల పోటీలు, కబడ్డీ పోటీలు మనలోని ప్రతిభను వెలికి తీస్తాయన్నారు. ఈ పోటీల్లో విద్యార్థులు, వారి తల్లితండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు .ముగ్గుల పోటీల్లో మొదటి విజేత బి. లక్ష్మి, రెండవ విజేత బి. సంధ్య, మూడవ విజేత జి. రజిత, కబడ్డీ పోటిల్లో ప్రణిత టీమ్, లావణ్య టీమ్ విజేతలుగా నిలిచారు. ఈ కార్యక్రమం పాఠశాల డైరెక్టర్ షేక్ ఉస్మాన్ షరీఫ్, కరెస్పాండెంట్ షేక్ మంజు బాబా, గోల్కొండ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పేరెంట్స్ పాల్గొన్నారు.

# టీఎస్ యుటిఎఫ్ ఎంజెపి వింగ్ రాష్ట్ర కార్యదర్శిగా కొండ్రుపల్లి శ్రీను ఎంపిక



**అక్షరకలం నల్గొండ**

టీఎస్ యుటిఎఫ్ ఎంజెపి వింగ్ రాష్ట్ర కార్యదర్శిగా కొండ్రుపల్లి శ్రీను ఎంపికయ్యారు.టిఎస్ యుటిఎఫ్ ఎంజెపి వింగ్ రాష్ట్ర కమిటీ సభ్యుల సూచన మేరకు యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ ఆమోదంతో మహాత్మ జ్యోతిరావు పూలే కొల్లి ముంతల పహాడ్ గురుకుల పాఠశాలలో టీజీటీ భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులగా పనిచేస్తున్న కొండ్రపల్లి శ్రీను ను టీఎస్ యుటిఎఫ్ ఎంజెపి వింగ్ రాష్ట్ర కార్యదర్శిగా ఎంపిక చేసారు.

# ఆల్ ఇండియా వెలమ అసోసియేషన్ విద్యాదాన నిధి కమిటీ ఆధ్వర్యములో పద్మనాయక వెలమ పేద విద్యార్థిని విద్యార్థులకు స్కాలర్ షిప్ చెక్కుల పంపిణీ..

**అక్షరకలం హైదరాబాద్**

హిమాయత్ నగర్, హైదరాబాద్ నందు వెల్మ అసోసియేషన్ భవనంలో శ్రీ కృష్ణమనేని పాపారావు గారు అధ్యక్షులుగా పెద్ద ఎత్తున 2025-26 విద్యా సంవత్సరానికి గానూ ఈ సారి




1 కోటి 5 లక్షల రూపాయలు సాంక్షన్ చేసినారు . పేద మరియు తండ్రిని కోల్పోయిన సుమారు 525 మంది పద్మనాయక వెలమ విద్యార్థిని విద్యార్థులకు స్కాలర్ షిప్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సమావేశములో విద్యా దాన నిధి కమిటీ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# సదాశివపేట ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడం కంటే మించిన సంతోషం నాకు లేదు

## సదాశివపేటలో ఇంటి జాగా లేని వారందరికీ ఇళ్ల స్థలాలు అందించే బాధ్యత నాది

## జగ్గారెడ్డిగా నేను మాట ఇస్తున్నాను

## సిద్ధాపూర్ లో ఇందిరమ్మ ఇళ్ల స్థలాల పరిశీ లించి, ఇంటి స్థలం లేని పేదలతో సమావేశమైన జగ్గారెడ్డి, నిర్మల

**సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..**





2013 లో ఉమ్మడి రాష్ట్రం లో కిరణ్ కుమార్ రెడ్డి హయాం లో సదాశివపేట పట్టణం లో ఇళ్ల స్థలాలు లేకుండా కిరాయి ఇళ్లలో ఉన్న పేదలకు 182 ఎకరాల లో ఇళ్ల స్థలాలు ఇచ్చాంరైతుల నుండి మూడు లక్షల కు ఎకరా చొప్పున కొని భూమి ఇచ్చిన 222 మంది రైతులకు సైతం ఇళ్ల స్థలాలు ఇచ్చినం సదాశివపేట పట్టణ వాసుల తో పాటు, సదాశివ పేట మండలం లోని పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చాం ఒక్కొక్కరికి 80 గజాల చొప్పున 5300 మందికి పట్టలిచ్చిన2014 లో కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాడు, సంగారెడ్డి లో టీ అర్ ఎస్ ను గెలిపించారు రాష్ట్రం లో అధికారం లో లేదు, నేను ఎమ్మెల్యే గా లేను పవర్ లేదు నేను ఇచ్చిన సమయం లోనే కబ్జాలోకి రండి అని చెప్పిన ఎవరు రాలేదు. టీ అర్ ఎస్ హయాం లో ఈ ప్లాట్ల వద్దకు పట్టా దారులు వస్తె పోలీసులతో బెదిరించి వెళ్లగొట్టారుపవర్ లేకపోవడంతో నేను ఏం చేయలేకపోయిననేను రాజకీయాల లో ఉంటా... కానీ ఎమ్మెల్యే గా పోటీ చేయ, నేను ఓట్లు అడగ,ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తో ఏడాది కింద మాట్లాడా, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో , కలెక్టర్ల తో మాట్లాడిన నెల రోజుల కింద కలెక్టర్ తో సమావేశమైనఈ పది సంవత్సరాలు టీ అర్ ఎస్ హయాం లో మీకు ప్లాట్ల కోసం ఇచ్చిన భూమి 180 ఎకరాలు లలో 52 ఎకరా లు డబుల్ బెడ్ రూం లకు మీ సదాశివపేట లీడర్ ఇచ్చిండు 50 ఎకరాల్లో కట్టిన డబుల్ బెడ్ రూం లలో కేవలం 320 మంది కి ఇచ్చారు 80 గజాల చొప్పున 50 ఎకరాల్లో 2011 మంది కి ఇవ్వొచ్చు... అదే జా గా లో 50 ఎకరాల్లో 320 మందికి ఇచ్చినడు... మీ సదాశివపేట లీడర్మీ ఊరు లీడర్ కు, హరీష్ రావు కు తెలివి లేదు 10 ఎకరాల్లో మైనా ర్టి కాలేజీ, 10 ఎకరాలలో గ్రౌండ్ , 10 ఎకరాలు ఖాళీ గా ఉంది5300 మందికి సర్టిఫికెట్లు ఉన్నాయి..మీ ఊరు లీడర్, హరీష్ రావు కలిసి చేసిన తప్పిదానికి 180 ఎకరాలకు ఇప్పుడు 88 ఎకరాలు మిగిలింది.ఉన్న 88 ఎకరాల్లో స్కూల్ కు, దవాఖాన కు , మూడు మతాల ఆలయాలకు జాగా పోను 36 ఎకరాలు మిగిలింది 36 ఎకరాల్లో 2011 మందికి 80 గజాల చొప్పున వస్తది2011 మందికి ఇక్కడ భర్తీ చే సే అవకాశం ఉంది. కేవలం సదాశివపేట పట్టణానికి చెందిన వారికి మాత్రమే ఇస్తాంఇంకా మిగిలిన వారికి ఇళ్ల స్థలాలు కావాలంటే 100 ఎకరాలు కావాలి వ్యవసాయం చేయని, పంటలు పండని బీడు భూమి చూడమని, అధికారులకు, నాయకులకు చెప్పిగతం లో సర్టిఫికెట్ ఉన్న వారికి ,. ఇంటి స్థలం ఉన్నవారికి ఫస్ట్ ప్రయారిటీ, ఆ తర్వాత మిగతా వారికి...ఇదివరకే స్థలం ఉన్నవారికి స్వయాన నేను రికమెండ్ చేసిన ఇవ్వద్దని కలెక్టర్ కు చెప్పిన ఈ స్థలం లో రోడ్లు, కరెంట్ స్థంబాలు ఏపిస్తాసదాశివపేట పట్టణం లో గతం లో సర్టిఫికెట్ లు ఇచ్చిన వారందరికీ ఇంటి స్థలం వస్తదిఇది జగ్గారెడ్డి మాట... జగ్గారెడ్డి మాట ఇస్తే... అయ్యి తీరుతుందిమిగిలిన వారికి సదాశివ పేట ఐబి వెనుకాల వెంకటా పూర్ రోడ్ లో భూమి చూడమని అధికారులకు చెప్పిన, అక్కడ కేటాయిస్తాఇప్పుడు స్థలాలు ఇస్తా, వచ్చే ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపిస్తా కులాలు, మతాలకు అతీతంగా ఇల్లు లేని పేదలకు ఇంటి స్థలాలు ఇస్తాం సగటు మనిషి నెలకు లక్ష రపాయ లు, నెలకు కోటి రూపాయలు సంపాదించిన సరే రోజుకు 100 రూపాయల తిండి కంటే ఎక్కువ తినలేరుసామాన్య లు పేదల బతుకులే సంతోషం, ఎద్దైన తినగలంకోటీశ్వరుడికి కోడి తింటే అరగదు. మీకు ఇళ్ల స్థలం ఇస్తే నెలకు ఐదువేల కిరాయి తప్పుతదిజగ్గారెడ్డి గా నేను ఇచ్చిన మాట అమలవుతుంది పట్టా సర్టిఫికెట్లు లేనివారికి సైతం దరఖాస్తు చేసుకుంటే ఇంటి స్థలం ఇస్తాం 2012 లో ఐదువేల మందికి ఇంటి స్థలాలు ఇస్తే2014 లో ఎమ్మెల్యే గా పోటీ చేసినప్పుడు సదాశివపేట టౌన్ లో నాకంటే టీ అర్ ఎస్ పార్టీ కి మూడువేల ఓట్లు ఎక్కువ ఇచ్చారునేను ఆ రోజు గెలిచి ఉంటే, మీరు మీ ప్లాట్ల లో కబ్జా లో ఉండేవారు కదా?2018 లో ఎమ్మెల్యే గా గెలిచిన, అప్పుడు కూడా సదాశివపేట లో నాకంటే 3 వెలు ఎక్కువ మెజారిటీ ఇచ్చారుమొన్న ఎన్నికల్లో నేను నిలబడా అన్నా, అయినా నిలబెట్టారు, మొన్న ఎన్నికల్లో సైతం నాకంటే టీ అర్ ఎస్ కు ఆరువేల మెజారిటీ ఎక్కువ ఇచ్చనరుమీరు ఈ మూడు ఎన్నికల్లో జాగ్రత్తగా ఉంటే మీ ప్లాట్ల మీకు వచ్చేవి కదా మీ ఓటు మీ బలం.... మీ ఓటు ను పైసల కో , మందు కో అమ్ముకోకుండ, మీ బతుకు దెరువు కోసం వాడుకోండి.పదేళు ్లగా మీరు ఎదురు చూస్తున్న ప్లాట్లు, రెండు నెలల్లో వస్తాయిఇదే జాగ లో మీకు స్థలాలు ఇచ్చి మీతో కలిసి భోజనం చేస్తా 2011 మందికి ఇక్కడా మిగతా వారికి వెంకటాపూర్, నిజాం పూర్ రోడ్లో ఇస్తామీకు టౌన్ లో 60,70 గజా ల్లో ప్లాట్ ఉంటే ఇందిరమ్మ ఇల్లు ఇస్తాంఇందిరమ్మ ఇళ్లు కొత్తగా దరఖాస్తు చేసుకునే వాళ్ళు 20 వ తేదీ తర్వాత మున్సిపల్ కమిషనర్ కు దరఖాస్తు చేసుకోండి.నా పదేళ్ల కోరిక ఇది, పదేళ్ల నుండి ఈ రోజు కోసం ఎదురచూస్తున్న .. మీ అందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వడ మే ఆనందం... అంతకంటే ఎక్కువ ఆనందం నాకు లేదుఅని జగ్గారెడ్డి అన్నారు.

# రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం




## డెక్కన్ టోల్ ప్లాజా లిమిటెడ్ ఆధ్వర్యంలో వాహనదారులకు విస్తృత ప్రచారం

**సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..**

జాతీయ రహదారి భద్రతా మాసోత్సవంలో భాగంగా డెక్కన్ టోల్ ప్లాజా లిమిటెడ్ (డీటీపీఎల్ ) ఆధ్వర్యంలో శనివారంజాతీయ రహదారి--65పై ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనదారుల కోసం విస్తృత స్థాయిలో రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వాహనదారులు తప్పనిసరిగా పాటించాల్సిన రోడ్డు భద్రతా నియమాలు, ట్రాఫిక్ నిబంధనల ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగం, వేగ నియంత్రణ, మద్యం సేవించి వాహనం నడపకూడదనే అంశాలపై ప్రత్యేకంగా వివరించారు.అవగాహన కార్యక్రమంలో భాగంగా వాహనదారులకు ఫ్లయర్లు, స్టిక్కర్లు పంపిణీ చేశారు. అలాగే రాత్రి వేళల్లో వాహనాలు స్పష్టంగా కనిపించేలా మూడు చక్రాల ఆటోలు, ట్రక్కుల వెనుక భాగాలకు రెట్రో-రిఫ్లెక్టివ్ టేప్‌ను అమర్చారు. ఇది రోడ్డు ప్రమాదాలను నివారించడంలో కీలకంగా ఉపయోగపడుతుందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మోటార్ వాహన తనిఖీ అధికారి నరేందర్ పాల్గొని, రోడ్డు భద్రతకు సంబంధించిన విలువైన సూచనలు అందించారు.డీటీపీఎల్ సిబ్బంది సమన్వయంతో నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమం రహదారులను మరింత సురక్షితంగా మార్చే దిశగా తీసుకున్న కీలక ముందడుగుగా నిలుస్తుంది. రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా భవిష్యత్తులో కూడా ఇలాంటి అవగాహన కార్యక్రమాలను కొనసాగిస్తామని డీటీపీఎల్ ప్రతినిధులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో డీటీపీఎల్ మేనేజర్లు విజయేందర్ రెడ్డి, నాగరాజు, సిద్ధూ తో పాటు సిబ్బంది, పాల్గొన్నారు.



# నర్సంపేట నియోజకవర్గంలో కాషాయ జెండా ఎగురేస్తాం గోగుల రాణా ప్రతాప్

**నర్సంపేట ( జనవరి 10 , అక్షర కలం)**



నర్సంపేట నియోజకవర్గంలోని చంద్రయ్య పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు జర్పుల వీరన్న మరియు మాజీ ఎంపిటీసి భాషబోయిన రాజుతో



పాటు 30 కుటుంబాలు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్ అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్ష్యంలో శనివారం బీజేపీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూబిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మోసపూరిత హామీలపై విసుగు చెంది, దేశ ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశ పెట్టిన కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై రాబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీ మాత్రమే ప్రత్యాయమని గ్రహించి పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నారన్నారు. ప్రజలకు అమలు కానీ హామీలు ఇచ్చి మోసం చేస్తున్నా రెండు పార్టీలకు రాబోయే ఏంపిటీసి , జెడ్పీటీసి మరియు మున్సిపాలిటీ ఎన్నికల్లో బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్రారెడ్డి బీజేపీ సీనియర్ నాయకులు కూనమళ్ళ పృథ్వి రాజ్ , మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి రాము, మండల ఉపాధ్యక్షులు దుంక దువ్వ మహేష్, బోయిని సుధాకర్, మరియు పాల్గొన్నారు.

# 24 గంటల్లో హామీని పూర్తిచేసిన ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్

**నాంపల్లి: అక్షరకలం**



ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఇచ్చిన హామీని 24 గంటల్లోనే పూర్తి చేసి తన మాటను నిలుపుకున్నారు ఈ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ ఈ ఎల్ వి భాస్కర్. శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం లో కళాశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న నీటి సమస్యను కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు, విద్యార్థులు ఈ ఎల్ వి భాస్కర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఒక్క రోజులోనే మీ సమస్యను పరిష్కరిస్తానని విద్యార్థులకు ఇచ్చిన హామీ లో భాగంగా శనివారం బోరుబండిని పంపించి కళాశాలలో 300 ఫీట్ల మేర బోరును వేయించారు. నీరు సమృద్ధిగా పడటంతో కళాశాల సిబ్బంది, ఫౌండేషన్ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. కళాశాల ప్రిన్సిపల్ , సిబ్బంది ఈ ఎల్ వి భాస్కర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు దామెర సహదేవ్, పానగంటి మహేష్ గౌడ్, తల్లోజు ప్రవీణ్ , నలిమెల నరేష్, కళాశాల అధ్యాపకులు, మొగుదల నరసింహ, ఎండీ జానీ తదితరులు పాల్గొన్నారు

# మాంటిసోరి పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు



**మందమర్రి/ చెన్నూరు జనవరి 10 అక్షర కలం ప్రతినిధి:-**

పట్టణంలోని మాంటిసోరి ఉన్నత పాఠశాలలో సంక్రాంతి సెలవులు ప్రారంభానికి చివరి రోజైన శనివారం ముందస్తు సంక్రాంతి పండుగ వేడుకలను విద్యార్థులతో కలిసి పాఠశాల సిబ్బంది పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పి. శ్రీనివాస్ మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ముందస్తు సంక్రాంతి వేడుకలను నిర్వహించుకోవడం జరిగిందని, వేడుకల్లో భాగంగా చిన్నారులకు విద్యార్థులకు వివిధ వేషధారణలు వేయించి ఆనందోత్సవాల మధ్య సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఈ వేడుకల్లో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# చైనా మాంజా విక్రయించిన వినియోగించిన చర్యలు: పోలీస్ కమిషనర్

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**



పక్షులతో పాటు, ప్రజలకు ప్రమాదకరంగా మారిన చైనా మాంజాను ఎవరైనా విక్రయించిన, వినియోగించిన వారి పట్ల కఠినంగా వ్యవహారిస్తూ చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. సంక్రాతి పండుగ సమిపిస్తున్న వేళ యువత గాలి పటాలను ఎగురవేసేందుకు సిద్ధమవుతున్న తరుణంలో యువత అధికంగా చైనా మాంజా ఉపయోగించి గాలి పటాలను ఎగుర వేయడం ఆసక్తి కనబరుస్తారు. కాని యువత వినియోగించే చైనా మాంజా ( సింథటిక్ దారం, గాజు పొడి) చాలా ప్రమాదకమని, ఈ దారాన్ని ఉపయోగించడం ద్వారా పక్షుల గొంతు, రెక్కలు తెగిపోవడం, మనుషులకు గాయాలు కావడం జరుగుతుంది.ఎవరైనా చైనా మాంజా విక్రయించిన వినియోగించిన జైలు శిక్ష పడే అవకాశం ఉందన్నారు. చట్టవిరుద్ధమైన చైనా మాంజా నియంత్రణ కై ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఎవరైనా చైనా మాంజా విక్రయాలకు పాల్పడితే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.

# న్యూ సెంచరీ హై స్కూల్లో సంక్రాంతి సంబరాలు





**అక్షర కలం/ బూర్గం పహాడ్**

మండల కేంద్రంలోని న్యూ సెంచరీ హై స్కూల్లో అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు శుక్రవారం పాఠశాల ఆవరణలో కరస్పాండెంట్ ఆశిక్ లైక్ ఆధ్వర్యంలో సంక్రాంతి శోభ ఉట్టిపడేలా కొబ్బరి ఆకులతో చెరుకుగడలతో సుందరంగా అలంకరించారు. తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాలు లో భాగంగా సంక్రాంతి కి ముగ్గులు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. అదే ముగ్గులు పాఠశాల ఆవరణలో విద్యార్థినీలు గ్రూపులుగా రంగురంగుల రంగవల్లికలతో అలంకరించారు .గొబ్బెమ్మలతో, కుండమీద పాలమీగడ పొంగు చెరుకు గడల తో గాలిపటాలతో అందంగా అలంకరించారు. ముగ్గుల పోటీల లో పోటాపోటీగా పాల్గొన్న విద్యార్థినీలకు ప్రత్యేక బహుమతులు అందించారు. విద్యార్థులు వివిధ వేషధారణలతో అలరించారు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ,ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## సిద్ధారం గ్రామం లో కరెంట్ సమస్యల పరిష్కారానికి విద్యుత్ అధికారుల ప్రజా బాట.

**అక్షర కలం/ సత్తుపల్లి**




సత్తుపల్లి మండల పరిధిలో ని సిద్ధారం గ్రామం లో గ్రామపంచాయతీ కార్యాలయం నందు విద్యుత్ సమస్యల పరిష్కారం కొరకు విద్యుత్ అధికారులు ప్రజా బాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గ్రామంలో ఎవరికైనా విద్యుత్ సమస్యలు వుంటే పరిష్కరింస్తామని విద్యుత్ అధికారులు తెలిపారు. గ్రామం లో విద్యుత్ ట్రాన్స్ పామ్ ఏర్పాటు తో లో వాల్టేజ్ సమస్య ను పరిష్కరిస్తామని మరియు విద్యుత్ వైర్ల లైన కు చెట్లు తొలిగించాలని చూసించారు. ఈ కార్యక్రమం లో విద్యుత్ అధికారులు యల్ ఐ శ్రీనివాసరెడ్డి, లైన్ మెన్ చంద్రశేఖర్ , సిద్ధారం గ్రామం సర్పంచ్ తోటకూర మధు, ఉప సర్పంచ్ నడకుదురు రాంబాబు, మరియు మోరంపూడి సాంబశివరావు, రాంబాబు, లింగారెడ్డి రామారావు, రాయి రామారావు రైతు లు గ్రామస్తులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

# బ్రిడ్జిని గాలికి వదిలేస్తారా ..

# సిపిఐ. ఎంఎల్. (మాస్ లైన్)

**అక్షర కలం /భద్రాచలం**




దుమ్ముగూడెం మండలం సింగవరం బ్రిడ్జిని గాలికి వదిలేస్తారా అధికారుల తీరును బ్రిడ్జి వద్ద నిరసన ధర్నా తెలిపిన సిపిఐ ఎంఎల్ మాసులెన్ ఎన్ లక్ష్మీపురం సింగవరం నిమ్మలగూడెం వైట్ నాగారం గ్రామాల మధ్యలో గత ఆరు సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ ఆదివాసి గిరిజన గ్రామాలకు వ్యవసాయం చేసుకునేందుకు ఆధారమైనటువంటి ఈ సింగవరం బ్రిడ్జిని టిఆర్ఎస్ ప్రభుత్వంలో నిర్మించారు అదే ప్రభుత్వంలో కూలిపోయింది అప్పుడున్న మంత్రులు ఎమ్మెల్యేలు శంకుస్థాపన చేయడం ఆ గ్రామాలకు తిరిగి ప్రజలకు హామీలు ఇవ్వడం తప్ప చేసింది ఏమీ లేదు ఇప్పుడున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రపంచ అందాల పోటీలు పెట్టి కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నాయి ఈ బ్రిడ్జి నుండి చతీష్ గడ్ ఒరిస్సా పైడిగూడెం చింతకొప్ప నుండి ఇదే బ్రిడ్జి మీద భద్రాచలానికి వెళుతుంటాయి సింగారం నుంచి వ్యవసాయానికి రైతులు బందారుగూడెం తూరుబాక చుట్టూ తిరిగి గుట్టమీద వైట్నాగారం నుండి మందు కట్టలు కూలీలు వర్షాకాలం అనేకఇబ్బందులుఎదుర్కొంటున్నారు నిమ్మలగూడెం ప్రజలు ఎన్ లక్ష్మీపురం ప్రజలు పది కిలోమీటర్లు తిరిగి లక్ష్మీనగరం ముప్పై కిలోమీటర్లు వెళ్లాల్సి ఉంటుంది నరసాపురం ప్రాథమిక ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లాలంటే చుట్టూ తిరిగి ఇరవై కిలోమీటర్లు చుట్టూ తిరిగి వెళ్ళాల్సి ఉంటుంది ఈ విషయం అధికారుల దృష్టిలో ఉన్నప్పటికీ చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు ఇప్పటికైనా అధికారులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ భద్రాచలం గిరిజన అభివృద్ధి అధికారి ఐటీడీఏ పీవో ప్రత్యేక దృష్టి పెట్టి ఈ బ్రిడ్జినిపిల్లలతో లచ్చిగూడెం నారాయణరావుపేట బ్రిడ్జిలు కట్టినట్టు ఈ బ్రిడ్జిని కూడా నిర్మించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ డివిజన్ నాయకులు సాయన్న, డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పాయం శివ, బుద్దుల ప్రసాదు,వరుస భద్రయ్య,గడ్డం వెంకటేశ్వర్లు, నక్క హరిబాబు, సరియెం వీరన్న, కాటే బోయిన శివ, తదితరులు పాల్గొన్నారు

# సరిహద్దు పోలీస్ స్టేషన్ల పరిధిలో పటిష్టమైన నిఘా ఏర్పాటు, ..ఎస్పీ. రోహిత్ రాజ్

**అక్షర కలం/భద్రాచలం**




పేకాట,కోడిపందాలు నిర్వహించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శనివారం తన కార్యాలయం నుండి ఒక ప్రకటనను విడుదల చేశారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నిరంతర వాహన తనిఖీలు,సరిహద్దు ప్రాంతాల్లో గుర్తించబడిన కొన్ని ప్రదేశాలలో గస్తీని ముమ్మరం చేయడం జరిగిందని తెలిపారు.ఆంధ్రప్రదేశ్,ఛత్తీస్గడ్ రాష్ట్రాల సరిహద్దుగా గల జిల్లాలోని పోలీస్ స్టేషన్లలో పనిచేసే అధికారులకు కచ్చితమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందని అన్నారు.పట్టుబడిన నిందితులపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే అధికారులందరికి ఆదేశాలివ్వడంజరిగిందన్నారు.అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వారి గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు.సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఆయనతెలియజేశారు.

# చల్ల సముద్రం పంచాయితి లో కబడ్డీ, వాలీబాల్, ముగ్గుల పోటీలను ప్రారంభించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు భూక్య సంజీవ నాయక్.

**అక్షర కలం / ఇల్లెందు.**




ఇల్లందు మండలం ఉమ్మడి చలసముద్రం పంచాయతీ పరిధిలో సంక్రాంతి పండుగ సందర్భంగా కబడ్డీ వాలీబాల్ ముగ్గుల పోటీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు భూక్య సంజీవ్ నాయక్ తో పాటు టీ బి జీ ఎస్ కె డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎస్ రంగనాథ్ తొ కలసి ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ముకుందాపురం సర్పంచ్ వేప శంకర్ , ఉప సర్పంచ్ గుగ్గిళ్ళ నరేష్ , ధనియాలపాడు సర్పంచ్ సనప సావిత్రి , ఉపసర్పంచ్ ఆంబోత ఆంజనేయులు ,మామిడి గుండాల సర్పంచ్ చెట్టి రమణ, కిషన్ నాయక్, తుమ్మలపల్లి ప్రసాద్, అనిల్ రెడ్డి, డాక్టర్ యాకుబ్, శోభన్ బాబు, మండల నాయకులు మూలగుండ్ల ఉపేందర్ రావు లలిత్ కుమార్ పాసి, ఫైనాన్స్ ఇమ్రాన్, అజీజ్, పాల్గొన్నారు.

# నర్సింగ్ హోమ్ స్కానింగ్ సెంటర్లు తనిఖీ చేసిన డి ఎం హెచ్ ఓ డాక్టర్ తుకారామ్ రాథోడ్

**అక్షర కలం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జనవరి 10:**





జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారామ్ రాథోడ్ పాల్వంచ పట్టణంలోని గణేష్ నర్సింగ్ హోమ్, పద్మావతి స్కానింగ్ సెంటర్, శ్రీరక్ష హాస్పిటల్ స్కానింగ్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించడం జరిగినది.చట్ట విరుద్ధంగా స్కానింగ్లు చేసిన యెడల లింగ నిర్ధారణ నిషేధ చట్టం కింద శిక్ష అర్హులు అవుతారని ఆదేశించడం జరిగినది .కాబట్టి రిఫరల్ స్లిప్పు ఉన్నవారికి స్కానింగ్లు చేయాలని సూచించడం జరిగినది. ఆసుపత్రిని లోని వార్డులను, ఆపరేషన్ థియేటర్లను రక్త పరీక్ష కేంద్రాలను కూడా సందర్శించి వారికి తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది .ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో నాగలక్ష్మి, హెచ్ ఓ భద్రు, పాల్గొన్నారు.

# టేకులపల్లి మండలంలో క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించిన బోడ పునియా నాయక్.





**అక్షర కలం / ఇల్లందు.**

టేకులపల్లి మండల పరిధి లోని ఐదు గ్రామ పంచాయతీల క్రికెట్ టోర్నమెంట్ ను శనివారం బిజెపి జిల్లా నాయకులు బోడ పూనియా నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని పూజాకార్యక్రమాలు నిర్వహించి, టాస్ వేసి, మొదటి బంతి ఆడి ఆటను ప్రారంభించారు. ఈసందర్భంగా పూనియా నాయక్ మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ కై ఏర్పాటు చేసుకున్న గ్రౌండ్ ఎంతో విశాలంగా, ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉండటం తననెంతగానో ఆకర్షించిందని, ఇలాంటి టోర్నమెంట్స్ జరుపుకోవడం వల్ల యువతకు, ప్రాంతాలకి మధ్య తారతమ్య భేదాలు తొలగుతాయని, నిత్య జీవితంలో కూడా ఆటలు ఆడేవారు ఎంతో ఉల్లాసంగానూ సంతోషంగానూ ఉంటారని తెలియజేశారు. ఈ టోర్నమెంట్లో బద్దు తండా, కుంటల్లా, పెట్రాం చెలక, ఎర్రాయి గూడెం, మొక్కంపాడు గ్రామ పంచాయతీ ల నుండి వచ్చిన యువకులందరూ ఆటలతో పాటు భవిష్యత్తుమీద కూడా దృష్టి పెట్టి మంచి స్థాయిలో స్థిరపడాలని ఆయన తెలిపారు. బద్దుతండా సర్పంచ్ బానోత్ నరేష్ నాయక్ మాట్లాడుతూ యువకులందరూ సంయమనంతో, సోదర భావంతో, ఉత్సాహంగా తమ తమ ప్రతిభను మెరుగు పరుచుకునే విధంగా మెసలుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఊకే రామకృష్ణ, ఉపసర్పంచ్ భూక్య కాంతారావు, భూక్య నైజాం, పాల్టియా జబ్బార్ లాల్, వార్డ్ మెంబర్ ఈసం ప్రసాద్, బానోత్ అమర్సింగ్, బానోత్ భాస్కర్, నాయకులు రవి రాథోడ్, సేవాలాల్ సేన కృష్ణ, నునావత్ నరేష పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు చెల్లించాలి

**కార్పొరేషన్లో పెండింగ్ పనులు పూర్తి చేయాలి**

**ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలి: కాపు సీతాలక్ష్మి**

**అక్షర కలం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జనవరి 10 :**

కార్పొరేషన్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు చెల్లించాలని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి కమిషనర్ సుజాతను కోరారు. శనివారం కమిషనర్ ను కలిసి వినతిపత్రం అందించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతినెల 4వ తేదీ లోపు పారిశుద్ధ్య కార్మికులకు గౌరవ వేతనం చెల్లించాల్సి ఉందన్నారు. గత ప్రభుత్వంలో పురపాలక శాఖ మంత్రిగా కేటీఆర్ ఉన్నప్పుడు నాల్గవ తేదీ లోపు వేతనాలు చెల్లించామని గుర్తు చేశారు. సంక్రాంతి పండుగ, సమ్మక్క సారక్క జాతర ఉన్న నేపథ్యంలో కార్మికులకు వెంటనే జీతాలు చెల్లించాలని కోరారు. పదవ తేదీ వచ్చిన పట్టణంలోని పారిశుద్ధ్య కార్మికులకు నేటికీ గౌరవ వేతనం అందలేదని విమర్శించారు. తద్వారా పారిశుద్ధ్య కార్మికులు పనులు మానేయడంతో కొత్తగూడెం కార్పొరేషన్ మురికి కూపంగా మారుతుందని తెలిపారు. కొత్తగూడెం పట్టణంలో పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలని, ప్రజా సమస్యలు పరిష్కరించాలని స్పష్టం చేశారు.



# ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు.

– పీస్ ఏంజిల్స్ హై స్కూల్ మరికల్.






(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, జనవరి,10)

మరికల్: నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలోని పీస్ ఏంజిల్స్ హై స్కూల్ లో శనివారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు.పండుగ సందర్భంగా ముగ్గుల పోటీ కార్యక్రమం విద్యార్థుల చేత నిర్వహించారు. విద్యార్థులు చక్కటి ముగ్గులు వేసి చూపరులను ఆకట్టుకున్నారు. అనంతరం పాఠశాల నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కు ముఖ్యఅతిథిగా మరికల్ ప్రథమ పౌరుడు గూప చెన్నయ్య హాజరై క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మరియు సేవా భావ కార్యక్రమాల్లో స్వచ్ఛందంగా పాల్గొన్న సురేష్ కు పాఠశాల యాజమాన్యం తరఫున శాలువాలతో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ కె. మల్లేష్, డైరెక్టర్ కె. తిరుపతయ్య , ప్రిన్సిపల్ రఘు జీవన్, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గౌతమ్ మోడల్ హై స్కూల్ లో ఘనంగా సంక్రాంతి సంబరాలు.

– పాఠశాల కరస్పాండెంట్ రాజేందర్ రెడ్డి.



(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, జనవరి,10)

నారాయణపేట జిల్లా లాల్కోట్ క్రాస్ రోడ్ దగ్గర ఉన్న గౌతమ్ మోడల్ హైస్కూల్లో శనివారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా పాఠశాలకు సెలవులు ప్రభుత్వం ప్రకటించిన వేల ముందస్తు సంబరాలు నిర్వహించారు. ముందుగా విద్యార్థులకు( రంగవల్లి) ముగ్గుల పోటీ కార్యక్రమం నిర్వహించి. వారిని అభినందించారు. అనంతరం విద్యార్థులు వ్యాసరచన పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతుల ప్రధానం చేశారు. అదేవిధంగా విద్యార్థులచే గాలిపటాల ఎగరవేసే కార్యక్రమాన్ని కరస్పాండెంట్ కొత్తపల్లి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ విషయమై రెస్పాండెంట్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు పండగ విశేషాలు అన్నింటిలో ముందుండే విధంగా కార్యక్రమాలను నిర్వహిస్తూ వస్తున్నామని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో కరస్పాండెంట్ రాజేందర్ రెడ్డి , ప్రిన్సిపల్ రాధిక , మరియు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## రిషి హై స్కూల్ లో ముందస్తు సంక్రాంతి సంబరాలు :

(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, జనవరి,10)

నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలోని రిషి హై స్కూల్లో శనివారం సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ విషయమై కరెస్పాండెంట్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలకు సంక్రాంతి పండుగ సెలవులు ప్రకటించడం వల్ల శనివారం పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ( రంగవల్లి) ముగ్గుల పోటీలో చక్కటి ముగ్గులు వేసి చూపరులను ఆకట్టుకున్నారు. అదేవిధంగా విద్యార్థులకు సంక్రాంతి పండుగ యొక్క గొప్పతనం గురించి వివరంగా వివరించారు. భోగి మంటలతో గంగిరెద్దు ఆటలతో పాఠశాలలు పండగ వాతావరణం నెలకొంది. విద్యార్థులు అన్ని కార్యక్రమాల్లో భాగస్వాములై



అందరినీ మెప్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ శ్రీకాంత్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్య మంత్రి , పిసిసి అధ్యక్షుల ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షతన జిల్లా శాసనసభ్యులు మరియు ముఖ్య నాయకుల సమావేశం:

హైదరాబాద్: జనవరి 10, ( అక్షర కలం న్యూస్):

శనివారం రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి గారి అధ్యక్షతన రంగారెడ్డి జిల్లా శాసనసభ్యులు మరియు ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించడం జరిగినది.., ఈ సమావేశంలో రానున్న మున్సిపల్ ఎన్నికలలో జిల్లాలోని అన్ని మున్సిపల్ స్థానాలలో అత్యధికంగా కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని మరియు అన్ని చైర్మన్ స్థానాలను కాంగ్రెస్ పార్టీ గెలిచేలా శాసనసభ్యులు మరియు ముఖ్య నాయకులు కృషి చేయాలని వారు దిశానిర్దేశం చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి , షాద్ నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ , రాజేంద్రనగర్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ , చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య , ఎల్బీనగర్ ఇన్చార్జ్ ఢ టిపిసిసి ప్రచార కమిటీ అధ్యక్షులు మధుయాష్కీ గౌడ్ , మాజీ శాసనసభ్యులు కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి , తీగల కృష్ణారెడ్డి , ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ , రోడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి , రంగారెడ్డి జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ శ్రీమతి తీగల అనిత రెడ్డి , చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ భీమ్ భరత్ , రాష్ట్ర స్పోక్స్ పర్సన్ గౌరీ సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## చైనా మాంజా విక్రయిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు: మాగనూరు ఎస్సై అశోక్ బాబు.

(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, జనవరి,10)





జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు మాగనూరు మండల కేంద్రంలో చైనా మాంజా విక్రయాలను అరికట్టేందుకు మాగనూరు ఎస్సై అశోక్ బాబు ఆధ్వర్యంలో మాగనూర్ పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని వివిధ పతంగులు (గాలిపటాలు) అమ్మే షాపులలో విస్తృతంగా తనిఖీలు చేపట్టి, చైనా మాంజా నిల్వలు ఉన్నాయా లేదా అనే విషయాన్ని పరిశీలించారు. చైనా మాంజా వల్ల మనుషులకు, ముఖ్యంగా చిన్నారులకు, వాహనదారులకు, పక్షులకు తీవ్ర ప్రమాదం వాటిల్లే అవకాశముందని ఎస్సై అశోక్ బాబు తెలిపారు. చైనా మాంజా విక్రయాలు, నిల్వలు, వినియోగం పూర్తిగా నిషేధించబడినవని స్పష్టం చేస్తూ, నిబంధనలకు విరుద్ధంగా చైనా మాంజా అమ్మినట్లయితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన వివిధ షేపుల యాజమానులకు కౌన్సిలింగ్ నిర్వహిస్తూ హెచ్చరించారు. వ్యాపారులు ఎలాంటి నిషేధిత వస్తువులను విక్రయించకుండా సహకరించాలని సూచించారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగిస్తామని, ఎక్కడైనా చైనా మాంజ విక్రయిస్తే అట్టి సమాచారా న్ని పోలీసులకు తెలియజేయాలని ఎస్సై విజ్ఞప్తి చేశారు.

## స్వామి వివేకానంద జయంతి సందర్భంగా సెమినార్:

(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, జనవరి,10)



నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) మరికల్ శాఖ, ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 163వ జయంతి సందర్భంగా మణికంఠ జూనియర్ కళాశాల విద్యార్థులకు సెమినార్ నిర్వహించి స్వామి వివేకానందుని మన జీవితాల్లో ఆదర్శంగా తీసుకోవాలని తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మణికంఠ కళాశాల డైరెక్టర్ వెంకటేశ్వర్లు , ఆంజనేయులు ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పున్నమి యజ్ఞ భారత్ , పాల్గొన్నారు. మరియు మరికల్ నగర కార్యకర్తలు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## సూర్యాపేట మహాసభకు తరలివెళ్లిన తెలంగాణ మహిళా ఉద్యమకారులు

యాదాద్రి భువనగిరి అక్షర కలం



ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సూర్యాపేట లో శనివారం నిర్వహిస్తున్న మహాసభకు యాదాద్రి భువనగిరి జిల్లా నుండి అధికసంఖ్యలో ఉద్యమకారులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు బాకారం లావణ్య మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇచ్చి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, ఉద్యమకారులకు 25 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. సూర్యాపేట మహాసభల ద్వారా ప్రభుత్వం ఉద్యమకారుల డిమాండ్లను అమలు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు రత్నపురం పద్మ, మందుల సువర్ణ, మహిళలు పాల్గొన్నారు.

## గ్లోబల్ 'ఇన్నోవేషన్ క్యాపిటల్‌గా తెలంగాణ :

టెక్నాలజీ" డిగ్రీలకే పరిమితం కావొద్దు...

దేశ సేవ, ఆత్మ నిర్భరతకు ఉపయోగపడాలి

బిట్స్ అల్యూమ్ని అసోసియేషన్ గ్లోబల్ మీట్‌లో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు :

హైదరాబాద్: జనవరి 10, ( అక్షర కలం న్యూస్):

తెలంగాణను గ్లోబల్ 'ఇన్నోవేషన్ క్యాపిటల్‌గా తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. టెక్నాలజీ కేవలం డిగ్రీలకే పరిమితం కాకుండా, దేశ సేవకు, ఆత్మ నిర్భరతకు ఉపయోగపడాలన్నారు. శనివారం బిట్స్ పిలానీ–హైదరాబాద్ క్యాంపస్‌లో నిర్వహించిన 'బిట్స్ అల్యూమ్ని అసోసియేషన్ గ్లోబల్ మీట్ 2026'కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... ఇతర దేశాలు ప్రైవేట్ గుత్తాధిపత్యాన్ని ప్రోత్సహిస్తే, భారత్ మాత్రం ఆధార్, యూపీఐ వంటి 'డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ణ ద్వారా ప్రపంచానికి దిక్సూచిగా నిలిచిందన్నారు. దేశంలోనే తొలిసారిగా అందుబాటులోకి తీసుకొచ్చిన ఏఐ ఆధారిత 'తెలంగాణ డేటా ఎక్స్ ఛేంజ్ణ పరిశోధనలకు గొప్ప ఊతమిస్తోందన్నారు. త్వరలో ప్రారంభించబోయే 'తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్ణ, 'ఏఐ యూనివర్సిటీ'లు గేమ్ ఛేంజర్‌గా మారి ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలుస్తాయన్నారు. ప్రస్తుత ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యుగంలో 'ఇంటెలిజెన్స్ణ కంటే 'కో–ఆర్డినేషన్ణ అత్యంత ఖరీదైనదిగా మారిందన్నారు. ఏఐ వినియోగంలో డేటా ప్రైవసీ, ఎథిక్స్‌కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఆ దిశగా ఆర్ అండ్ డీపై దృష్టి సారించాలని టెక్ కంపెనీలను కోరారు. ఒకప్పుడు స్కేల్, స్పీడ్, వాల్యూయేషన్ ప్రాతిపదికన




కంపెనీల సక్సెస్ నిర్ణయించబడేదని.. ఇప్పుడు ఆర్కిటెక్చర్, డేటా ఓనర్ షిప్, డెసిషన్ స్పీడ్ మరియు నమ్మకంపైనే వాటి మనుగడ ఆధారపడి ఉందన్నారు. రాబోయే రోజుల్లో కేవలం కోడింగ్ తెలిసిన వారి కంటే, సమస్య మూలాలను గుర్తించి పరిష్కరించగల 'క్రియేటివ్ థింకర్ణకే జాబ్ మార్కెట్‌లో డిమాండ్ ఉంటుందన్నారు. 'ఏఐ' ఫలితాలు కేవలం నగరాలకే పరిమితం కాకూడదని, వ్యవసాయం, విద్య, వైద్య రంగాల్లోని గ్రామీణ సమస్యలకు పరిష్కారం చూపేలా పరిశోధనలు జరగాలన్నారు. అప్పుడే టెక్నాలజీ ఫలాలు సామాన్యులకు కూడా అందుతాయన్నారు. 'తెలంగాణ రైజింగ్ణలో భాగస్వామ్యం కావాలని బిట్స్ పిలానీ పూర్వ




విద్యార్థులను, యాజమాన్యాన్ని మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానించారు. ఏఐ, ఇన్నోవేషన్, అకడమిక్ రీసెర్చ్ వంటి అంశాల్లో బిట్స్ పిలానీతో కలిసి పని చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కార్యక్రమంలో బిట్స్ అలుమ్ని అసోసియేషన్ ఛైర్ పర్సన్ ప్రేమ్ జైన్, మ్యాప్ మై ఇండియా ఫౌండర్ అండ్ ఛైర్మన్ రాకేష్ వర్మ, బీజీఎం 2026 ఛైర్ పర్సన్ అనిత తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955